WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జూన్ 15, 2024 | సంపుటి - 20 | సంచిక 275 | వెల - 6 | పేజీలు - 12

Karimnagar, Hyderbad, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar




ఉక్రెయిన్ వివాదంపై

## శాంతియుత పరిష్కారం

### అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నినాదం:**

ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కార మార్గానికి భారత్ తన శక్తి మేరకు అన్ని విధాలా ప్రయత్నిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. శాంతికి 'సంభాషణ , దౌత్యం' మాత్రమే మార్గమని శుక్రవారం ఉక్రేనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్ స్కీ కి ప్రధాని నరేంద్ర మోడీ తెలియజేశారు. ఇటలీలోని అపులియా ప్రాంతంలో జి`7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మోడీ, జెలెన్స్కీని కలిశారు.ఉక్రెయిన్‌లో పరిస్థితి, స్విట్జర్లాండ్‌లో జరగనున్న శాంతి సదస్సుపై ఇరువురు నేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.

మూడు నెలల ఎత్తిపోతలకు

## ఇన్నివేల కోట్లు ఖర్చా

### గోదావరిలో నీరుండగా ప్రాణహితలో ఎందుకు ప్రాజెక్ట్

### కాళేశ్వరంపై జస్టిస్ పిసి ఘోష్ సూటి ప్రశ్నలు

**హైదరాబాద్,జూన్14(నినాదం):**

మూడు నెలల వరద నీరు ఎత్తిపోయడానికి ఇంత ఖర్చు అవసరమా..? అని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు.జలసౌధలో కాళేశ్వరంపై ఆయన పలువురు ఇంజినీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను కమిషన్ ప్రశ్నించింది. గోదావరిలో నీళ్లుండగా ప్రాణహిత నుంచి ఎత్తిపోయాల్సిన అవసరం ఏమొచ్చిందని అడిగింది.



విద్యుత్ కొనుగోళ్లపై నోటీసులు

## నేటితో ముగియనున్న గడువు

### కెసిఆర్ వివరణపై సర్వత్రా ఉత్కంఠ

**హైదరాబాద్,జూన్ 14(నినాదం):**

తెలంగాణలో విద్యుత్ కొనుగోలు,కొత్త ప్రాజెక్టుల నిర్మాణ టెండర్లపై ఎల్ నరసింహారెడ్డి కమిషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ సీఎం కేసీఆర్ ను వివరణ కోరింది. దీంతో ఆయన నిర్ణయంపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందే కేసీఆర్‌కు కమిషన్ నోటీస్ జారీ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున జులై 30వ తేదీ వరకు వివరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే కమిషన్ మాత్రం జూన్ 15వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఈ గడువు శనివారంతో ముగియనుండంతో కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అన్న విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు న్యాయ నిపుణులతో కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారు. లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు కేసీఆర్ తర్జనభర్జన పడుతున్నట్లు సమాచారం.

తరువాయి 2లో..



## నీట్‌పై సిబిఐ విచారణ జరపాలి

### సుప్రీంలో మరో పిటిషన్ దాఖలు

### జూలై 8న అన్నీ కలిపి విచారిస్తామన్న ధర్మాసనం

**న్యూఢిల్లీ,జూన్14(నినాదం):**

ఎంబీబీఎస్, బీడీఎస్.. ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)` యూజీ 2024పై పెద్ద ఎత్తున వివాదం చెలరేగిన క్రమంలో, దీనిపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. నీట్ పరీక్షలో పేపర్ లీక్, ఇతర అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని పిటిషనర్ అభ్యర్థించారు. ఈ విచారణ సందర్భంగా కోటా ఆత్మహత్యల ప్రస్తావన తీసుకురాగా.. సర్వోన్నత న్యాయస్థానం సున్నితంగా మందలించింది. నీట్ పరీక్షలో అక్రమాల ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ శుక్రవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన ఓ న్యాయవాది.. రాజస్థాన్‌లోని కోటా నగరంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యల అంశాన్ని ప్రస్తావించారు. దీనికి ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. కోటాలో ఆత్మహత్యలకు నీట్ యూజీ 2024 ఫలితాలతో సంబంధం లేదు. ఇలాంటి అనవసర, భావోద్వేగ వాదనలు ఇక్కడ చేయొద్దని సూచించింది.

తరువాయి 2లో..



## ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

### వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్లకు ఆదేశం



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్14(నినాదం):**

పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశించారు. శుక్రవారం సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని సూచించారు.

2లో..

## నీట్ అక్రమాలపై మోడీ మౌనం



### అవకతవకలు జరిగితే విచారణ జరపరా

### మరోమారు విరుచుకుపడ్డ కాంగ్రెస్

**న్యూఢిల్లీ,జూన్14(నినాదం):**

దేశంలో వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్` యూజీ 2024 'పై పెద్దఎత్తున వివాదం చెలరేగుతున్న వేళ..కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా దీనిపై కాంగ్రెస్ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడిరది. ఈ వ్యవహారంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఫోరెన్సిక్ విచారణెళి.. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడుతుందని ఉద్ఘాటించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీల ద్వారా మోదీ ప్రభుత్వం నీట్ కుంభకోణాన్ని కప్పిపుచ్చడం ప్రారంభించిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు.

తరువాయి 2లో..



## నటి హేమకు ఊరట

### బెయిల్‌పై విడుదల

**బెంళూరు, నినాదం:**

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో అరెస్టయిన తెలుగు సినీనటి హేమ జైలు నుంచి విడుదలయ్యారు. ఇటీవల ఆమెకు స్థానిక కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఆమె నుంచి డ్రగ్స్‌ను జప్తు చేసుకోలేదని, ఘటన జరిగిన పది రోజులకు వైద్య పరీక్షలు నిర్వహించారని హేమ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు సాక్ష్యాలు అందించలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె పార్టీలో పాల్గొన్నట్లు చూపే ఆధారాలను బెంగళూరు నేర నియంత్రణ దళం (సీసీబీ) న్యాయవాది కోర్టుకు అందజేశారు.

2లో..



## ఇక ఎగిరిపోనున్న ట్రూ కాలర్

**న్యూఢిల్లీ, నినాదం:**

ఎవరి నుంచి, ఎక్కడి నుంచి కాల్ వస్తోందో తెలిపే యాప్ 'ట్రూకాలర్' ఇక అంతర్థానం కానుంది. జులై 15 తర్వాత దానవసరం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే టెలికామ్ కంపెనీలు కాల్ చేస్తున్న వ్యక్తి పేరుతో పాటు అతని నంబర్‌ను చూపించే విధంగా పనిచేస్తున్నాయి. ముంబై, హర్యానాలో టెలికామ్ కంపెనీలు వాటికి సంబంధించిన ట్రయల్స్ మొదలెట్టాయి. జులై 15లోగా దేశవ్యాప్తంగా దీన్ని అమలు చేయాలని టెలికాం కంపెనీలను ప్రభుత్వం ఆదేశించింది.

2లో..

## తప్పులపై సర్కార్ దిద్దుబాటు చర్యలు

### తెలుగు పాఠ్యపుస్తకాల్లో ముందుమాట

### ఇద్దరు అధికారులపై వేటు వేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జూన్14(నినాదం):**

తెలుగు పాఠ్యపుస్తకం ముందు మాటలో తప్పులపై ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ శ్రీనివాసచారి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాధారెడ్డిపై చర్యలకు ఆదేశించింది. పాఠ్యపుస్తకాల బాధ్యతల నుంచి శ్రీనివాసచారి, రాధారెడ్డిని తొలగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

## కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కంటెయినర్‌ను ఢీకొన్న లారీ.. ఆరుగురు దుర్మరణం

### క్షతగాత్రులకు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ

### మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పున సాయం ప్రకటన

**విజయవాడ,జూన్ 14(నినాదం):**

2లో..

కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద హైవేపై లారీ, కంటైనర్ ఢీకొన్నాయి. లారీ కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు, కంటైనర్ పుదుచ్చేరి నుంచి భీమవరం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు.






నినాదం



# విద్యుత్ కొనుగోళ్లపై నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**

గడువులోగా ఆయన నుంచి సమాధానం రాకపోతే కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న విషయంపై ఆశక్తి రేపుతోంది. గడువును పొడిగిస్తుందా? లేక సమన్లు జారీ చేస్తుందా? అన్నది తెలియాలంటే మరో 24 గంటలు ఆగాల్సిందే. కాగా మూడు అంశాల విచారణ కొనసాగుతోందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్లాంట్లపై విచారణ కొనసాగుతోందని అన్నారు. టెండర్ల ప్రక్రియ లేకుండా ఒప్పందాలు జరిగాయని, 25 మందికి నోటీసులు ఇచ్చామని నరసింహారెడ్డి పేర్కొన్నారు. కాగా మాజీ సీఎం కేసీఆర్ మాత్రం ఇంకా సమాధానం ఇవ్వలేదని, సమయం కావాలని కోరారని వివరించారు. మాజీ సీఎండీ, ప్రస్తుత సీఎండీలతో సమావేశం అయ్యామని తెలిపారు. సోమవారం మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ చందాతో సమావేశం అయ్యామని నరసింహా రావు వివరించారు. మూడు నిర్ణయాలు అప్పటి ప్రభుత్వం మాత్రమే తీసుకుందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. జెన్‌కోకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఎస్కే జోషి, అరవింద్ కుమార్‌లతో మంగళ వారం సమావేశం అయ్యామని చెప్పారు. అరవింద్ కుమార్ అప్పుడే రేగ్యులేటరీ కమిషన్‌కు లేఖ రాశారని, అయితే పట్టించుకోలేదని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినప్పుడు కేంద్రానికి అధికారం ఇవ్వాలని, అయితే రెండు రాష్ట్రాల ఒప్పందంతో ఛత్తీస్‌ఘడ్‌కు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. భారీగా నిధులు ఖర్చు చేసి పవర్ కొనుగోలు చేశారని, మొత్తం ప్రక్రియలో ఎంత నష్టం అనేది తేల్చాల్సి ఉందని నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఇక భద్రాద్రిలో సబ్ క్రిటికల్ టెక్నాలజీని పెట్టారని, అంతటా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ పెట్టారని నరసింహా రెడ్డి వివరించారు. యాదాద్రిలో నామినేషన్ బేస్‌లో ఇచ్చారని, ఇంకా పూర్తి కాలేదని అన్నారు. ఆగస్టు వరకు ఒక లైన్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు కానీ రైల్వేలైన్ వెయ్య లేదని పేర్కొన్నారు. అధికారుల నుంచే కాకుండా ప్రముఖులు నుంచి కూడా సమాచారం తీసుకుంటున్నా మని అన్నారు.

# మూడు నెలల ఎత్తిపోతలకు ఇన్నివేల కోట్లు ఖర్చా

**మొదటిపేజీ తరువాయి**

ప్రాణహిత`చేవెళ్ల నిర్మాణంపై ఐదుగురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికను తమకు అందించాలని సూచించింది. రిటైర్డ్ ఇంజినీర్లు ఇచ్చిన రిపోర్ట్ ను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలపై విచారణకు హాజరైన వారి నుంచి జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ అఫిడవిట్లు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నివేదికలు 27న అందనున్నాయి. ఇప్పటికే ఇంజినీర్లు, పలు నిర్మాణ సంస్థలకు సంబంధించి ప్రతినిధులను కమిషన్ ప్రశ్నించింది. వచ్చే నెల 7న ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూపీఆర్, సీఎస్ఎంఆర్ఎస్ నివేదికలు కమిషన్ కు అందనున్నాయి. ప్రధానంగా ఆర్థిక అంశాలపైనే దృష్టి సారించిన కమిషన్ ప్రతి అంశాన్నీ ప్రశ్నిస్తోంది. వాళ్లు ఇచ్చే వివరణను అఫిడవిట్ల రూపంలో తీసుకోనుంది

# నీట్ అవకతవకలపై సిబిఐ విచారణ జరపాలి

**మొదటిపేజీ తరువాయి**

అనంతరం ఈ పిటిషన్‌పై రెండు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సుప్రీం నోటీసులు జారీ చేసింది. వీటితో పాటు సీబీఐ, బిహార్ ప్రభుత్వానికి కూడా ధర్మాసనం నోటీసులిచ్చింది. దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్షకు సంబంధించి దాఖలైన ఇతర పెండిరగ్ పిటిషన్లతో కలిపి దీన్ని విచారిస్తామని స్పష్టం చేసింది. బిహార్‌లో నీట్ ప్రశ్నాపత్నం లీకైనట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే.ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 1563 మంది విద్యార్థులకు కేటాయించిన గ్రేస్ మార్కులను రద్దు చేస్తున్నట్లు కేంద్రం సుప్రీంకోర్టు తెలిపింది. 2019 నుంచి ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఏకంగా 67 మందికి 720కి 720 మార్కులు రావడం, టాపర్లుగా నిలవడంతో నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు మొదలయ్యాయి. ఇప్పటివరకు నీట్ యూజీలో ఒక్కసారి కూడా ముగ్గురికి మించి టాపర్లు లేరు. 2019, 2020లో ఒక్కొక్కరు చొప్పున టాపర్లుగా నిలిచారు. 2021లో ముగ్గురు, 2022లో ఒక్కరు, 2023లో ఇద్దరు టాప్ స్కోరు సాధించారు. కానీ, ఈసారి అసాధారణ రీతిలో 67 మంది టాపర్లుగా నిలవడం, వీరిలో హర్యానాలో ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన ఆరుగురు ఉన్నారనే వార్తలు రావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అనుమానాలు మొదలయ్యాయి. ఈ అంశంపై విద్యార్థులు దేశవ్యాప్తంగా పలు చోట్ల ఆందోళనలు చేపట్టారు.

# నీట్ అక్రమాలపై మోడీ మౌనం

**మొదటిపేజీ తరువాయి**

నీట్ పేపర్ లీక్ కానప్పుడు.. బిహార్‌లో పేపర్ లీక్ పేరిట 13 మందిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. గుజరాత్‌లోని గోధ్రాలో చీటింగ్ రాకెట్ గుట్టురట్టు కాలేదా? మోదీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తోందా? దాదాపు 24 లక్షల మంది యువత ఆకాంక్షలను తుంగలో తొక్కింది. ఎన్‌టీఏను దుర్వినియోగం చేసింది. మార్కులు, ర్యాంకులను భారీగా రిగ్గింగ్ చేసింది. దీంతో రిజర్వ్‌డ్ సీట్లకు కటాఫ్ కూడా పెరిగింది. మెరిట్ విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాలు పొందకుండా చేసేందుకే కేంద్రం ఈ ఆటలాడినట్లు కనిపిస్తోందఅని ఖర్గే ఆరోపించారు. మోదీ పాలనలో 'నీట్' కూడా చీట్ లా కనిపిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శించారు. నీట్ వ్యవహారం.. 'వ్యాపమ్ 2.0' అని పార్టీ మీడియా ఇన్‌ఛార్జి పవన్ ఖేడా విమర్శలు చేశారు. ఈ వ్యవహారంలో నిరసనలు, కోర్టు కేసులు, విద్యార్థుల ఆగ్రహాన్ని ప్రేరేపిత చర్యలుగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారని ఆరోపిస్తూ.. ఇది 24 లక్షల మంది ఆశావహుల పుండుపై కారం చల్లినట్లే ఉందని, వారి భవిష్యత్తును భాజపా నాశనం చేస్తోందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో ఉన్నప్పుడు ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఇదిలాఉండగా.. 2013లో మధ్యప్రదేశ్‌ను వ్యాపమ్ కుంభకోణం కుదిపేసింది. ఉద్యోగ నియామకాల్లో బయటపడిన మోసాలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపాయి.

# నటి హేమకు ఊరట, బెయిల్‌పై విడుదల

**మొదటిపేజీ తరువాయి**

వాదనలను విన్న న్యాయమూర్తి షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేశారు. ఈ క్రమంలో శుక్రవారం హేమ జైలు నుంచి బయటకు వచ్చారు. ఈసందర్భంగా సెక్యూరిటీ పోస్ట్ వద్ద ఉన్న సిబ్బంది ఆమెను కన్నడలో ప్రశ్నించగా, 'బర్త్‌డే పార్టీ' అంటూ సమాధానం ఇచ్చారు. మీడియాతో మాట్లాడకుండా వెళ్తే, వేరేరకంగా ఉంటుందంటూ హేమ పక్కన ఉన్న వ్యక్తి ఆమెకు సూచించారు. అయితే, 'వీళ్లకు చెప్పాల్సిన అవసరం ఏముంది' అనుకుంటూ హేమ అక్కడినుంచి వెళ్లిపోవడం గమనార్హం.

# ఇక ఎగిరిపోనున్న ట్రూ కాలర్




సిమ్ కొనుగోలు చేసేప్పుడు ఫారమ్ లో నింపే సమాచారం ఆధారంగా ఎవరు, ఎక్కడి నుంచి చేస్తున్నారన్నది తెలుస్తుంది. ట్రాయ్ ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న నెట్‌వర్క్ ప్రొవైడర్లు తమ కస్టమర్ అప్లికేషన్ ఫారమ్(సిఎఎఫ్)లో ఇచ్చిన పేరు గుర్తింపును ఉపయోగించాల్సి ఉంటుంది. కంపెనీలు పెద్ద ఎత్తున కొనే సిమ్ లకు ఆ కంపెనీ పేరు కనపడవచ్చు.

# ప్రైవేట్ స్కూళ్ల బెడద పోవాలన్నదే ధ్యేయం

## విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చేస్తాం

## బడిబాట కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి




నల్గొండ,నినాదం: రాబోయే నాలుగున్నరేళ్లలో తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు.ప్రైవేట్ స్కూళ్లను మూసివేసి.. ప్రభుత్వ పాఠశాలలన్నీ తెరుచుకోవాలనేది తమ ప్రభుత్వ నినాదమని అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పంప్ హౌస్, ప్రాజెక్టు రిజర్వాయర్‌ను పరిశీలించారు. నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రికి పూర్ణ కుంభంతో అధికార యంత్రాంగం స్వాగతం పలికారు. బ్రాహ్మణ వెల్లంల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కను నాటి విద్యార్థులతో మంత్రి కోమటిరెడ్డి అక్షరాభ్యాసం చేయించారు. మంత్రితో పాటు ఎమ్మెల్యే వేముల వీరేశం, కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 ఏళ్లయిందని.. అసలైన రాష్ట్రం డిసెంబర్ 3న తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే వచ్చిందని చెప్పారు. విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించిదని అన్నారు.

పాఠశాల నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యా వ్యవస్థను పటిష్ఠ పరచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. వచ్చే మూడేళ్లలో విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామని ఉద్ఘాటించారు. మాజీమంత్రి మల్లారెడ్డి అనురాగ్, గురునానక్ యూనివర్సిటీల పేరుతో దోచుకుంటున్నారని ఆరోపణలు చేశారు. ఈ పాఠశాలలోనే ఏడోతరగతి వరకు తాను చదివానని... తల్లిదండ్రుల తర్వాత పుట్టిన ఊరు చాలా గొప్పదని అన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని చెప్పారు. విద్యార్థులు పెద్దపెద్ద కలలు కని సాకారం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును మంత్రి సందర్శించారు. వచ్చే నాలుగు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకొచ్చి ప్రాజెక్టను ప్రారంభించుకుందామని తెలిపారు. డిసెంబర్ లోపు ఈ ప్రాజెక్టులో పూర్తిగా నీళ్లు నింపుతామని అన్నారు. ఇక్కడి చెరువు వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. నార్కట్‌పల్లి డిపోనకు మరో వారం రోజుల్లో 20 కొత్త బస్సులు రాబోతున్నాయని చెప్పారు. మూడు `నాలుగేళ్లలో మూసీ నదిని సుందరీకరిస్తామని స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు ప్రగతి భవన్, ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని విమర్శించారు. కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టు, విద్య గురించి కేసీఆర్ తన పాలనలో ఏనాడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. దక్షిణ తెలంగాణను కేసీఆర్ చిన్నచూపు చూశారని.. అందుకు నిదర్శనమే మొన్నటి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# ఆంధ్రలో మంత్రులకు శాఖల కేటాయింపు

## డిప్యూటి సిఎంగా పవన్ కళ్యాణ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా కొలువైన మంత్రివర్గంలో చేరిన మంత్రులకు శాఖల కేటాయింపు జరిగింది. దీంతో ఎవరికి ఏయే శాఖలు అనేదానిపై ఇంతవరకూ నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడిరది. శుక్రవారం మధ్యాహ్నం మంత్రులకు శాఖలు కేటాయిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇందులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్, యంగ్ లీడర్ నారా లోకేష్‌లకు కీలక శాఖలు ఇవ్వడం జరిగింది. అంతేకాదు.. యంగ్ మినిస్టర్లకు కీలక బాధ్యతలే చంద్రబాబు అప్పగించారు. ఇక హోం మంత్రి ఎవరవుతారనే దానిపై చంద్రబాబు పెద్ద ట్విస్టే ఇచ్చారు. ఎవరూ ఊహించని రీతిలో మహిళ, అందులోనూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వంగలపూడి అనితకు కేటాయించడం విశేషమని చెప్పుకోవచ్చు. అనుకున్నట్లుగానే పవన్ కళ్యాణ్‌కు డిప్యూటి సిఎంతో పాటు గ్రామీణాభివృద్దిని కేటాయించారు. జనసేనలో మరో నేత నాదెళ్ల మనోహర్‌కు పౌరసరఫరాల శాఖ కేటాయించారు. వైకాపా ప్రభుత్వంలోనూ మహిళకే హోంశాఖ కేటాయించారు. దీనినే చంద్రబాబు కూడా కొనసాగించారు. మంత్రుల శాఖలు ఇలా ఉన్నాయి.

నారా చంద్రబాబు : ముఖ్యమంత్రి, లా అండ్ ఆర్డర్

పవన్ కళ్యాణ్ : డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు

నారా లోకేష్ : మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖలు

అచ్చెన్నాయుడు : వ్యవసాయశాఖ

నాదెండ్ల మనోహర్ : ఆహారం, పౌరసరఫరాల శాఖ

వంగలపూడి అనిత : హోం మంత్రిత్వ శాఖ

పొంగూరు నారాయణ : పురపాలకశాఖ, పట్టణాభివృద్ధి

సత్యకుమార్ యాదవ్ : ఆరోగ్యశాఖ

నిమ్మల రామానాయుడు : నీటిపారుదల శాఖ

మహ్మద్ ఫరూఖ్ : న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమం

ఆనం రామనారాయణరెడ్డి : దేవాదాయ శాఖ

పయ్యావుల కేశవ్ : ఆర్థిక శాఖ

అనగాని సత్యప్రసాద్ : రెవెన్యూ శాఖ

కొలుసు పార్థసారథి: హౌసింగ్,

డోలా బాలవీరాంజనేయస్వామి: సాంఘిక సంక్షేమ శాఖ

గొట్టిపాటి రవికుమార్ : విద్యుత్ శాఖ

కందుల దుర్గేష్ : పర్యాటకం, సాంస్కృతిక శాఖలు

గుమ్మడి సంధ్యారాణి : స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖలు

బీసీ జనార్థన్ : రహదారులు, భవనాల శాఖలు

టీజీ భరత్: పరిశ్రమల శాఖ

ఎస్.సవిత : బీసీ సంక్షేమం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖలు

వాసంశెట్టి సుభాష్ : కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్

కొండపల్లి శ్రీనివాస్ : చిన్నతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపర్‌మెంట్ శాఖలు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి: రవాణా, యువజన, క్రీడా శాఖలు

# గొర్రెల పంపిణీ స్కామ్‌పై ఈడీ దూకుడు

## ఇప్పటికే ఆరుగురు అధికారులు అరెస్టు

హైదరాబాద్: గొర్రెల పంపిణీ స్కామ్‌పై ఈడీ దూకుడు పెంచింది. ఇప్పటికే ఈ కేసులో ఆరుగురు అధికారులు అరెస్టు అయ్యారు. ఇప్పుడు ఈడీ జోక్యంతో ఇంకా ఎలాంటి పరిణామాలు జరుగుతాయో అన్న ఆసక్తి నెలకొంది. ఈడీ కేసు నమోదు చేసి 24 గంటలు కాకముందే తెలంగాణలోకి ఎంట్రీ ఇచ్చారు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు. గొర్రెల పంపిణీ స్కామ్‌లో కేంద్రంగా మారిన పశుసంవర్ధక శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. ఇప్పటికే ఆ శాఖ అధికారులకు లేఖ రాసిన ఈడీ అధికారులు... పలు వివరాలు సేకరించే పనిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెల పంపిణీలో అక్రమాలు జరిగినట్టు తేల్చింది.

# ఆధార్ అప్‌డేట్‌కు మరో మూడు నెలల గడువు

## గడువును పొడిగించిన ఉడాయ్

హైదరాబాద్ : ఆధార్‌ను వినియోగదారులు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి గడువును మరో మూడు నెలల వరకూ పొడిగిస్తున్నట్లు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఉడాయ్) ప్రకటించింది. గతంలో ఇచ్చిన గడువు శుక్రవారం నాటికి ముగియడంతో ఈ తుది తేదీని మరో 3 నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని ఉడాయ్ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. పెరిగిన గడువు ప్రకారం దేశంలోని ప్రజలు తమ ఆధార్ కార్డులోని వివరాలను 14 సెప్టెంబరు 2024 వరకూ ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు.ఆధార్ గుర్తింపు కార్డుల్లో చాలా ముఖ్యమైన డాక్యుమెంట్ కావడంతో బ్యాంకు ఖాతా ప్రారంభించడం దగ్గర నుండి వృద్దాప్య పింఛను వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్దిదారుడిగా గుర్తించేంత వరకూ ఉపయోగపడుతోంది. అలాగ్ బస్ టిక్కెట్ బుకింగ్ నుండి ఎయిర్ బస్ టిక్కెట్ వరకూ, పాఠశాలల్లో అడ్మిషన్ల నుండి పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగంలో చేరేంత వరకూ ఆధార్ కీలకంగా మారింది. జననం నుండి మరణం వరకూ ప్రతీ దశలోనూ, ప్రతి విషయానికీ ఆధార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటోంది. ఒక విధంగా చెప్పాలంటే ఆధార్ కార్డు అనేది ఒక వ్యక్తికి జాతక చక్రంగా మారింది. దీనిలో ఆ వ్యక్తి పేరు, జండర్, చిరునామా, వయస్సు, ఐరిష్, బయోమెట్రిక్ సమాచారం పూర్తిగా నిక్షిప్తమై ఉంది. ఆధార్‌కు ఉన్న ప్రాముఖ్యత కారణంగా, దానిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం ఎంతో ముఖ్యం. వ్యక్తిగత వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోకపోతే సదరు వ్యక్తి జాతకమే మారిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం నుండి ప్రైవేటు సంస్థల వరకూ ఎటువంటి ప్రయోజనం పొందాలన్నా ఆధార్ అవసరం. అలాగే ఆధార్ అప్‌డేట్ కూడా అందే అవసరం. ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు దాటి ఉంటే అలాంటి వ్యక్తులంతా వీలైనంత త్వరగా వివరాలను అప్‌డేట్ చేయాలని పౌరులందరికీ ఉడాయ్ సూచించింది. వివరాలను నవీకరించడానికి అసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ ఉచితంగా అప్‌డేట్ చేసే సదుపాయం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. ఒకవేళ ఆధార్ కేంద్రానికి వెళ్ళి వివరాలను నవీకరించుకోవాలంటే అందుకు కొంత ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

# కృష్ణా జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

మృతుల్లో ఇరు వాహనాల డ్రైవర్లతో పాటు మరో నలుగురు ఉన్నారు. ఘటనా స్థలంలోనే ఐదుగురు చనిపోగా.. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు మృతి చెందారు. మృతులను కాకినాడ జిల్లా గొర్రిపూడి గ్రామానికి చెందిన గండి ధర్మవర ప్రసాద్ (27), అమలాపురానికి చెందిన పేసింగు కనకరాజు (34), కాట్రేనికోనకు చెందిన చింతా లోవరాజు (32), మాగపు సోమరాజు (30), ఎస్ యానాంకు చెందిన రేవు నాగభూషణం (26), తమిళనాడుకు చెందిన కంటైనర్ డ్రైవర్ అయ్యప్పన్ (42)గా గుర్తించారు. ప్రమాద సమయంలో కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు వెళ్తున్న లారీలో డ్రైవర్‌తో పాటు 10 మంది ప్రయాణికులున్నారు. కంటైనర్‌లో డ్రైవర్‌తో పాటు ఓ ప్రయాణికుడు ఉన్నారు. కర్రల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌ను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు సమాచారం. చేపలు పట్టేందుకు వెళ్తూ వీరంతా ప్రమాదానికి గురైనట్లు పోలీసులు వెల్లడిరచారు. మృతదేహాలను మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నాడో లేదంటే మరో కారణమో కానీ జాతీయ రహదారిపై కంటైనర్‌ను ఢీకొట్టాడు. కృత్తివెన్ను మండలం సీతనపల్లి దగ్గర ఘటన చోటు చేసుకుంది. క్షతగాత్రులను మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. మృతులంతా తాళ్లరేవు వాసులుగా గుర్తించడం జరిగింది.మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో కృత్తివెన్ను రోడ్డు ప్రమాద క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ముందస్తుగా రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. శుక్రవారం తెల్లవారుజామున కంటైనర్, మినీ వ్యాన్ ఢీకొని ఆరుగురు మృతి చెందగా.. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావులతో కలిసి జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మృతులు ఒకొక్కరికి రూ.5లక్షలు చొప్పున మొత్తం రూ.30 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందిస్తామని కొల్లు రవీంద్ర వెల్లడిరచారు. ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని ఈ రోజు సాయంత్రం లోపు అందజేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడిరచారు.

# తప్పులపై సర్కార్ దిద్దుబాటు చర్యలు

**మొదటిపేజీ తరువాయి**

ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌గా పాఠశాల విద్య అదనపు డైరెక్టర్ రమేశ్‌కు బాధ్యతలు అప్పగించారు. టీఆర్ఈఐఎస్ కార్యదర్శి రమణ కుమార్‌కి ముద్రణ సేవల విభాగం డైరెక్టర్‌గా బాధ్యతలు కేటాయించారు. తెలంగాణలో ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసిన తెలుగు వాచకం పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోనున్నారు. పంపిణీ చేయని వాటిని పిల్లలకు ఇవ్వకుండా నిలిపివేశారు. 24 లక్షల పుస్తకాల్లోని ముందుమాటలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, అధికారుల పేర్లను ముద్రించారు. ఏళ్ల క్రితం నాటి ముందుమాటలో మార్పులు చేయకుండా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎస్‌సీఈఆర్‌టీ) అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు. బుధవారం పుస్తకాలను విద్యార్థులకు అందజేస్తున్న సమయంలో ముందుమాటలోని తప్పులను చాలాచోట్ల ఉపాధ్యాయులు గుర్తించి విద్యాశాఖ దృష్టికి తీసుకొచ్చారు. తొలుత ఆ పేజీని చించేయాలని ఆదేశించిన అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆ పేజీని తొలిగిస్తే దాని వెనుకున్న వందేమాతరం, జాతీయ గీతం, ప్రతిజ్ఞ లేకుండా పోతాయి. అప్పుడు మరిన్ని విమర్శలు వస్తాయని భావించారు. దాంతో పిల్లలకిచ్చిన, ఇవ్వని పుస్తకాలన్నీ వెనక్కి తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన డీఈఓలను ఆదేశించారు. వాటిని మండల వనరుల కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఆ పేజీ మొత్తం కనిపించకుండా స్టిక్కర్ వేసి అందజేయనున్నారు. తెలుగు వర్క్ బుక్స్‌నూ వెనక్కి తీసుకుంటున్నారు.

# ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి**

మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను సమీక్షించాలన్నారు. అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలన్నారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జివిల్ ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామన్నారు. వివిధ స్థాయిల్లోని సమస్యలను తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే భూ సంబంధిత సమస్యలను కలెక్టర్లకు బదిలీ చేయడం జరుగుతుందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాల న్నారు.

## భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు

రాష్ట్ర వ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. జిల్లాల్లో భూముల మార్కెట్ విలువ, ప్రస్తుత రిజిస్ట్రేషన్ విలువ వివరాలతో కూడిన నివేదికను అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. మార్కెట్ విలువ నమోదులో ఎక్కడా స్థానికంగా ఎటువంటి వివాదాలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటుకు అనువైన భవనం లేదా భూమి కేటాయించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు.

## గురువారం వరకు ధరణి సమస్యలు పరిష్కారం

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో అదనపు కలెక్టర్, ఆర్డీవో,తహసిల్దార్ల స్థాయిలలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వచ్చే గురువారం నాటికి పరిష్కరిస్తామని అన్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం మండలాలలో అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నందున ఆ మండలాలకు అవసరమైన అదనపు బృందాలను కేటాయించి దరఖాస్తులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా చూస్తామని అన్నారు.

పెద్దపల్లి జిల్లాలో రామగుండంలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు భవనం గుర్తించామని, అదేవిధంగా పెద్దపల్లిలో సబ్ రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటుకు అందుబాటులో ఉన్న పంచాయతీ భవనాన్ని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, ఆర్డీవోలు గంగయ్య, హనుమా నాయక్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

## ఆరు నెలల్లోనే 10 ఏళ్ల అభివృద్ధి

# సాధ్యమేనా?






- ఎవరి స్వార్థం కొరకు ప్రభుత్వంపై ఎదురు దాడులు
- మీరు అధికారంలో ఉన్నప్పుడు చేస్తే సంసారం వీళ్ళు చేస్తే వ్యభిచారమా
- టిఆర్ఎస్ నాయకుల చేష్టల పై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్):** టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయాలా అనేది సామాన్యుడి ప్రశ్న. 10 ఏళ్లలో వారు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతుంది. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఇప్పుడు అధికారం కోల్పోగానే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసే విమర్శలను చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. మీరు చేస్తే సంసారం వీళ్ళు చేస్తే వ్యభిచారమా అన్న చందంగా టిఆర్ఎస్ పార్టీ నాయకుల చేష్టలు ఉన్నాయని ప్రజలు గుస గుసలాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కూడా పూర్తిగా నిండకుండానే వారు ప్రకటించిన ఆరు గ్యారంటీ ల అమలుకు అన్ని రకాల ఏర్పాటు చేస్తూ కొన్ని పథకాలను అమలు చేయడం జరిగింది. అలాగే మిగతా పథకాలను కూడా అమలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగుతున్న తరుణంలో ఎంపీ ఎన్నికల కోడ్ రావడంతో రేవంత్ రెడ్డి ప్రజా పాలన కాస్త సన్నగిల్లింది. ఎలాంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టకుండాఎన్నికల కోడ్ అడ్డు రావడంతో అభివృద్ధి పనుల విషయంలో కాస్త ఇబ్బంది జరగవచ్చు కానీ అభివృద్ధి ఆగిందనడం ఏం చేశారు అనడం ప్రభుత్వం పై నిందలు వేయడం సరికాదని ప్రజలు అంటున్నారు. 10 సంవత్సరాల కాలంలో మీరు చేసిన అభివృద్ధి కన్నా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి బాగుందా లేదా తెలియాలి అంటే వారికి ఇంకాస్త సమయం వారికి కావాలి. ప్రభుత్వంపై విమర్శలు చేయడం ప్రతిపక్ష నాయకులకు అవసరమే కానీ చేసే విమర్శలు హుందాగా ఉండాలని ఎవరి స్వార్థం కొరకు విమర్శలు చేస్తున్నారో ప్రజలు అన్ని గమనిస్తున్నారని భవిష్యత్తులో వారికి తగిన గుణపాఠం చెప్పే సమయం కూడా దగ్గరగానే ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అభివృద్ధికి సహకరించి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని అంతే తప్ప ప్రతిదానిని భూతద్దంలో పెట్టి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న కొంతమంది నేతలు ఇప్పటికైనా తన పద్ధతులు మార్చుకోవాలని లేకపోతే భవిష్యత్తులో ఉన్న పదవులను కూడా కోల్పోయే ప్రమాదం ఉందని వారు అంటున్నారు. ఎంతసేపు తమ ఆస్తులను కాపాడుకోవడానికి అధికారం కొరకు పాకులాడటమే తప్ప ప్రజలకు సేవ చేయాలన్న విషయాన్ని మరిచి నేతలు చేసే పనిని చూసి ప్రజలు ఛీదరించుకుంటున్నారని విశ్లేషకులు అంటున్నారు. అభివృద్ధిని అడ్డుకుంటూ ఇలాగే టిఆర్ఎస్ నేతలు ముందుకు వెళితే రాబోయే రోజుల్లో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొనే అవకాశం ఉంటుందని స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ప్రతిపక్షాల మాటలకు హుందాగా తిప్పి కొట్టాలని అధికారం ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని ప్రజలు అంటున్నారు. విమర్శలు ప్రతి విమర్శలతో కాలం వెళ్ళదీస్తున్నారే తప్ప ప్రజలకు కావలసిన సౌకర్యాలపై వారికి కావలసిన అభివృద్ధిపై రాజకీయ పార్టీల నాయకులు శ్రద్ధ చూపడం లేదని రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎలా కాపాడాలి రైతులకు ఎలా విత్తనాలు అందించాలి రైతులకు రుణమాఫీ ఎలా చేయాలి అనేదానిపై ప్రభుత్వం కూడా దృష్టి సారించి జనరంజకమైన పాలన అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉత్తమ రక్తదాతగా అవార్డు అందుకున్న ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి

### మంత్రి పొన్నం చేతుల మీదుగా అవార్డు ప్రదానం



**కరీంనగర్ (నినాదం న్యూస్):** హైదరాబాదులోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ చైర్మన్ అజయ్ మిశ్రా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఉత్తమ రక్తదాత అవార్డు, ప్రశంసాపత్రం ను కరీంనగర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి అందుకున్నారు. స్వచ్ఛందంగా 66 సార్లు రక్తదానం చేసినం దుకుగాను ఊట్కూరి రాధాకృష్ణారెడ్డికి ఈ అవార్డు లభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తూ తాను ఇప్పటివరకు 66 సార్లు స్వచ్ఛందంగా రక్తదా నం చేశానని పేర్కొన్నారు. అదే విధంగా అనేక స్వచ్ఛంద సేవ, రక్తదాన చైతన్య కార్యక్రమాలు చేసుకుంటూ తాను ఇప్పటి వరకు ప్రత్యక్షంగా, పరో క్షంగా వేలాది మంది యువత, ఆరోగ్య వంతులకు రక్త దానం పై అవగా హన కల్పించడం జరిగింది. దేశంలో నానాటికి ప్రమాదాల బారిన పడి, తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అత్యవసర ప్రాణాపాయ పరిస్థి తుల్లో రోగులకు రక్త లభించక రోగులు మృత్తి బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ముఖ్యంగా యువత ఆరోగ్యంగా ఉన్న స్త్రీ, పురు షులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ప్రతి ఇంటి నుండి ఒక రక్త దాతను తయారు చేయడమే నా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్ అజయ్ మిశ్రా, కరీంనగర్ జిల్లా శాఖ చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి, సెక్రటరీ ఊట్కూరి రాధా కృష్ణారెడ్డితో పాటు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**NIVARA HOME FINANCE LIMITED** nivara

కార్పొరేట్ ఆఫీస్: నెం. 22, 23, 24, 25/101/3, 3వ అంతస్తు, బిఎస్ఆర్ కాంప్లెక్స్, శ్రీ రామ లేఅవుట్, జె పి నగర్, 7వ ఫేజ్, ఆర్‌బిఐ లేఅవుట్ ఎదురుగా, బెంగుళూరు, కర్ణాటక-560078.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని నిబంధనల క్రింద.

నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నోటీసు రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయముల యొక్క సారాంశము దిగువ తెలుపబడినవి.

| రుణగ్రహీత(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం |
|---|---|
| 1. నరేందర్ సార, 2. సంగీత సార, 3. అరుణ్ కుమార్ పోలోజు, 4. నరేందర్ సార, గృహ రుణ ఖాతా నెం. NHCVNPRM0001848 | తేది: 10.06.2024 నాటికి రూ. 3,27,074/- (రూపాయలు మూడు లక్షల ఇరవై ఏడు వేల డెబ్బై నాలుగు మాత్రమే) |

**స్థిరాస్తి/తనఖా పెట్టబడిన ఆస్తుల వివరణ**

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మం॥, కుత్బుల్లాపూర్ గ్రా॥ మరియు గ్రా॥ పంచాయతీ వద్ద సర్వే నెం. 131లోని మొత్తం 168 చ॥గ॥ల ఓపెన్ ప్లాట్‌లో తూర్పు భాగములో 62 చ॥గ॥లు లేదా 51.83 చ॥మీ॥ల విస్తీర్ణములో ఎసిసి ప్లింత్ ఏరియా 100 చ॥అ॥లలో నిర్మించబడిన ఇం.నెం. 4-32/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 3" ప్యాసేజ్ & దేవగ్రీ బాల నర్సింహా యొక్క ఖాళీ ప్లాటు, దక్షిణం: 20" వెడల్పు రోడ్డు, తూర్పు: 20' వెడల్పు రోడ్డు, పడమర: మధ్యభాగం వైపు ఖాళీ ప్లాటు.

| రుణగ్రహీత(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం |
|---|---|
| 1. పార్వతి లలిత 2. పార్వతి లలిత గృహ రుణ ఖాతా నెం. NLPMDCHL0010123 | తేది: 10.06.2024 నాటికి రూ. 5,78,114/- (రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట పద్నాలుగు మాత్రమే) |

**స్థిరాస్తి/తనఖా పెట్టబడిన ఆస్తుల వివరణ**

తెలంగాణ, మెదక్ జిల్లా, తూప్రాన్ మున్సిపాలిటీ, యావపూర్ గ్రా॥ పంచాయతీ మరియు గ్రా॥ వద్ద సర్వే నెం. 631/ఎలో 180 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పంజాల నర్సగౌడ్ యొక్క ఖాళీ ప్లాటు, దక్షిణం: మన్నె సుజాత యొక్క గృహము, తూర్పు: 9 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: పట్యాకుల కిష్టా రెడ్డి యొక్క భూమి.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) తమ యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద తనఖా పెట్టి రుణము పొందియున్నారని గమనించగలరు. రుణగ్రహీత(లు) నిర్దీత సమయములో బకాయి మొత్తం తిరిగి చెల్లించడములో విఫలమైనచో నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తమకు రావలసిన రుణ బకాయి మొత్తమును వసూలు చేసుకొనటానికి చట్టములోని సెక్షన్ 13(4) క్రింద గల అధికారాలను ఉపయోగించుకొని తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ స్థిరాస్తులను స్వాధీనము చేసుకొనడానికే పరిమితం కాకుండా అట్టి ఆస్తులను అమ్మడం ద్వారా బదిలీ చేయడానికి లేదా చట్టము మరియు రూల్స్‌లోని ఏ ఇతర మార్గానైన అనుసరించడానికి అధికారం కలిగి ఉంటుంది. అంతేకాకుండా సదరు ఆస్తి అమ్మడానికి లేదా బదిలీకి ముందే సెక్యూర్డ్ ఆస్తి(ల)ను **అటాచ్ మరియు/లేదా సీలు** చేయుటకు నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు హక్కు కలదు. ఈ రెమిడి ఏదేని ఇతర చట్టం క్రింద నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి లభించు అన్ని ఇతర రెమిడీలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద నివార హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా రుణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తి(ల)లను డిస్పోజ్ చేయుటకు లేదా అట్టి ఆస్తులతో వ్యవహరించుటకు లేదా దేనినైననూ అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు/లీజు ఇచ్చుటకు ఇతరత్రా (సాధారణ కార్యకలాపాలు మినహా) వ్యవహరించుటకు నిషేధించబడినారు మరియు పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని పొందవచ్చును.

సం/- అధీకృత అధికారి

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 15.06.2024 — నివార హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

# చిన్నారిని చిదిమేసిన కామాంధుడు

- అనంతరం హతమార్చిన వైనం
- సుల్తానాబాద్‌లో అమానవీయ ఘటన
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని
- ఆందోళనకు దిగిన మహిళ సంఘాలు
- వివిధ రాజకీయ పార్టీల నాయకులు



**సుల్తానాబాద్, జూన్ 14 (నినాదం న్యూస్):** అల్లారు ముద్దుగా అప్పటిదాకా ఆడి పాడి అ మ్మ ఒడిలో నిద్రించిన ఆ పసి గొంతు బలైపోయింది. అభం శుభం తెలియని చిన్నారిపై ఓ మా నవరూపంలో ఉన్న మృగం, అత్యాచారానికి పాల్పడి అనంతరం ఆ చిన్నారిని చిదిమేసిన ఘటన మండలంలో సంచలనం రేపింది. వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి శివారులో గల మమత రైస్ మిల్లులో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దేహంగామ్ గ్రామం మండలంకు చెందిన. ఎలకరి మహేష్ సాలక్క అనే దంపతులు ఇద్దరు కూతుళ్ల సహస్ర (6సం) మేఘన 7 నెలలు కూతుళ్లను తీసుకొని గత 15 రోజుల క్రితం కాట్నపల్లి సమీపానగల మమత రైస్ మిల్లులో బతుకు తెరువు కోసం కూలీ పనులకు చేరి పనులు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు లాగే గురువారం రాత్రి మిల్లులో పనులు ముగిసిన అనంతరం గురువారం వీచిన ఈదురుగాలులకు విద్యుత్ అంతరాయం ఏర్పడగా రైస్ మిల్లులో వారికి కేటాయించిన రూము ముందు ఆరుబయట నిద్రించారు. ఇది గమనించిన బీహార్‌కు చెందిన వినోద్, నిద్రిస్తున్న కుటుంబాన్ని గమనించి ఇదే అదునుగా భావించిన వినోద్ , సహస్ర(6) సంవత్సరాలను అపహరించుకొని పోయి పక్కనే ఉన్న రైస్ మిల్ పొదాల్లో బాలికపై అత్యాచారానికి పాల్పడిన అనంతరం బాలికను హత్య చేశాడు. బాలిక తల్లిదండ్రులు తమ కూతురు కనిపించడం లేదని గమనించి వెంటనే రైస్ మిల్లు గుమాస్తాకు సమాచారం అందించి స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎసిపి గజ్జి కృష్ణ, సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ సర్కిల్ పరిధిలో ని పోలీసులు మిల్లు సమీపన పరిసరాలను క్షు ణ్ణంగా పరిశీలించడంతో విగత జీవిగా సహస్ర కనిపించింది. విగత జీవిగా సహస్రను చూడడంతో తల్లిదండ్రులు కన్నీరు మునీరుగా విలపించారు.

అనంతరం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు తరలించారు. నిందితుడు వినోద్‌ను పోలీస్ బృందాలు గాలింపు చేపట్టి అరెస్టు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న వివిధ పార్టీలనా యకులుప్రజా సంఘాలు మహిళా సంఘాలు నల్ల మనోహర్ రెడ్డి, బూర్ల సత్యనారాయణ, బా ధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు ఉ పేక్షించేది లేదని పోస్టు మాస్టర్ గది ముందు, జాతీయ రహదారిపై పలు ప్రదేశాలలో ధర్నాకు దిగి మిల్లు యజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టి భీష్మయించుకొని కూర్చున్నారు.నిందితు డిని తక్షణమే ఎన్కౌంటర్ చేయాలని ఆందోళన చేపట్టారు. ఆందోళనతో జాతీయ రహదారిపై దాదాపు రెండు కిలోమీటర్ల మేర వాహనాలుని లిచిపోయి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడిం ది. ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు సముదాయించి ఆందోళన విరమింప చేశారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి మృతురాలి తల్లిదండ్రులకు అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## నిందితుని కఠినంగా శిక్షించాలి

### గాంధీనగర్ మహిళలు

**సుల్తానాబాద్, జూన్ 14 (నినాదం న్యూస్):** అభం శుభం తెలియని చిన్నారిపై జరిగిన హ త్యాచారాన్ని ముక్తకంఠంతో ఖండించాలని పి లుపునిచ్చారు గాంధీనగర్ మహిళలు... చిన్నారి సహస్రకు కొవ్వొత్తులతో మహిళలు ఘనంగా నివాళులర్పించారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణం గాంధీనగర్ లో గల గాంధీ విగ్రహం వద్ద నిన్న రాత్రి మండలం లోని కాట్నపల్లి రైస్ మిల్లులు వద్ద జరిగిన అమాను ష ఘటన, కామాంధులు కామంతో ఆరు సం వత్సరాల పసికందు చిన్నారి సహస్రను ఎత్తుకెళ్లి మానభంగం చేసి దారుణంగా చంపిన ఘటనకు నిరసిస్తూ పట్టణంలోని గాంధీనగర్ వాసులు గాంధీ విగ్రహం వద్ద చిన్నారి సహస్రకు క్యాండిల్ తో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ మాట్లా డుతూ దోషులకు శిక్ష పడడం శిక్షించడం అనేది కాకుండా తక్షణమే వారికిని ఎన్కౌంటర్ చేయా లని మహిళలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.



## విద్యుదాఘాతంతో ఆరు పాడి గేదెలు మృతి

- కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న గేదె యజమానులు
- ప్రభుత్వమే ఆదుకోవాలంటూ వేడుకోలు



**కోదాడ,జూన్ 14 (నినాదం న్యూస్):** విద్యుదాఘాతంతో 6 గేదెలు మృతి చెందిన సంఘటన అనంతగిరి మండలం,కొత్తగూడెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు, యజమానులు తెలిపిన వివరాల ప్రకారం....గ్రామ శివారులో గల వ్యవసాయ భూమిలోకి వాడకోప్పుల పూర్ణయ్య 3 గేదెలు,వాడ కొప్పుల చిన్న రోశయ్య ఒక గేదె,వంక నరసింహారావు ఒక గేదె,బట్టు బాబురావు ఒక గేదె మేత మేసేందుకు వెళ్లాయి.గురువారం సాయంత్రం తీవ్రమైన గాలి దుమారానికి విద్యుత్ తీగ తెగి పడటంతో ఆ తీగకు తగిలి మృతి చెందినట్లుగా తెలిపారు.సుమారు నాలుగు లక్షల రూపాయల నష్టం వాటిలిందని గేదె యజమానులు కన్నీరు మున్నీరుగా విలపించారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని వేడుకున్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి

**కోదాడ,జూన్ 14 (నినాదం న్యూస్):** పిడుగుపాటుకు వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండ రోడ్డుకు సమీపంలో చోటు చేసుకున్నది.మృతుడు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పొందూరు హనుమయ్య (52) గత 20 సంవత్సరాల నుండి గేదెల మేపుకుంటూ పాల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పొందూరు హనుమయ్య సొంత గ్రామం నల్లబండగూడెం గత 30 సంవత్సరాల క్రితం గుడిబండ రోడ్డు లోనే భవాని నగర్ కోదాడలో స్థిర నివాసం ఏర్పరచుకున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం నాడు మేతకు గుడిబండ రోడ్డు సమీపంలో గేదెలను తోలుకొని వెళ్ళినాడు.సుమారు మూడు గంటల సమయంలో వర్షం పడుచుండగా గేదెలను తోలుకొని ఇంటికి వద్దామనుకునే సమయంలో ఒక్కసారిగా మెరుపులు రావడంతో పిడుగు పడి హనుమయ్య అక్కడికక్కడే మృతి చెందినారు.

## మట్టిలో కలిసిన రోజువారి కూలీల జీవితాలు



**మంచిర్యాల టౌన్ జూన్ 14( నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణంలోని స్థానిక బెల్లంపల్లి చౌరస్తా లో గల నందిని ఆసుపత్రి సమీపంలో మునుపటి రోజు జరిగిన రోజువారి కూలీల మృతి బాధాకరం.కొత్తగా నిర్మిస్తున్న భవన సముదాయానికి రోజు లాగే నలుగురు కూలికి వెళ్లారు. వారు పొట్ట చేత పట్టుకుని బ్రతుకుతెరువు కోసం మంచిర్యాల పట్టణంలో అద్దె గృహాలలో నివాసం ఉండేవారు. చింతలమానపల్లికి చెందిన మండలం రుద్రపూర్ ఎనుక హనుమంతు, చింతల మానేపల్లి మండల కేంద్రానికి చెందిన గోలెం పోశం, చింతల మానేపల్లి మండలం మాదాపూర్ కి చెందిన ఆత్రం శంకర్, వారితోపాటు రామన్న సైతం కలిసి ఒకే ప్రదేశానికి కూలికి వెళ్లారు, కానీ వారు పనిచేస్తున్న ప్రదేశంలో నూతన నిర్మాణ సముదాయానికి అనుకొని ఉన్న పక్కన గృహ సముదాయం ప్రహరీ గోడ పడిపోయి నలుగురి కూలీలపై అమాంతం పడిపోయి అందులో ముగ్గురి మరణానికి కారణమైంది. మిగతా కూలికి సైతం తీవ్రమైన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అధిక బరువు వీరిపై పడడం వలన తొందరగా మృతి చెందినట్లు సమాచారం. రామన్న అనే కూలీ చాకచక్యంతో అష్ట కష్టాలు పడి మరణం నుండి తన ప్రాణాలు కాపాడుకున్నాడు. పోలీసులు ఇతర తోటి కూలీలు సైతం జెసిబి తో అతి తొందరగా కాపాడే రెస్క్యూ ఆపరేషన్ చేశారు. మృతి చెందిన వారిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు పంపించారు. విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు వారి బంధువులు పోస్టుమార్టం జరగకుండా వైద్యులను మరియు పోలీసులను అడ్డగించి ఘటనకు కారణమైన ఇంజనీర్ ను మరియు నిర్మాణ సముదాయం చేపడుతున్న యజమాని పిలిపించాలని పట్టుబట్టారు. పోలీసులు వారు అందుబాటులో చెప్పిన వారు వినిపించుకోలేదు. ఈరోజు ఉదయం ఘటన విషయం తెలుసుకున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మృతుల కుటుంబాలను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల ప్రాంతంలో మంచిర్యాల శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సంఘటన విషయమై ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతుల యొక్క కుటుంబాలను ఓదార్చి ప్రభుత్వం తరపున 2 లక్షల రూపాయలను అందజేస్తానని వారికి మాట ఇచ్చారు. ఘటన విషయమై స్థానిక మంచిర్యాల సిఐ కి విచారణ జరిపి ఈ ఘటనకు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అసలు ఇలాంటి ఘటన ఎందుకు జరుగుతున్నాయని పురపాలక సంఘం అధికారులు అక్రమమైన కట్టడాలకు నిర్మాణాలకు అడ్డదారుల్లో పర్మిషన్ ఇవ్వడం వలన అమాయకుల ప్రాణాలు బలవుతున్న విషయాన్ని అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. పురపాలక సంఘంలో టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం వారి విధులను సక్రమంగా నిర్వహించలేకపోతున్నారట దానికి కారణం వారికి ఇతర ప్రాంతాల్లో డిప్యూటేషన్ పై విధులు నిర్వహించమని ఆదేశాలు ఉన్నట్టు సమాచారం. డిప్యూటేషన్లు విధులు జారీ చేయడం వలన అక్రమార్కులు ఇష్టారీతిన భవన నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా పాలనాధికారి స్పందించి ఇలాంటి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఉక్కు పాదం మోపమని పురపాలక సంఘం అధికారులకు ఆదేశాలు జారీ చెయ్యాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల ప్రదానం

- అవగాహనా కార్యక్రమాలు నిర్వహించబడము ద్వారా ప్రమాదాలు నివారించే అవకాశం ఉంటుంది
- కరీంనగర్ జోన్ ఎంతో చరిత్ర ఉన్న జోన్ అని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నది
- ముఖ్య అతిథిగ హాజరైన జిల్లా డ్యూపుటి ట్రాన్స్పోర్టు కమీషనర్ పి పూరషోత్తం



**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ రిజియన్,2023-24 ఆర్థిక సంవత్సరము 3, 4వ త్రైమాసికములో రీజియన్ పరిధిలో ఉత్తవ - ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమము కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలోని సమావేశ మందిరములో నిర్వహించబడము జరిగినది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ పి. పురుషోత్తం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరీంనగర్ రీజనల్ మేనేజర్ శ్రీమతి ఎన్. సుచరిత ఆధ్వర్యములో నిర్వహించబడిని ఈ కార్యక్రమానికి సి. వినోద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కరీంనగర్ జోన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పురుషోత్తం మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన డ్రైవర్లతో ఇతర డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించబడము ద్వారా ప్రమాదాలు నివారించే అవకాశం వుంటుందని, ప్రతి త్రైమాసికములో ప్రశంసా పత్రం నగదు పురస్కారాల అందజేయడం వలవ డ్రైవర్లకు ఉత్తేజం కలుగుతుంది. కావున ఈ కార్యక్రమము నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. వినోద్ కుమార్ మాట్లాడుతూ, కరీంనగర్ జోన్ ఎంతో చరిత్ర ఉన్న జోన్ అని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో వుంటుందని అన్నారు. జోన్ కరీంనగర్ రీజియన్ ప్రథమ స్థానంలో వుంటుందని అన్నారు. ఇదంతా సిబ్బంది సిమిష్టి కృషి ఫలితమే అని అన్నారు. మహాలక్ష్మి స్కీంతో ఆర్టీసీకి ఎంతో పేరు వచ్చిందని దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ జోన్కు ప్రతిరోజు 5.05 కోట్ల లక్షే లక్ష్యం టార్గెట్ కాగా జోన్ రోజుకు 5.14 కోట్లు ఆర్జించుచున్నదని. టార్గెట్ కన్నా ఇది 0.08 కోట్లు అధికము అని అన్నారు. రానున్న రోజులలో డీలక్స్ ఆపై సర్వీసులలో ఆదాయాన్ని పెంపొందించుకొనుటకు కృషి చేయాలని, ప్రతి డ్రైవర్ ఏకాగ్రతతో బస్ వడపాలని, సెల్ ఫోన్ వాడరాదని, ప్రయాణీకులను సురక్షితముగా గమ్య స్థానాలకు చేర్చే బాధ్యత డ్రైవర్లపై వుంది అన్నారు. రీజనల్ మేనేజర్ శ్రీమతి ఎన్. సుచరిత మాట్లాడుతూ,ఉత్తమ ప్రతిభ కనబరచిన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది, సూపర్వైజర్లకు ప్రగతి చక్ర అవార్డులు 2023-24 సంవత్సరం 3వ 4వ త్రైమాసికానికి ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ అవార్డుల క్రింద శాలువా, ప్రశంసా పత్రంతో సన్మానించి వగదు పురస్కారం కూడా అందజేయడం జరిగింది. ఇందుకు గాను అవార్డు గ్రహీత లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అవార్డు గ్రహీతల వివరములు వి. రాజన్న, డ్రైవర్, కరీంనగర్ - 2 డిపో, 624 లీటర్ల ఆయిల్ ఆదా చేశారు. శ్రీమతి టి. రమాదేవి, కండక్టర్, వేములవాడ డిపో, అత్యధిక ఇన్సెంటివ్ రూ.లు 4824 ఆర్జించారు శ్రీ జి. సురేశ్, అద్దె బస్సు డ్రైవర్, జగిత్యాల డిపో, అత్యధిక ఇన్సెంటివ్ రూ.లు 4439 ఆర్జించారు. మొత్తం 60 మంది ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో డిప్యూటీ రీజనల్ మేనేజర్ మెకానికల్ శ్రీ కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఆపరేషన్స్ ఎస్ . భూపతి రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ఎం. చంద్రయ్య, అకౌంట్స్ ఆఫీసర్ సి, హెచ్. వెంకటేశ్వర్లు, రీజియన్ లోని అన్ని డిపోల మేనేజర్లు, అన్ని డిపోల ట్రాఫిక్, మెకానికల్ సూపర్వైజర్లు, సేఫ్టీ వార్డెన్స్, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్లు మరియు వెల్ఫేర్ బోర్డు కమిటీ సభ్యులు రీజనల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంపాదకీయం

# అవినీతి నేతలను బోనులో నిలబెట్టాల్సిందే!

తెలంగాణలో 700 కోట్ల గొర్రెల పంపిణీ స్కామ్ వ్యవహారం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. ఇడి రంగంలోకి దిగుతుందన్న వార్తల నేపథ్యంలో గత కెసిఆర్ పాలన ఎంత అధ్వాన్నంగా,అక్రమంగా, అవినీతిమయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మసిపూసి మారేడుకాయ చేసి, తెలంగాణ ధనిక రాష్ట్రం అంటూ ప్రగల్భాలు పలికిన కెసిఆర్, ఆయన అనుచరగణం అవినీతి వ్యవహారాలపై కుక్కిన పేనుల్లా ఉన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు, గొర్రెల పంపిణీ ఇలా అనేక పథకాలన్నీ అవినీతికి ఆలవాలంగా ఉన్నాయి. ఇక ఫోన్ ట్యాపింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇలాంటివే రేపురేపు ఎపిలోనూ బయట పడతాయి. రాష్ట్రాలను అప్పులపాలు చేయడంలో కెసిఆర్, జగన్ పోటీపడ్డారు. అవినీతిలోనూ పోటీ పడ్డారు. ఈ రాష్ట్రం ఏమైతే నాకేందన్న ధోరణిలో కెసిఆర్, జగన్ వ్యవహరించిన తీరు క్షంతవ్యం కాదు. ఇలాంటి అవినీతిపరులను ఊచలు లెక్కపెట్టేలా చేయాల్సిందే. ప్రాంతీయ పార్టీల నేతల అవినీతి కారణంగానే రాష్ట్రాలు అభివృద్ధి చెందడం లేదు. మోడీ నియంతృత్వ పాలన అంటూ విమర్శలు చేస్తున్న నేతలు ఎవరు కూడా మోడీ ముందు నిలబడి గట్టిగా నిలదీయలేకపోతున్నారు. సమస్యలపై పోరాడలేక పోతున్నారు. ఉమ్మడిగా పోరాడాలన్న సంకల్పం ఎలాగూ లేదు..కనీసం ఉమ్మడి కార్యాచరణకు కూడా విపక్షాలు కలసి రాలేక పోతున్నాయి. ప్రాంతీయ పార్టీల నేతలు తమ రాష్ట్రాల్లో అనేక అవినీతి, అక్రమాల్లో కూరుకుని పోయారు. పాలన చేపట్టిన ప్రతి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల అధినేతలు అవినీతి ఊబిలో కూరుకుపోయారు. ఇదే అదనుగా మోడీ ద్వయం ఈ పార్టీల ను చెడుగుడు ఆడేస్తున్నది. అందుకే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ మోడీని నేతగా ప్రజలు గుర్తించారు. ప్రత్యామ్నాయం లేదన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవినీతిలో కూరుకుపోని రాష్ట్రం లేదు.అవినీతి వ్యతిరేక ఉద్యమం నుంచి వచ్చి ఆప్ నేతలు కూడా అవినీతిలో కూరుకు పోయారు. అరవింద్ కేజ్రీవాల్ సైతం లిక్కర్ స్కామ్‌లో ఇరుకున్నారు. ఇక కెసిఆర్ కూతురు కవిత గురించి చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్ లో మమతా బెనర్జీ పార్టీ నేతలపైనా అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. వీరంతా కలిసి కాంగ్రెస్‌తో జతకట్టి ఇండియా కూటమిగా వచ్చినా ప్రజలను అంతగా ప్రభావితం చేయలేక పోయారు. ఈ కారణంగానే ప్రాంతీయ పార్టీల నేతలు కేంద్రాన్ని గట్టిగా నిలదీయలేక పోతున్నారు. కేవలం వారున్నచోటనే కూర్చుని విమర్శలు చేస్తున్నారు. తెలంగాణలో కెసిఆర్ విమర్శలు లేదా ఆరోపణలు తెలంగాణ దాటి రాలేకపోతున్నాయి. ఎపిలో జగన్ అవినీతి అక్రమాలతో విసుగెత్తిన జనం మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారు. ఒకప్పుడు జాతీయ పార్టీలకు సవాలుగా నిలిచిన ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు ప్రాంతీయ అస్తిత్వం కాపాడు కునే ప్రయత్నంలో ఉన్నాయి. నాయకులలో అధికార కాంక్ష పెరిగిపోవడం కారణంగా సొంత రాష్ట్రం వదిలి రావడం లేదు. అవినీతి కోసం నానా గడ్డీ కరుస్తున్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టిన తరవాత ప్రతిపక్ష రాజకీయాలకు ఉమ్మడి ఎపి కేంద్ర బిందువుగా ఉండేది. ఆనాటి కాంగ్రెస్ పార్టీ నియంతృత్వ విధానాలపై తెలుగుదేశం అలుపెరగని పోరాటం చేసింది. ఎన్టీ రామారావు తరవాత చంద్రబాబు నాయుడు జాతీయ స్థాయిలో ప్రతిపక్ష రాజకీయాలలో కీలక పాత్ర పోషించారు. అదే చంద్రబాబు ఇప్పుడు ఢల్లీలో మళ్లీ కొంత కీలకంగా మారారు. తెలంగాణలో భారత రాష్ట్ర సమితిని ప్రారంభించిన కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రకటించినా.. ఆయన తెలంగాణ దాటి రాజకీయాలు చేయలేకపోయారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయంతో ఇక పార్టీ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. దీనికితోడు పీకల్లోతు అవినీతిలో కూరుకు పోయారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నా..జాతీయ రాజకీయాలపై ఎప్పుడూ ఆసక్తి చూపలేదు. రాష్ట్రంలో అవినీతి కార్యక్రమాల్లో బిజీగా ఉన్న కారణంగా ఘోరంగా ఓడిపోక తప్పలేదు. అలాగే తనకున్న అవితీతి అక్రమ కేసుల బలహీనతల కారణంగా బిజెపిని ఏనాడూ ఎదరించే సాహసం చేయలేదు. మరో ప్రాంతీయ పార్టీ అధినేత చంద్రబాబు అధికారంలోకి వచ్చినా.. ఇప్పుడు ఎన్‌డిఎలో ఉండడంతో మోడీకి వ్యతిరేకంగా నిలదీసే ధైర్యం చేయలేడు. మళ్లీ అధికారం దక్కించుకోవడంతో ఎపిని గట్టెక్కించేందుకు నానా తంటాలు పడకతప్పదు. తమకున్న పరిధి రీత్యా ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీని జగన్ లేదా కెసిఆర్ ఎదిరించలేని పరిస్థితిలో ఉన్నారు. నైతికంగా బలహీన పడటం వల్లనే కేంద్ర అధికారానికి దాసోహం అనాల్సిన పరిస్థితి ఏర్పడిరది. నిన్న మొన్నటి వరకు కేంద్ర ప్రభుత్వంపై కాలు దువ్విన కేసీఆర్, కవిత లిక్కర్ స్కామ్ తరవాత పరిస్థితిలో మార్పు కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో ప్రతిపక్షాలను ఏకం చేస్తానంటూ వివిధ రాష్ట్రాలలో పర్యటించి, హడావిడి చేసిన కెసిఆర్ సార్వత్రిక ఎన్నికల ముందు చతికిల పడ్డారు. దీంతో ఆయనను ఎవరు కూడా నమ్మలేని స్థితికి వచ్చారు. ఢల్లీలిక్కర్ కుంభకోణంలో కవిత పీకల్లోతు ఇరుక్కున్నాక..ఇప్పుడు బయటపడుతున్న అవినీతి వ్యవహారాల తో కెసిఆర్ రాజకీయంగా సమాధి అయినట్లే. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో బిజెపిని ఎదురించడానికి సాహసించే నాయకులు కానరావడం లేదు. చంద్రబాబు అయితే కేవలం ఇప్పుడు ఎపికి పరిమితం అయ్యారు.ఇక మమతా బెనర్జీ, అఖిలేశ్ యాదవ్, అరవింద్ కేజ్రీవాల్ లు సైతం మోడీని ఎదిరించలేక చతికిల పడ్డారు. ఇలా ఒక్కో రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల నేతలు అవినీతిలో కూరుకు పోవడమే దీనికి కారణం. వీరంతా కలిసినా ప్రత్యామ్నాయం సృష్టించలేరని ప్రజలకు కూడా తెలిసిపోయింది. అందుకే మోడీకి ప్రత్యామ్నాయ నేత లేన్న భావనలో ప్రజలు కూడా ఉన్నారు. కాంగ్రెస్‌లో కూడా కుటుంబ రాజకీయాలు మరింత జోరుగా చర్చకు వస్తున్నాయి. ప్రియాంక కూడా రాజకీయ అరంగేట్రానికి రంగం సిద్ధం అంటోంది. అధ్యక్షుడిగా ఉన్న మల్లికార్జున ఖర్గే నామమాత్రంగా ఉన్నారు. మొత్తంగా ప్రాంతీయ పార్టీల అవినీతి కారణంగా దేశం కూడా కుంటుపడుతోంది. ఇలాంటి అవినీతి నేతలను బోనులో నిలబెట్టేలా సత్వర చర్యలకు వీలు కలిగించే చట్టాలు రావాలి. లోక్‌పాల్ డిమాండ్ సాకారం కావాలి.అవినీతి కేసుల్లో ఏడాదిలోపే దర్యాప్తు పూర్తి చేయించి, శిక్షలు పడేలా చేస్తేనే మంచిది.

## రాష్ట్రంలో 70 లక్షల మందికిపైగా రైతులు
# రుణమాఫీ అందరికి వర్తింప చేయాలి

### - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్ :

ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజన ప్రాతిపదికగా ప్రభుత్వం రుణమాఫీ అమలు నిర్ణయంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫైర్ అయ్యారు. రుణమాఫీ అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ ఆంక్షలు గర్హనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మూడు విడుతల్లో ఇచ్చేది రూ.6 వేలు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మందికిపైగా రైతులు ఉండగా, కేంద్రం గరిష్టంగా 36.1 లక్షల మంది రైతులకే అమలు చేసిందని వెల్లడిరచారు. కేసీఆర్ హయాంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చామని చెప్పారు. ఇందులో భాగంగా 11 విడుతల్లో రైతుల ఖాతాల్లో రూ.72,910 కోట్లు జమచేశామని తెలిపారు. యాసంగిలో ఎకరాకు రూ.5 వేలు అరకొరగా ఇచ్చి కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకున్నదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని తెలిపారు. సాగునీళ్లు, కరెంటు, పంటల కొనుగోళ్లలో రైతాంగాన్ని ఇబ్బందిపెడుతున్నారని ఆరోపించారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గ్రామాల్లో రాజకీయ సందడి

## ప్రజలకు కృతజ్ఞతలు చెప్పే పనిలో నేతలు

హైదరాబాద్/అమరావతి:




సార్వత్రిక ఎన్నికల ఘట్టం ముగియడంతో ఇరు తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ రాజకీయ సందడి మొదలయ్యింది. వచ్చేది స్థానిక ఎన్నికల కాలం కావడంతో ఛోటామోటా నేతలు ఇప్పటికే హడావిడి చేస్తున్నారు. ఎపిలో కొత్తగా ఎంపికయిన ఎమ్మెల్యేలు కూడా గ్రామాల బాట పడుతున్నారు. ప్రజలను కలిసి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు. దీంతో తెలంగాణతో పాటు ఎపిలోనూ రాజకీయ సందడి మొదలయ్యింది. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో రాజకీయ పార్టీల సందడి జోరుగా కనిపించింది. అయితే అది ప్రచారమే కావడం వల్ల ఇప్పుడు అసలుసిసలుగా రాజకీయం ఉండబోతున్నది. ఇచ్చిన హామీల మేరకు ప్రజలు కూడా నిలదీసే పరిస్థితి కనిపిస్తోంది. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్, ఎంపిలు, ఎమ్మెల్యేలు ప్రజలకు దన్యవాద కార్యక్రమాలల్లో ఉన్నారు. జిల్లాల్లో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి బలోపేతం కావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒక్కో పార్టీ ఒక్కో పేరిట ప్రజల్లోకి వెళ్లి తమ వాణిని వినిపిస్తు న్నాయి. తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందిందన్న ప్రచారంతో ప్రజలను బురిడీ కొట్టించిన బిఆర్‌ఎస్ నేతలు గ్రామాల్లో తలెత్తుకునే పరిస్థితి లేదు. ఎమ్మెల్యేలు జనంలో ఉండాలన్న అధికార పక్షం ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తున్నారు. తమ ప్రభుత్వాల పాలన, పార్టీ కార్యక్రమాలు, లక్ష్యాలు, పనితీరును వివరించడానికి నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనపై వివరిస్తూ బీజేపీ నేతలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. గెలిచిన వారు ఎపిలో ప్రజలను నేరుగా కలుసుకునేలా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

# వయనాడ్‌ను వదులుకోనున్న రాహుల్?

### ప్రియాంకను బరిలోకి దింపేలా ప్లాన్
### కసరత్తు చేస్తున్న కాంగ్రెస్ నేతలు

న్యూఢిల్లీ:

మొన్నటి సార్వత్రిక ఎన్నికల ఫలితాల తరవాత కాంగ్రెస్‌లో మరోమారు ఆశలు చిగురిస్తున్నాయి. కొంచెం కష్టపడితే మోడీని గద్దె దించవచ్చన్న ధీమాలో ఉన్నారు. ఇప్పుడున్న ఎన్‌డిఎ పక్షాలను లాగితే ప్రభుత్వం తమే అన్న ఆలోచనలో కాంగ్రెస్ అగ్రనేతలు ఉన్నారు. మరోవైపు ప్రియాంకను ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకని వచ్చే ప్రయత్నాలు దాదాపుగా ఖరారు అయ్యాయి. రాహుల గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేస్తే అక్కడ ప్రియాంకను నిలబెట్టేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమచారం. వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ స్థానానికి రాజీనామా చేయనున్నారని, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. కేరళలోని వయనాడ్ నుంచి ఎంపీగా ఎన్నికైన రాహుల్ గాంధీ.. ఆ స్థానానికి ఇవాళో, రేపో రాజీనామా చేస్తారనే ప్రచారం నడుస్తోంది. దీనిపై రాహుల్ గాంధీ త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. టీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు చోట్ల నుంచి పోటీ చేశారు. కేరళలోని వయనాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ రాహుల్ ఎంపీగా పోటీ చేశారు. ఈ రెండు చోట్లా రాహుల్ భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే, నిబంధన ప్రకారం.. ఎన్నికల ఫలితాలు విడుదలైన రెండు వారాల్లో ఏదో ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేస్తారని తెలుస్తోంది. ఇటీవల వయనాడ్ నియోజకవర్గంలో పర్యటించారు రాహుల్.. వయనాడ్, రాయబరేలీ నియోజకవర్గ ప్రజలకు సంతోషంగా ఉండే నిర్ణయం తీసుకుంటానని ప్రకటించారు. మరి రాహుల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. రాహుల్ గాంధీ వయనాడ్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేస్తే ఆ చోటు నుంచి ఎవరు పోటీ చేస్తారనే చర్చ కూడా అప్పుడే ప్రారంభమైంది. వయనాడ్ నియోజకవర్గానికి రాహుల్ రిజైన్ చేస్తే.. అక్కడి నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. లేదంటే కేరళకు చెందిన సీనియర్ నేతను అక్కడి నుంచి పోటీకి దించే అవకాశం కూడా ఉందంటున్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడాలంటే యూపీలో కాంగ్రెస్ పుంజుకోవడం అనివార్యం. అందుకే.. రాహుల్ గాంధీ రాయబరేలీ స్థానంలోనే కొనసాగాలని యూపీ కాంగ్రెస్ నేతలు పట్టుబడుతున్నారు. దీంతో రాహుల్ సైతం రాయబరేలీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో తాజాగా ప్రియాంకా వయనాడ్ నుంచి బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతున్నది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానానికి రాజీనామా చేయనున్నారని, దీంతో అక్కడ జరిగే ఉపఎన్నికలో ప్రియాంక పోటీచేస్తారని పార్టీ వర్గాలు వెల్లడిరచాయి. 2019లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ప్రియాంక.. అప్పుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రధాని మోదీపై పోటీచేస్తారని ప్రచారం జరిగింది. అమెకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో అదంతా ఒట్టి ప్రచారమేనని తేలిపోయింది. తర్వాత 2022లో జరిగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచార బాధ్యతలను తన భుజాలపై వేసుకున్నారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తానే ముఖ్యమంత్రి అభ్యర్థినంటూ పేర్కొన్నారు కూడా. కానీ, తర్వాత ఆ మాటలను వెనక్కి తీసుకున్న ఆమె.. ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. ఇక తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తన తల్లి సోనియా గాంధీ ఇన్నాళ్లూ ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలి నుంచి పోటీచేస్తారని



అంతా అనుకున్నారు. కానీ అక్కడ రాహుల్ పోటీచేసి విజయం సాధించారు. అయితే కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాహుల్.. వయనాడ్‌ను అట్టిపెట్టుకుని రాయ్‌బరేలి స్థానానికి రాజీనామా చేస్తారనే ప్రచారమూ జరిగింది. అయితే ఇప్పుడు వయనాడ్‌పూ ఆయన వదిలిపెడతారని చర్చ జరుగుతున్నది. దీంతో ఇక్కడ ప్రియాంకను నిలబెట్టి దక్షిణాదిలో మరింతగా ప్రచారం చేయాలని చూస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకోసం లబ్దిదారుల ఎదురుచూపులు

### ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటామన్న మంత్రి
### ఇళ్ల నమూనాలను పరిశీలిస్తున్న ప్రభుత్వం

ఖమ్మం :

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించినా, ఎన్‌ఇనకల కారణంగా ఇంకా పట్టాలకు ఎక్కించలేదు. దీంతో ఇప్పుడు ప్రజలు తమకు ఇల్లు ఎప్‌ఉడు వస్తాయని ఎదురు చూస్తున్నారు. పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం కూడా కసరత్తు ప్రారంభించింది. ఇన్నాళ్లూ ఎన్నికల కోడ్ కారణంగా ముందు కదలని పక్రియను ఇప్పుడు వేగవంతం చేసి ప్రజలకు ఇచ్చిన హామిని ఇలబెట్టుకోవాలని చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో పేదలకు ఇల్లు ఒకటి. ఇప్పటికే ప్రజాపాలన పేరుతో అర్హుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. అయితే ఇచ్చిన హామిని అమలు చేస్తామని గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పదేపదే హామీ ఇస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా ఇస్తామని అంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లు కావాలని అభ్యర్థిస్తూ 83 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాటిని ఇప్పటి వరకు స్క్రూట్నీ చేయలేదు. ఇప్పుడు వాటిని వడపోసి అసలైన లబ్దిదారుల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. ఓవైపు ఈ పక్రియ సాగుతుండగానే మరో వైపు అసలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎలా ఉండాలనే అంశంపై అధ్యయనం ప్రారంబిస్తున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డబుల్ బెడ్రూమ్ పేరుతో ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఇప్పుడు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. తాత్కాలిక బడ్జెట్‌లో కూడా దీనికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ పథకం కోసం రూ.7740 కోట్లు కేటాయించారు. అంతే కాకుండా ఈ పథకాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. ఈ పథకానికి హడ్కో వెయ్యికోట్ల రుణాన్ని కూడా మంజూరు చేసింది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ముందుకసాగలేదు. ఇప్పుడు వాటిని త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో వివిధ రాష్టాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల నమూనాలు పరిశీలించనున్నారు. ఆయా రాష్టాల్లో లబ్దిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణం, వాటి కోసం చెల్లిస్తున్న నిధులు అన్నింటిపై అధ్యయనం చేసి ఓ సరికొత్త మోడల్‌ను తయారు చేయనున్నారు. దాని ప్రకారం పథకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ సర్కారు భావిస్తోంది. దీని కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఏడాదికి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన. దానికి తగ్గట్టుగానే నిధులు కేటాయిస్తోంది. ఐదేళ్లలో ఇరవై లక్షలకుపైగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నది ప్లాన్. ఒక్కో నియోజకవర్గానికి ఒక ఏడాదిలో 3500 ఇళ్లు నిర్మించనున్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తే వివాదాలు లేకుండా పక్రియ పూర్తి చేయవచ్చనే లోచన ప్రభుత్వం ఉంది. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను స్క్రూట్నీ చేసి లబ్దిదారులను ఎంపిక, ఇటు ఇళ్లపై అధ్యయనం అన్నీ మూడు నెలల్లో పూర్తి చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిశ్చయించింది. తాము ఇచ్చిన హామీ మేరకు ఇల్లను నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. జాగా ఉంటే 5 లక్షలు, లేనివారికి ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు.





# ముమ్మరంగా వ్యవసాయ పనులు

### పలుచోట్ల ఇప్పటికే దుక్కులు దున్నిన రైతులు
### మరిన్ని వర్షాలు పడితే జోరుగా నాట్లకు అవకాశం

హైదరాబాద్ : ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం కొనసాగుతున్నట్లుగా ఉంది. అడపాదడపా వర్షాలు పడుతున్నా పూర్తిస్థాయిలో వర్షాలు ఇంకా ప్రారంభం కాలేదు. తొలకరి సకాలంలో వచ్చినా విస్తృతంగా వర్షాలు పడడంలేదు. దీంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్నా తరుణంలో వర్షాలు మరింతగా పడాలని చూస్తున్నారు. కాల్వలు, ప్రాజెక్టుల్లోకి అప్పుడే నీరు చేరడం లేదు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి పథకం,బీమా పథకం అమలు చేయడం, పండిన ధాన్యం కొనుగోలు చేయడం వంటి పథకాలు పక్కాగా అమలయితే దేశంలో కరువు కాటకాలు ఉండవంటున్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడరని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించుకుని, అమలు చేసుకుంటున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగుతుంటే బిఆర్‌ఎస్ వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో మాదిరిగా రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, ఎరువులు ముందుగానే స్టాక్ పెట్టుకుంటున్నామని పేర్కొన్నారు. పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నమని పేర్కొన్నారు. నైరుతి రుతుపవనాలు రాష్టాన్ని జూన్ మొదటి వారంలోనే తాకాయి. ఈ సారి రుతుపవనాలు త్వరగానే వచ్చాయి. ఈసారి జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే చాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. జూన్‌లో నెలలో మాత్రం సాధారణ వర్షపాతమే నమోదు కానుందని తెలిపింది.

# డబ్బు కోసం దారుణ హత్య

## – మేనమామను హత్య చేసిన మేన అల్లుడు
## – తంగడపల్లి గ్రామంలో ఘటన

**చేవెళ్ల జూన్14 (నినాదం న్యూస్):** డబ్బుల కోసం సొంత మేనమామతో గొడవపడి హత్య చేసిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన ప్రకారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన రుల్లా ఖాన్(58) భార్య పిల్లలతో కలిసి నగరంలో నివాసం ఉండేవాడు. రెండు సంవత్సరాల క్రితం రుల్లా ఖాన్ ఆరోగ్యం బాగు లేకపోవడంతో సొంత గ్రామానికి వచ్చి ఉంటున్నాడు. ఆరోగ్యం బాగుపడడంతో తనకు ఉన్న భూమిలో వ్యవసాయం చేస్తూ రుల్లా ఖాన్ ఒక్కడు గ్రామంలోని ఉంటున్నాడు. అక్క కొడుకు ఖాజాపాషా అప్పుడప్పుడు వచ్చి వెళ్తుండేవాడు. డబ్బులు కావాలని పలుసార్లు మామను అడిగాడు. గురువారం సాయంత్రం ఖజా పాషా మేనమామను హత్య చేసేందుకు కత్తి తీసుకొని స్నేహితులు షేక్ ముస్తఫా, అఫ్జల్ లను తన వెంట తీసుకుని స్కూటీలపై తంగడపల్లి లోని మామ ఇంటికి వచ్చారు. రాత్రి వరకు మాట్లాడుకుంటూ ఉన్నారు. రాత్రి రెండు గంటల సమయంలో మామ అల్లుడు ఇద్దరి మధ్య ఏదో విషయంలో గొడవ జరిగింది. మేనమామను తన వెంట తీసుకు వచ్చిన కత్తితో దాడి చేసి హత్య చేశాడు. అనంతరం ఇంటికి దూరంగా పెట్టిన స్కూటీని తీస్తుండగా గ్రామస్తులు గమనించారు. అనుమానం వచ్చి గ్రామస్తులు వెంటపడ్డారు. స్కూటీని వదిలి ఖాజా పాషా అతని స్నేహితులు పరారయ్యారు. గ్రామస్తులు హత్య విషయం పోలీసులకు సమాచారం ఇవ్వడం తో సంఘటన స్థలం కు చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతుయాన్ని పోస్టు మార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య జాకీయ బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హత్య చేసిన ఖాజా పాషాను అదుపులోకి తీసుకుంటామని చెప్పారు.

# నిషేధంపై నిఘా ఏది

## గుట్టు చప్పుడు కాకుండా గుట్కా వ్యాపారం - పట్టించుకోని అధికార యంత్రాంగం




**ములుగు(నినాదం న్యూస్):** నిషేధిత గుట్కా వ్యాపారంపై నిగా కరువైంది. గుర్తుచప్పుడు కాకుండా ఏజెన్సీ ప్రాంతంలో గుట్కా వ్యాపారం జోరుగా సాగుతుంది.తెలంగాణలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గుట్కాపై సంవత్సర కాలం పాటు నిషేధం విధించిన విషయం తెలిసినదే కానీ ఏజెన్సీ ప్రాంతంలో ఆ నిషేధం అమలు కాకపోవడంతో గుట్కా దందా మూడు పువ్వుల ఆరుకాయలుగా కొనసాగుతుంది. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలో ప్రతి గ్రామంలోని చిరు వ్యాపారుల నుండి పెద్దపెద్ద కిరాణా షాపుల వరకు గుట్కా వ్యాపారం గుట్టుగా కొనసాగిస్తున్నారు. నిషేధిత గుట్కా వ్యాపారం పై నిగా పెట్టాల్సిన సంబంధిత శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో ఈ వ్యాపారానికి మరింత ఆజ్యం పోసినట్లు అవుతుంది. వాజేడు మండల పరిధిలోని మండపాక చెరుకూరు జగన్నాధపురం ధర్మవరం పేరూరు తదితర గ్రామాలలో జోరుగా గుట్కా వ్యాపారం కొనసాగిస్తున్నారు.

**చతిస్గడ్ టు తెలంగాణకు గుట్కా సరఫరా:** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన చతిస్గడ్ నుండి ములుగు జిల్లా వాచీడు వెంకటాపురం మండలాలకు ఏటూరు నాగారం మండలాలకు గుట్కా గుర్తు చప్పుడు కాకుండా సరఫరా చేస్తున్నారు ట్రాలీ ఆటోల ద్వారా గుట్కాను దిగుబంతి చేసి రాత్రి పగలు అనే తేడా లేకుండాషాపులకు హెూల్సేల్ రూపంలో కుక్క ప్యాకెట్లను అమ్ముతున్నారు.దీనితో ఏజెన్సీ మండలాలలో గుట్కా వ్యాపారంజోరుగా కొనసాగుతుంది. అటు సంబంధిత శాఖ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రోజురోజుకు నిషేధిత గుట్కా వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతుందని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుట్కా అవసరం ఎంతైనా ఉందని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## జిహెచ్ఎంసిలో శివారు మున్సిపాలిటీల విలీన ప్రతిపాదన జిల్లాల ఉనికికే ప్రమాదం



**కుత్బుల్లాపూర్, జూన్ 14 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిని పెంచే ప్రతిపాదన జిల్లాల ఉనికికే ప్రమాదం అని బిజెపి నేతలు తెలిపారు. మున్సిపాలిటీల విలీన ప్రక్రియను బీజేపీ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని, ఈ విధానంతో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా ల ఉనికి దెబ్బతినే ప్రమాదం పొంచి ఉన్నదని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంర్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, రంగా రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సిహ్మారెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు శుక్రవారం హైదరూడలోని ఎన్ఎస్ఎస్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. 21 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్స్ జీహెచ్ఎంసీ విలీనం చేయాలనీ చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిని పెంచాలనే ప్రభుత్వ ప్రతిపాదనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ ప్రాబల్యం కొనసాగడానికి జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలను, కార్పొరేషన్లు విలీనం చేయడానికి అధికారులు పూనుకుంటున్నారని ఆరోపిం చారు. జీహెచ్ఎంసీ పరిధిని విస్తరిస్తే హైదరాబాద్ చుట్టు ఉన్న రంగారెడ్డి, మేడ్చెల్ జిల్లాలో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. చెరువులు, కుంటలు కబ్జాలకు గురైయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసేముందు తాము వ్యతిరేకించామని వారు అన్నారు. ప్రభుత్వం పన్నులు వసూలు చేసేందుకు, మజ్లిస్ పార్టీ నీ సంతృప్తి పరిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నదని ఆరోపించారు. ఈ నిర్ణయం రాజకీయకోణం మాత్రమే అన్నారు. అశాస్త్రీయమైన ఈ నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. గతంలో జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసి హైటెక్ సిటీ లాంటి ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేసి హైదరాబాద్ ను అభివృద్ధి చేశామని చెప్పారని ఎద్దేవా చేశారు. జిహెచ్ఎంసీల విలీనం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీని విస్తరించే నిర్ణయాన్ని మానుకోవాలని లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలని కలుపుకుని అడ్డుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే న్యాయపరంగా ఎదుర్కొంటామని ఈ సందర్భంగా బిజెపి నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాకార్యదర్శి విఘ్నేశ్వర తదితులు పాల్గొన్నారు.

# సూరారం రామ్ లీలా మైదానం వద్ద రోడ్లపై పారుతున్న మంజీరా, డ్రైనేజీ నీరు

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు, స్తానికులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



**కుత్బుల్లాపూర్, జూన్ 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ సూరారం కాలనీ రామ్ లీలా మైదానం రెండవ ఓం వద్ద మంజీరా, డ్రైనేజ్ వాటర్ లీకై రోడ్డు మీద పారుతుంది. మురుగునీరు మంజీరా నీరు ఏకంగా రోడ్లపై పారుతూ ఉండడంతో వాహనదారులు పాద చర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టు కోవలన బాధ్యత అధికారులు, ప్రజలపై ఉన్నదని ప్రభుత్వం చేస్తున్న ప్రచారం ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని పలువురు సామాజికవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజా అవసరాలకు చేరవలసిన తాగునీరు వృధాగా రోడ్లపై పాడుతుండడంతో అరికట్టవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం వారి పనితీరుకు నిదర్శనమని స్థానిక ప్రజలు అధికారులు నాయకులు తప్పుప డుతున్నారు. తాగునీరు ఇదేవిధంగా రోడ్ల పాలు అవుతుంటే మరి కొంతకాలం అయితే నీటి వనరులు అడుగంటిపోయి హైదరాబాద్ మరో బెంగళూరుగా మారే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి మంజీరా నీరు వృధా కాకుండా శాశ్వత ప్రాతిపదికన నివారణ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జూన్ 14(నినాదం న్యూస్):** నువ్విచ్చే రక్తం మరొకరి జీవితం ఒకరి దానం ఒకరి ప్రాణం రక్తదానం చేయండి, ప్రాణదాతలు కండి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం ఈఎస్ఐ హాస్పిటల్ లో రక్తదాన దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం యొక్క ప్రాముఖ్యత ప్రాణాలను కోల్పోయిన వేలాది మంది జీవితాలను కాపాడడమే కాదు, అనేక వ్యాధుల బారిన పడిన మరెంతో మంది ప్రాణాలను కాపాడటానికి, అనేక వ్యాధులతో పోరాడటానికి వారికి సహాయం చేస్తుందన్నారు. ప్రజలు తమ రక్తాన్ని దానం చేసినప్పుడు, వారు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందారని, రక్తదానం చేసే చాలా మంది వ్యక్తులు వారి వ్యాధుల నుండి త్వరగా కోలుకుంటారు. ఎక్కువ కాలం జీవించగలుగుతారని, ఇది బరువు తగ్గడానికి, ఆరోగ్యకరమైన కాలేయం, ఐరన్ స్థాయిని నిర్వహించడానికి, గుండెపోటు, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు, హాస్పిటల్ సూపింటెండెంట్ డాక్టర్ కమల, డాక్టర్స్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోనే ఉజ్వలమైన భవిష్యత్తు

## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి, జూన్ 14(నినాదం న్యూస్):** పిల్లలు చిన్ననాటి నుండి చదువుపై శ్రద్ధతో చదువుకుంటేనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. కొత్త విద్యా సంవత్సరం పునఃప్రారంభం సందర్భంగా శుక్రవారం వినాయక్ నగర్ డివిషన్ లోని ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలను స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి సందర్శించి, విద్యార్థులకు నూతన పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శిల్ప, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, జిల్ల అధికార ప్రతినిధి నవీన్ గారు, సాయి సురేష్, శ్రీకాంత్, గోపాల్, నరేందర్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జై దుర్గా, నవదుర్గా అమ్మవారిని దర్శించుకున్న ఎమెల్సీ, శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, జూన్ 14వ (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తి లోని శ్రీ జైదుర్గా, నవదుర్గా ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఎమెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అర్చకులు శంబిపూర్ రాజుకు ఆలయ మర్యాదలతో ఘనంగా ఆహ్వానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బౌరంపేట్ పాక్స్ చైర్మన్ ఏం. బాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పెండింగ్ పనులు పూర్తి చేయాలి

## ప్రతి స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ జరగాలి : కలెక్టర్ నారాయణ రెడ్డీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 14 నినాదం న్యూస్:** ఎక్కడైతే పెండింగ్ ఉన్న పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలనీ మరియు ప్రతి స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం టేలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ అమ్మఆదర్శ పాఠశాలల పెండింగ్ ఉన్న పనులను త్వరిత గతి న పూర్తి చేయాలనీ అన్నారు. ముక్యంగా మిషన్ భగీరథ సర్వే పనులు టీమ్ లను ఏర్పాటు చేసి త్వరగా పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఇంకా పూర్తి కాని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన త్రాగు నీరు ,మైనర్, మెజర్ రిపేర్స్, టాయిలెట్స్, విద్యుదీకరణ, టాయిలెట్స్ ఏర్పాటు పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు. బడిబాట, టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్ ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల లలో చేపట్టిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా పాఠశాల లో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ మేజర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేయ వలసినవి ఉన్నవి, అధికారులను మండలం వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బడి బాట కార్యక్రమం క్రింద ముఖ్యంగా బడి ఈడు పిల్లలు బడిబాట పట్టేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏంపిడిఓలు , ఏంఇఓలు, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్లు ,అంగన్వాడి సూపర్వైసర్లు, ఏపిఏంలు, సిసిలు మండల ప్రత్యేక అధికారులు బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున చేరేటట్లు ఏంఇఓ లు, ప్రదానోపధ్యాయులు చూడాలన్నారు. అదేవిదంగా పాఠశాలల ప్రారంభం రోజున టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ ప్రతి స్కూల్లో పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతగా నిర్వహించి నందుకు అభినందనలు తెలిపారు,ఈ టేలి కాన్ఫరెన్స్లో డిఆర్డిఏ శ్రీనివాస్, డిఈఓ రేణుకదేవి, ఏంపిడిఓలు, జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం




**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 14(.నినాదం న్యూస్):** జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరైయ్యారు. ఈ సంధర్భంగా వ్యవసాయం,విద్య రంగాలపై అజెండా నిర్వహించి సుధీర్ఘ చర్చ నిర్వహించారు. ,అధికారులకు వ్యవసాయ పనులు,విద్య రంగం స్కూల్స్ ప్రారంభ సమయం కాబట్టి రైతులకు,విద్యార్థులకు ఏటువంటి ఇబ్బంది కలుగకుండా అదికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈవో వినోద్, డివిజన్ నాగలక్ష్మి, స్థానిక సంస్థల కలెక్టర్ సత్య ప్రసాద్, జెడ్పీటీసీ లు ఎంపిపి లు,జిల్లా స్థాయి అధికారులు ,వివిధ హెూదాల్లో ఉన్న వివిధ శాఖలు అదికారులు హాజరైనారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ను ఘనంగా సన్మానించారు.

# శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఎమ్మెల్యే సొంత డబ్బులతో తవ్వించిన బోరుబావి

## బోరు నుండి సమృద్ధిగా నీరు రావడంతో ఆనందం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ



**కుత్బుల్లాపూర్, జూన్ 14 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మెకానిగూడ ప్రాంతంలో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయములో స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద తన సొంత డబ్బులతో బోర్ బావి తవ్వించారు. సుమారు 1000 ఫీట్ల లోతైన బోరు బవి తవ్వడంతో బోరులో నుండి సమృద్ధిగా నీరు రావడంతో ఆలయ కమిటీ స్థానికులు ఆనంద వ్యక్తం చేశారు. ఆలయంలో భక్తులు ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి బోరు వేయించడంతో సమృద్ధిగా నీరు రావడం చూసిన ఆలయ కమిటీ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, పూజారి రాజు, హనుమంతు, సమ్మయ్య, కృష్ణ యాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మోతాదుకు మించి ట్యాబ్లెట్లు మింగి వ్యక్తి మృతి

**కోడంగల్ జూన్ 14 నినాదం న్యూస్:** మోతాదు కు మించిన ట్యాబ్లెట్లు మింగి వ్యక్తి చనిపోయిన ఘటన బొంరాస్ పేట్ మండలం లోని మెట్లకుంట గ్రామంలో చోటు చేసుకుంది. మెట్లకుంట గ్రామానికి చెందిన పల్లెగడ్డ మల్లేష్ (32)అనే వ్యక్తి గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మందులు వాడుతున్నాడు. మద్యానికి అలవాటుపడిన అతను మద్యం సేవించిన మైకంలో, గురువారం ఉదయం 11గంటల సమయంలో మోతాదు కు మించి ఎక్కువ మొత్తం లో ట్యాబ్లెట్లు వేసుకోవడంతో, పరిస్థితి విషమించి చనిపోవడం జరిగింది. మృతుని తల్లి పల్లెగడ్డ యాదమ్మ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై రవూఫ్ కేసునమోదు చేసినట్లు తెలిపారు.

# వరికొనుగోలు డబ్బులు దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**కోడంగల్ జూన్ 14 నినాదం న్యూస్:** కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం బురాన్ పూర్ గ్రామంలో వరికొనుగోలు పై వచ్చిన కమిషన్ డబ్బులు దుర్వినియోగం చేశారని,గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు కలెక్టర్ కార్యాలయం లో ఫిర్యాదు చేశారు. వరిధాన్యం కొనుగోలు పై వచ్చిన కమిషన్ డబ్బులు విషయం గ్రామంలోని మహిళా సంఘాల సమక్షంలో తీర్మానం చేయకుండా, మహిళా సంఘం సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, గ్రామసంఘం లీడర్లు మరియు సిసి భీమయ్యలు కుమ్మక్కై నాలుగు లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు డ్రా చేశారని వారు వాపోయారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వారిలో మండల సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, మండల కార్యదర్శి భాగ్యమ్మ, లక్ష్మీ, మమత తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి

## ఆర్ఎస్‌యు డిమాండ్ : ఆర్ఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు



**కోడంగల్ జూన్ 14 నినాదం న్యూస్:** నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలని ఆర్ ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బీమ రాజ మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరంలో మెడికల్ విద్యను అభ్యసించడానికి జాతీయస్థాయిలో నిర్వహించి నటువంటి నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 4వ తేదీన ఈ పరీక్ష ఫలితాలలో67 మంది విద్యార్థులకి 720 కి 720 మార్కులు వచ్చి జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ రావడం దీనిలో ఏడుగురు విద్యార్థులు ఒకే సెంటర్లో ఉండడం అనేక అనుమానాలు ఉన్నాయన్నారు.. జూన్ 14 విడుదల కావలసిన నీట్ పరీక్షా ఫలితాలని జూన్ 4న దేశవ్యాప్తంగా ఎన్నికలు ఫలితాల్లో భాగంగా హడావుడిలో ఉంటే అదే రోజు విడుదల చేయడంలో అనేక అనుమానాలు న్నాయని అసహనం వ్యక్తం చేశారు..దీనిపైన ఇప్పటికే దేశవ్యాప్తంగా నీట్ రాసినటువంటి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారనీ గుర్తు చేశారు. తక్షణమే నీట్ పరీక్షలను నిర్వహించినటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై సమగ్ర విచారణను సిట్టింగ్ జడ్జితో జరిపించాలని 24 లక్షల మంది మెడికల్ విద్యార్థుల భవిష్యత్తులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలోఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు భీమరాజు ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్, చంద్ర కిరణ్, భాస్కర్, శివకుమార్, పిరమేష్, కృష్ణ యాదవ్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దర్గా అభివృద్ధికి నిధులివ్వండి

## కాడా అధికారి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందించిన ముస్లిం నాయకులు



**కోడంగల్ జూన్ 14 నినాదం న్యూస్:** కోడంగల్ పట్టణం శివారు లోని షేక్ సాహెబ్ పహడి దర్గా అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోడంగల్ డెవలప్ మెంట్ అథారిటీ అధికారి వెంకట్ రెడ్డికి కోడంగల్ ముస్లిం నాయకు లు వినతిపత్రం పత్రం అందజేశారు. ఈసందర్భంగా కోడంగల్ మాజీ ఉపసర్పంచ్ ఎస్ ఎం గౌసన్ మాట్లాడుతూ, కోడంగల్ పట్టణ శివారులో ఉన్న షేక్ సాహెబ్ పహడి దర్గా పురాతన కాలం నుంచి పేరుగాంచినదన్నారు. ఈ దర్గాకు అనేక మంది పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారనీ, కోడంగల్ ప్రాంత అభివృద్ధి కి నిధులు కేటాయిస్తున్న తెలంగాణ ప్రభుత్వం దర్గా అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలన్నారు. ఈ విషయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని నిధులు కేటాయించాలని కోరారు.

# రైతులకు అండగా నిలిచి ప్రభుత్వం చేయూతనిస్తుంది

## వ్యవసాయ అధికార సమావేశంలో మంత్రి తుమ్మల



**ఖమ్మం, జూన్ 14, ( నినాదం న్యూస్):** ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి చేయూత నందిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య శాఖకు చెందిన అంశాల ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పంట నష్టం అందించేందుకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. రైతులు ప్రకృతి కనుగుణంగా, వాతావరణ పరిస్థితుల మేరకు సాగు చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. విత్తన కంపెనీలను ప్రతి నెల సమావేశ పరిచి తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అవసరమైన విత్తనాలను అందించే విధంగా సమాయత్తం చేయడం జరిగిందన్నారు. రైతులు ఆథరైజ్డ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. దళారులను ఆశ్రయించి నకిలీ విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. విత్తనాల విషయంలో రాజీపడి మోసపోవద్దన్నారు. రైతు భరోసా కార్యక్రమానికి సంబంధించి రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులతో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందన్నారు. రైతులకు 7 వేల 5 వందల కోట్లు రైతుబంధు క్రింద అందించడం జరిగిందన్నారు. ఇతర దేశాల వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై ఎక్కువ దిగుబడి అందించే విత్తనాలను అందించే విధంగా కోరడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం నుండే గోదావరి జలాలను పారించేందుకు నిర్దిష్టమైన సమయంలో జూలూరుపాడు, పాలేరు, యాతాలకుంట వద్ద టన్నెల్స్ పూర్తి చేసి సత్తుపల్లి ప్రాంతానికి, అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకు, టన్నెల్స్ అవసరం లేని ప్రాంతాల్కైన వైరా, లంకాసాగర్ లకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు శక్తివంచన లేకుండా పనిచేయడం జరుగుతుందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏక రూప దుస్తులు అందించామన్నారు. ప్రయివేటు కార్పోరేటు పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులను నియమించేందుకు డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు మాట్లాడుతూ, రైతుల డిమాండ్ మేర విత్తనాలు అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ. ఎస్. వినోద్, జడ్పీటిసిలు, ఎం.పి.పి.లు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడీబడ్డీ ఘనమైన సేవలు

### హెర్నియా బాధితురాలికి కేర్‌బడ్డీ డి. ప్రభ ద్వారా ఆపన్నహస్తం

హైదరాబాద్, జూన్ 14: వైద్య రంగంలో మానవతావాదం ఇంకా బతికే ఉందనడానికి మెడీబడ్డీ సంస్థలో పనిచేసే కేర్‌బడ్డీ డి. ప్రభ ఒక ఉదాహరణ. తీవ్రమైన హెర్నియాతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన ఓ మహిళకు ఆమె అండగా నిలిచి, అవసరమైన ఆపరేషన్ జరిగేలా చూశారు. కేవలం 49 ఏళ్ల వయసులో, తీవ్రమైన హెర్నియాతో బాధపడుతున్న ఓ మహిళ దైనందిన జీవితంలో కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దుస్థితిలో పడ్డారు. ఈ క్రమంలో ఆమె కుమార్తె మెడీబడ్డీ సంస్థను సంప్రదించగా, వారి కేర్‌బడ్డీ డి. ప్రభ వారికి అండగా నిలిచారు. ప్రభ ఆమెను తక్షణమే హిమగిరి ఆసుపత్రిలో వైద్యుడితో పరీక్షలు నిర్వహించి, ఆమెకు శస్త్రచికిత్స అత్యవసరమని నిర్ధారించారు. అయితే, ఆమెకు వైద్య భీమా లేకపోవడంతో ఆపరేషన్ ఖర్చు భరించలేక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించుకోవాలనుకున్నారు. ప్రభ వారి ఆలోచనను మార్చి, తమ సంస్థ ద్వారా ఈఎంఐ ఆప్షన్‌ను సూచించారు. కేర్ బడ్డీ ప్రభ సహాయంతో హిమగిరి ఆసుపత్రిలోనే సర్జరీ విజయవంతంగా పూర్తయింది. అంతేకాకుండా, ఇదే సమయంలో సెప్టోప్లాస్టీతో బాధపడుతున్న బాధితురాలి కుమార్తె కూడా ప్రభ సలహా మేరకు అదే ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకుని కోలుకున్నారు. మెడీబడ్డీ బృందం అందించిన సహాయ సహకారాలకు వారు ఇరువురు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోని ప్రజలకు మెడీబడ్డీ అందిస్తున్న ఈ సేవలు అభినందనీయమనీ వారు అన్నారు.

# బేగంపేటలో 900 లీటర్ల గుడుంబా ధ్వంసం

### దాడి నిర్వహించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు



**రామగిరి జూన్ 14 నినాదం న్యూస్:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలో గుడుంబా బట్టి లపై శుక్రవారం రామ గుండం కమిష నరేట్ ఏరియా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. రామగుం డం కమిషనర్ పి.శ్రీని వాసులు ఆదేశాలతో సీఐ రమేష్ బాబు, ఎస్సై కటికే రవి ప్రసాద్, రాజేష్ ఆధ్వర్యంలో 900 లీటర్ల గుడుంబా బట్టీలను ధ్వంసం చేశారు. నమ్మదగిన సమాచారంతో బేగంపేట్ క్రషర్ ఏరియాల గుట్టలలో గుడుంబా బట్టి లను ఏర్పాటు చేశారని సమా చారం పోలీసులకు అందింది. ఈ బట్టిలను ధ్వంసం చేసి గుడుం బాను పారబోశారు. పోలీసులను చూసి నిర్వాహకులు పారిపోయారు. ఈ దాడులతో టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ సంగం రాజేందర్, శ్రీనివాస్, మల్లేష్, మహేందర్, శేఖర్ లు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత

### ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన జమ్మికుంట పోలీసులు



**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ మానేరు పరివాహక ప్రాంతం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణంలో వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున మండ లంలోని కోరపల్లి గ్రామ సమీపంలో విలాసాగర్ గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్ కు తర లించి ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న బొమ్మ అరవింద్ వేల్పుల కుమార్ గరిగంటి మల్లికార్జున్ ల పై కేసు నమోదు చేసినట్టు సిఐ తెలిపారు.

# భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి

## సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం, జూన్ 14, (నినాదం న్యూస్):** జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన రైల్వే, జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై అధికారులతో, కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టులకు సంబంధించి, వాస్తవ అవసరం మేరకు భూసేకరణ చేపట్టాలన్నారు. మూడో రైల్వే లైన్‌కు సంబంధించి, జిల్లాలో 59.17 హెక్టార్ల భూసేకరణ జరపాల్సివుండగా, 54.28 హెక్టార్లకు అవార్డ్ పాస్ చేసి, భూమిని స్వాధీనం చేసుకొని, రైల్వేలకు అప్పగించినట్లు తెలిపారు. మిగులు 4.11 హెక్టార్లకు గాను చర్యలు వేగవంతం చేసి, మూడో లైన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డోర్నకల్ జంక్షన్, భద్రాచలం రోడ్ జంక్షన్ ల మధ్య రైల్వే డబ్లింగ్ లెన్ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలం కమలాపురం, పోచారం, సింగరేణి, కారేపల్లి, కోమట్లగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో 57.045 ఎకరాల భూసేకరణ కు గాను జెఎంఎస్ సర్వే ప్రక్రియ చేపట్టి, పిఎన్ పబ్లిష్ చేయాలన్నారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి, చింతకాని మండలం బస్వాపురం, నాగులవంచ, పాతర్లపాడు, ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, రైల్వే లకు అప్పగించాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-1 కొరకు జిల్లాలో 548.08 ఎకరాల భూసేకరణ కు గాను, 507.2925 ఎకరాలకు అవార్డ్ పాస్ కాగా, రూ. 144.84 కోట్లు భూమి కోల్పోయిన రైతుల ఖాతాలకు జమచేసినట్లు ఆయన అన్నారు. ఇంకనూ 40.1875 ఎకరాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇదే ప్రాజెక్ట్ ప్యాకేజి-2 క్రింద 424.19 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, 407.0450 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటివరకు రూ. 98.34 కోట్లు పరిహారం చెల్లించినట్లు, ఇంకనూ 17.1450 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఖమ్మం- దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-3 క్రింద 383.3325 ఎకరాల భూసేకరణకు గాను 371.1200 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రైతుల ఖాతాలలో రూ. 88.94 కోట్ల పరిహారం జమచేశామన్నారు. మిగులు 12.2125 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (పాలేరు లింక్ కెనాల్) క్రింద ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో 1717.34 ఎకరాల భూసేకరణ కుగాను, 1569.39 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటి వరకు భూ పరిహారం క్రింద రూ. 93.39 కోట్లు, నిర్మాణాల పరిహారం క్రింద రూ. 7.30 కోట్లు విడుదల అయినట్లు ఆయన తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (సత్తుపల్లి ట్రంక్ కెనాల్) క్రింద 330.15 ఎకరాల భూసేకరణ కు గాను 325.30 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రూ. 19.59 కోట్లు పరిహారం క్రింద ఇప్పటికి విడుదల చేసినట్లు ఆయన అన్నారు. ఏన్కూరు వద్ద 18 ఎల్ కెనాల్, బుగ్గవాగు ప్రాజెక్ట్ ల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు 190.16 ఎకరాల భూసేకరణ ప్రక్రియ క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఇండస్ట్రీ, రోడ్ల విస్తరణ, ఆర్ యుబి, గోడౌన్ల నిర్మాణం, సింగరేణి కాలరీస్ కంపెనీ కి సంబంధించి జెవీఆర్ ఓసిపి, కిష్టారం ఓసిపి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణ పనుల్లో వేగం పెంచి, జాయింట్ సర్వే లు పూర్తిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల పూర్తితో రవాణా, సాగునీటి వ్యవస్థ బలపడి, జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందని, అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, మైనింగ్ ఏడి సాయినాథ్, జాతీయ రహదారుల, రోడ్లుభవనాల, ఇర్రిగేషన్, మునిసిపల్, రైల్వే శాఖల అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పునీత అంతోని పండుగ వేడుకలు



**ఆళ్లపల్లి జూన్ 14 నినాదం న్యూస్:** పరిశుద్ధ అంతోని వారు దేశవ్యాప్తంగా, ఆశ్చర్యకరమైన అనేక అద్భుత కార్యాలను చేసిన పునీత అంతోని పండుగ వేడుకలను మర్కోడు గ్రామంలోని పునీత అంతోని చర్చి పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగిందని, దాతలు సూసైరాజు, జయంతిలకు అభినందన తెలుపడం జరిగిందని, ఆళ్లపల్లి విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు అన్నారు. తొలుత పునీత అంతోని స్వరూపంతో, గ్రామపుర వీధుల గుండా ప్రదర్శనతో భారీ ర్యాలీ నిర్వహించి, చర్చిలో ప్రతిష్టించారు. అనంతరం ఫాదర్ ఉపదేశిస్తూ, వేద సాక్షిగా మరణించిన పునీతులలో ప్రథమ పునీతుడిగా అంతొని అద్భుతాలు తప్పిపోయిన వస్తువులను తిరిగి రప్పించడంలో, స్వస్థతల అంతోనిగా ఎంతో పేరు గడించారని వారు గుర్తు చేశారు. 1195 ఆగస్టులో స్పెయిన్ దేశంలో, లిస్బిన్ పట్టణంలో పెద్దినార్ 21న బాప్టిజం తీసుకొని, తన 15 పునీత ఆగస్టస్ మఠంలో చేరి, కొంత కాలంలోనే బయట వెళ్ళిపోయి, తన తండ్రి సైన్యంలో ఉన్నతాధికారిగా, సిరిసంపన్నుడిగా, ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ, ఏసుక్రీస్తు నామమున సువార్త సేవ చేయడమే తమ లక్ష్యంగా ఎంచుకొని,1212లో పరిశుద్ధ మటంలో చేరి, 1220లో పరిశుద్ధ గురువుగా చేరాడని,1221లో ఫ్రాన్సిస్ అసిస్ అరబ్బీయులు ముస్లిం దేశంలో సువార్తను విస్తృతంగా 5 గురు మిత్రులతో కొనసాగించారు. ఆ క్రమంలో ఫ్రాన్సిస్ సభ 5 మిత్రులతో కలిసి, మటవాసంలో చేరి 1221లో ఫ్రాన్సిస్ అసిస్ సభలో చేరి పవిత్రత, విధేయత, విశ్వాసనీయతగా పరిశుద్ధ కార్యాలకు మూల పునీతులుగా, పురుషుడిగా గుర్తించారన్నారు. ఆ క్రమంలోనే ఆంటోనీ ఒక ప్రదేశంలో ప్రసంగం చేస్తుండగా, భారీ వర్షం, ఈదురుగాలులు వస్తుండగా, తన ప్రార్థనతో తన పవిత్ర స్థలంలో వర్షం రాకుండా ఆపిన ప్రథమ అద్భుతంగా గుర్తించబడ్డారని గుర్తు చేశారు. ఆ క్రమంలోనే తన అద్భుతం చూసి, గిట్టని వారు అరబ్బీయులు అన్నంలో విషయం కలిపి అబద్ధం చెప్పగా, పవిత్ర ప్రార్థనతో తనకు ఏలాంటి హాని జరగకపోవడంతో, అక్కడి ప్రజలు విశ్వాసంతో మారుమనస్సు పొంది, తనను వెంబడించారన్నారు. అలాగే ఎంతో ఆకలిగా ఉన్న గాడిదకు గడ్డి, దివ్యసప్రసాదం అనే పవిత్ర పూజ పెట్టెను పెట్టీ, పరీక్షించగా దివ్యసప్రసాదమనే పెట్టిలో సాక్షాత్తు ఏసుప్రభు వేంచేసి ఉన్నారని, ప్రజలను విశ్వాస పాత్రులుగా తీర్చిదిద్దిన ఘటనకు అనేకమంది ఆకర్షితులై పునీత అంతోనిని వెంబడించడం జరిగిందని గుర్తు చేశారు. ఆ క్రమంలోనే సువార్తలో విసిగిపోతూ, ఎడ్ల బండిలో ఓ గ్రామానికి వెళ్లాలని తలంచి చోటును అడగగా, పిల్లవాడు చనిపోయాడని అబద్ధం చెప్పారనీ, వారు ఇంటికి వెళ్ళాక నిజంగానే మృతి చెందడంతో, ప్రార్థించాలని అంతోని వేడుకొనగా, పునీత అంతోని, బాల యేసు నామమును ప్రార్థించగా బాలుడు సజీవంగా లేవడంతో, అక్కడి వారంతా ఆశ్చర్యకీచుతులైయ్యారని గుర్తు చేశారు. ఆ క్రమంలో దేశమంతా తిరిగి సువార్తను ప్రకటించి1231 జూన్ 31న పునీత అంతోని పరమపదించగా, మాధవపూరీలో ఖననం చేశారని, ప్రతి మంగళవారం పునీత అంతోని రోజుగా పూజలు నిర్వహించడం క్రైస్తవుల భక్తి విశ్వాసానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్ మేరీ శాంతాల్, దామరిస్, ప్రిన్సిపాల్ మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, ఉపదేశ అంతోని, సంఘ నాయకులు రామ్మూర్తి, చంద్రయ్య, సులోచన, లక్ష్మి, సుందరమ్మ, కమలమ్మ, రమణమ్మ, కనకలక్ష్మి, అన్నమ్మ, అనిత, దేవ సాయమ్మ, అంతోని దాతల కుటుంబ సభ్యులు శ్రీతి మేరి, అంతోని జాన్, సగాయి మేరీ, అనిల్, జోనాతాన్, ఆరోగ్య స్వామి, లూర్దు మేరీ, సుసై ఆంటోనీ, బీస్సెంట్ జోయల్, శభాష్టియన్ సందీప్, షీలా, అంజలీనా, జయమణి, కిష్టాఫర్ అంతోని, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన యువకుడిని కఠినంగా శిక్షించాలి మహిళా కాంగ్రెస్ డిమాండ్



**మణుగూరు జూన్ 14( నినాదం న్యూస్) :** మణుగూరు మండలంలో వాగు మల్లారం గ్రామంలో ఇంటిముందు ఆడుకుంటున్న 9 ఏళ్ల చిన్నారి బాలికపై అత్యాచారం చేసిన యువకుడిని కఠినంగా శిక్షించాలని అక్షరమైన కాంగ్రెస్ పార్టీ చెందిన మహిళలు డిమాండ్ చేశారు. శుక్రవారం రేణుక చౌదరి అక్షర మహిళ కార్యాలయంలో ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు ఈ సందర్భంగా అక్షర మహిళ అధ్యక్షురాలు పూనేమ్ సరోజ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా మహిళలు ప్రశాంతంగా ఉండే అవకాశం లేకుండా పోయిందని నిత్యం మానభంగాలు అత్యాచారాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. దీనిలో భాగంగానే ఇంటి ముందు ఆడుకుంటున్న 9 ఏళ్ల చిన్నారిని మాయ మాటలు చెప్పి ఇంట్లోకి తీసుకుపోయిన యువకుడు విచక్షణ రహితంగా రేప్ చేసి అమ్మాయిని వదిలేయడంతో అమ్మాయి కేకలు పెట్టడంతో తల్లిదండ్రులు పరిస్థితిని గమనించి వచ్చేసరికల్లా బైక్ వేసుకొని పారిపోయినట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. మహిళల పట్ల దేశంలో ఎన్నో చట్టాలు వస్తున్న మహిళలకు రక్షణ లేకుండా పోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు మైనర్ బాలికను కూడా వదలకుండా అత్యాచారాలు పూనుకోవటం ఆగడం లేదని ఇలాంటి జరగకుండా అధికారులు అత్యాచారం చేసి నిందితుడిని చట్టప్రకారం ఉరితీయాలని ఇంకొకరు ఇటువంటి చర్యలకు పూనుకోరని ఆమె అన్నారు. కఠిన శిక్షణ పడితే తప్ప మహిళలకు రక్షణ దొరకడం లేదని ఆమె అన్నారు. చట్ట ప్రకారం నిందితుని ఉరితీస్తే తప్ప ఇట్లాంటి సంఘటనలు జరగకుండా ఆగుతాయని ఆమె అన్నారు. కామంతో కళ్ళు మూసుకుపోయిన మృగాలు చట్ట ప్రకారం ఉరితీస్తేనే ఆ చిన్నారికి న్యాయం జరిగినట్టని ఆమె అన్నారు ఈ సమావేశంలో దేరంగుల సుజాత ఎండి షబానా కోరి శ్యామల బొడ్డు సౌజన్య చక్రి జమ్ముల రేణుక రేణుకా దేవి సుజాత శ్రీలత రమణ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# నా స్థలం నాకు ఇప్పించండి జెసికు నాగమణి వినతి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 14(నినాదం న్యూస్):** ఖమ్మం జూన్ 14 : ఇందిరమ్మ పథకం కింద 2009లో తనకు కేటాయించిన 75 గజాల స్థలం ( ప్లాట్ నెంబర్ ఎ బి 253 ) ను కొందరు కబ్జా చేశారని , తనకు తన స్థలం ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు బాధితురాలు తాడోజు నాగమణి వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం నగరం కు అతి సమీపం లోని కోయ చెలుక రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్ 192 పరిధిలో ఉన్న పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీ లో ఇందిరమ్మ పథకం కింద 75 చదరపు గజాల స్థలాన్ని మంజూరు చేశారని వినతి పత్రంలో నాగమణి వివరించారు. ఆర్థిక కారణాల దృష్ట్యా ఆ స్థలంలో బేస్మెంట్ వరకు నిర్మాణం చేసుకోగా తమకు తెలియకుండా ప్రియాంక అనే ఆమె అక్కడ ఇల్లు కూడా నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. పువ్వాడ ఉదయ్ నగర్ సర్పంచ్ సోదరుడు కాంపాటి రాంబాబు తన రాజకీయ పలుకుబడితో పంచాయతీ కార్యదర్శిని కూడా ప్రలోభ పెట్టి , తన కూతురు ప్రియాంక పేరును పంచాయతీ రికార్డులలో ఎక్కించడమే కాకుండా కరెంట్ మీటర్ సైతం ఆమె పేరు మీద తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటికి కూడా తాసిల్దార్ కార్యాలయంలో ఈ ప్లాట్ నెంబర్ ఎ - 253 , తాడోజు నాగమణి అనగా తన పేరు మీదే ఉందని స్పష్టం చేశారు. ఈ విషయమే అనేక దఫాలుగా అనేక మంది అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదని వినతిపత్రంలో నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కబ్జా కు గురైన తన స్థలాన్ని తనకు తిరిగి ఇప్పించాలని , తనకు తగిన న్యాయం చేయాలని జెసి మధుసూదన్ నాయక్ విన్నవించారు. బాధితురాలు తాడోజు నాగమణి వెంట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు , కో - చైర్మన్ బాణోతు బద్రు నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , రవీందర్ నాయక్ , జయ, లలిత బాయి తదితరులున్నారు.

# మునగాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక



**మునగాల,జూన్ 14 (నినాదం న్యూస్):** జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్(ఎన్.ఎం.ఎం. ఎస్) కు మునగాల ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్. ఉదయ్,వి వెంకట మోహిత్, టి ఉషా వర్షిని లు ఎంపికైనట్లు మునగాల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయిశ్వరి శుక్రవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. అనంతరం మెరిట్ స్కాలర్షిప్ ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఆవరణలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా మద్దూరి సాయి ఈశ్వరి మాట్లాడుతూ...ఆర్థికంగా వెనుకబడి, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉప కార వేతనాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వంలోని మానవ వనరుల శాఖ 2008లో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పథకాన్ని ప్రారంభించిందని, స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు ఉపకార వేతనం అందించడంతో పాటు డ్రా పౌట్స్ ను నివారించి వారు ఉన్నత విద్యను కొనసాగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని. మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులకు కేంద్రం 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.12 వేల చొప్పున రూ.48 వేలు ఉపకార వేతనంగా అందజేస్తుంది. ప్రభుత్వ లేదా ఏయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి ఏటా అర్హత పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తారని,చదువులో చురుకుగా ఉన్న నిరుపేద విద్యార్థులకు ఈ పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు.

# అవ్వను రోడ్డు దాటించినా ఏఎస్ఐ...



**కోదాడ,జూన్ 14 (నినాదం న్యూస్):** విధి నిర్వహణతో పాటు సమాజ సేవలోనూ తాము ముందుంటామని పోలీసులు నిరూపించారు. ఈ నేపథ్యంలో ఓ ట్రాఫిక్ ఏఎస్ఐ తన మానవత్వం చాటుకున్నాడు . తీవ్రమైన ట్రాఫిక్ ఉండడంతో రోడ్డు దాటడానికి ఇబ్బంది పడుతున్న వృద్ధురాలికి సహాయం చేశాడు. కోదాడ పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద గల మసీదు జంక్షన్ వద్ద తీవ్రంగా వాహనాలు రాకపోకలు కొనసాగిస్తూ ఉండడంతో రోడ్డు దాటేందుకు అవ్వ ఇబ్బంది పడుతోంది. అక్కడే విధులు నిర్వహిస్తున్న పట్టణ ట్రాఫిక్ ఏఎస్ఐ కొంగరి వెంకటేశ్వర్లు వృద్ధురాలు ఇబ్బందిని గమనించాడు.వెంటనే అవ్వని రోడ్డు దాటించి. తన మానవత్వం చాటుకున్నాడు. ట్రాఫిక్ ఏఎస్ఐ కు ధన్యవాదాలు చెప్పింది ఆ వృద్ధురాలు.

# మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్ఐ...

**కోదాడ,జూన్ 14(నినాదం న్యూస్):** కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ తన మానవత్వం చాటుకున్నాడు. శుక్రవారం పట్టణంలో రోడ్డుపై ఓ వ్యక్తి పడిపోయి ఉన్నాడు. ఎవరు కూడా వ్యక్తిని పైకి లేపేందుకు ప్రయత్నం చేయలేదు. అటుగా వెళుతున్న ట్రాఫిక్ ఎస్ఐ హుటాహుటిన తన వాహనం దిగివచ్చి సదరు వ్యక్తిని పైకి లేపి 108 సహాయంతో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ ఎస్ఐ చేసిన మంచి పనిని పట్టణ ప్రజలు అభినందించారు.



# మాజీ సర్పంచ్ వెంకన్న పాడే మోసిన ఎమ్మెల్యే మురళీ నాయక్

## అంతిమ యాత్రలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి



**కేసముద్రం, జూన్14 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం సబ్‌స్టేషన్ తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గూగులోత్ వెంకన్న ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో వరంగల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న మధ్యాహ్న సమయంలో మరణించగా, వారి ఇంటికి వెళ్లి పార్థేవ దేహన్ని పూలమాల వేసి, నివాళలర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, అనంతరం అంతిమయాత్రలో పాల్గొని పాడేమోసినారు మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్. వెంకన్న అంతిమయాత్రలో డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తోపాటు మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, పిసిసి సభ్యులు దశ్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, ఎంపీటీసీ బాలు,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, పోలపాక నాగరాజు, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎండీ అయుబ్ ఖాన్,గొల్లపల్లి మహేందర్, మాలు, యదగిరి,ముజ్జు షేక్,అరుణ్, రాకేష్,రాజేందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ నివాళి



**కేసముద్రం జూన్ 14 (నినాదం న్యూస్)** కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండాకు చెందిన మాజీ సర్పంచ్ గుగులోత్ వెంకన్న నాయక్ ఇటీవల లారీ ఆక్సిడెంట్‌తో చికిత్స పొందుతూ నిన్న మృతిచెందగా పార్థివదేహానికి పూలుమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్.వారి వెంట జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కముటము శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, మోహన్ రెడ్డి, గుగులోత్ సెవెందర్, సురేష్, నరేష్, రవీందర్,తరుణ్, యాకుబ్ రెడ్డి, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఆర్టీసీ కళాజాత ప్రదర్శనలు



**చింతపల్లి ,జూన్ 14 (నినాదం న్యూస్):** దేవరకొండ ఆర్టీసీడిపో ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న లక్షే లక్ష్యం ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆర్టీసీ కళాజాత కళాకా రుల బృందం ఆట, పాటలతో సంస్థ ఉద్యోగు లను ఎంతగానో ఉత్తేజపరిచారు. సంస్థకు ఆదాయం సమకూర్చే విధంగా పలు సూచనలు, సలహాలను అందించారు.అనంతరం స్థానిక బస్‌స్టేషన్‌లో మహాలక్ష్మి స్కీంను మహిళలు సద్విని యోగం చేసుకోవాలని, ఆధార్‌కార్డు అప్డేట్ చేసుకొని మాత్రమే ఉచిత ప్రయాణం చేసి సంస్థ ఉద్యోగులకు సహకరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఇంచార్జి డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ ఆర్టీసీఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ లక్షే లక్ష్యంగా మహిళా ప్రయాణికులతో పాటు, పురుష ప్రయాణికులను కూడా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేలా ఉద్యోగులు కృషి చేయాలని, తద్వారా సంస్థ ఆదాయం పెంచాలని దిశా నిర్దేశం చేశారు. సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ఆర్టీసీ కట్టుబడి ఉందని, కష్టపడి పనిచేసి నిర్దే శించిన లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు.మహిళా ప్రయాణికులు ఆధార్ కార్డు అప్డేట్ చేసుకొని కండక్టర్లకు సహకరించి మహాలక్ష్మి స్కీంలో భాగంగా ఉచిత ప్రయాణాన్ని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. అసిస్టెంట్ మేనే జర్ పడాల సైదులు మాట్లాడుతూ ఆర్టీసీబస్సుల్లో ప్రయాణికులు సురక్షిత ప్రయాణం చేయవచ్చని, ప్రైవేటు వాహనాలను ఆశ్రయిం చకుండా ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని కోరారు.సందర్భంగా కళాకారులకు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ సునీత, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వహీదుద్దీన్, వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ రాంకోటి, పాండురంగాచారి, సంస్థ ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## పురుషోత్తమ రెడ్డి సంవత్సరిక కార్యక్రమంలో మంత్రి కొండా



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 14 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ హంటర్‌రోడ్‌లోని సీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ మంత్రులుకొండా సురేఖ, సీతక్కల మధ్య నెలకొన్న ఆప్యాయతా అనురాగాలకు వేదికగా నిలిచింది. సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి సోదరుడు వేం పురుషోత్తంరెడ్డి సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్ళిన ఇరువురు మంత్రులు ఒకరినొకరు పలకరించుకొని హృద్యంగా మాట్లాడుకుంటున్న దృశ్యాలు కాంగ్రెస్‌పార్టీ అభిమానులకు కన్నుల పండువగా నిలిచాయి. ఇద్దరు మహిళా మంత్రుల మధ్య విభేదాలంటూ అవాకులు చెవాకులు పేలినవోళ్ళకు ఈ దృశ్యాలు సమాధానంగా నిలిచాయి. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశం కోసం
## ధరఖాస్తుల స్వీకరణ

**చింతపల్లి, జూన్ 14(నినాదం న్యూస్):** మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్ల కోసం అర్హత గల విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రైస్‌ఉన్నిసా బేగం తెలిపారు. ఈనెల 20 వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈనెల 24 వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## స్నేహితుని కూతురుకు అండగా ఎస్‌వివి మిత్రబృందం

- శివాని చదువుకు పూర్తి బాధ్యత వహిస్తున్న ఎస్వీవీ 96-97 బ్యాచ్.
- ఈ సంవత్సరం చదువుకు 45 వేలు అందుచేత



**కేసముద్రం, జూన్ 14, (నినాదం న్యూస్):** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద విద్యాలయం నందు 1996-97లో 10 వ తరగతి పూర్తి చేసుకున్న మిత్రులందరూ తమతో పాటు చదివి అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందిన గాండ్ల అశోక్ కూతురు శివానికి విద్యాభ్యాసానికి అండగా నిలిచారు. 2018లో గాండ్ల అశోక్ వెంకటగిరి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అంతకుముందే అతని భార్య కూడా మృతి చెందడంతో వారి కుమార్తె శివాని చదివించే బాధ్యత పూర్తిగా మిత్రబృందం తీసుకున్నది. గత ఐదు సంవత్సరాలుగా ఆ అమ్మాయిని నర్సంపేటలోని వాళ్ళ అమ్మమ్మ ఇంటి నుండి ఒక ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నాము . ఈ విద్యా సంవత్సరం కూడా నర్సంపేట గీతాంజలి డి జి స్కూల్లో చేర్పించి, స్కూల్ ఫీజు, వ్యాన్ ఫీజు ,నోట్ బుక్స్, బ్యాగు మరియు డ్రస్సు తదితర వస్తువులకు సుమారు 45 వేల రూపాయలు చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్ మిత్రులు ఓమ సంతోష్, జలగం అనిల్, సామల రమేష్, వేమ్ సతీష్, వారి గురువు రాగి సోమనసయ్య చారి పాల్గొన్నారు.

## చిరు వ్యాపారాలు
## ఫుట్ పాత్ ఆక్రమిస్తే చర్యలు
### ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్



**కోదాడ,జూన్ 14(నినాదం న్యూస్):** చిరు వ్యాపారులు ఫుట్ పాత్ ను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణం లో ప్రధాన రహదారి పక్కన చిరు వ్యాపారుల ఫుట్ పాత్ ఆక్రమణ లను క్రమబద్ధీకరించి మాట్లాడారు.ఫుట్ పాత్ ఆక్రమణలతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందన్నారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యూం, హెూంగార్డు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు

## రక్త దాతల దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 14 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ లో రక్త దాతల దినోత్సవం సందర్భంగా వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాతలు ఎస్ కె ముస్తఫా, అల్వాల పృథ్వీరాజ్ లను ఘనంగా సన్మానించిన ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ వస్తువునైనా వస్తురూపేనా వస్తువు తయారు చేయవచ్చు కానీ రక్తాన్ని తయారు చేయడం అనేది జరగనిదని, జరగలేదని, ఆయన అన్నారు. కేవలం భగవంతుడు మనకి ఇచ్చిన మానవజన్మ లో భాగంగా రక్తం ను పొందుపరచడం జరిగినదని, కేవలం మానవులు మాత్రమే రక్తాన్ని గ్రూపులకు సమానంగా దానం చేయడం వల్ల ఎంతోమంది రోగులను, అతి క్లిష్ట పరిస్థితిలో ఉన్నటువంటి ఎంతో మంది మానవులను రక్త దాతలు వారిని వారి ప్రాణాన్ని కాపాడడం జరిగినదని, వీరి లో ఎస్ కె ముస్తఫా పదిసార్లు, అల్వాల పృథ్వీరాజ్ 15 సార్లు రక్తదానం చేయడం జరిగినది. ఈసందర్భంగా మా ట్రస్ట్ చే కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, కో-ఆర్డినేటర్ మోహన్, వారణాసి, ప్రకాష్ , సరళ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనులపై
## ఇంటింటా సర్వే



**మంథని జూన్ 14( నినాదం న్యూస్):** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో మిషన్ భగీరథ పనులపై ఇంటింటి సర్వే చేసినట్లు ఎంపీడీవో లలిత తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా పై సర్వే నిర్వహించి ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వేణుమాధవ్ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల నివారణకు చర్యలు చేపట్టాలి..




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 14 (నినాదం న్యూస్):** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ .వెంకట్రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలను యువతకు అవగాహన కలిగించేందుకు విస్తృత ప్రచారాన్ని కల్పించాలని సూచించారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని తెలిపారు. మండల, మున్సిపాలిటీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, జెడ్పిసిఈఓ అప్పారావు, డిఆర్ఓ మధుసూదన్ రాజు, డిఎంహెచ్వో కోటాచలం, అడివలు వేణుమాధవ్, సూర్యనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం.?

- శిథిలావస్థకు చేరిన అంగనవాడి భవనం
- పెచ్చులు ఊడి పడుతుండడంతో భయం భయంగా చిన్నారులు
- ఇంకా అద్దె భవనాలలోనే కేంద్రాల నిర్వహణ

**కోదాడ,జూన్ 14(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాలలో నివసించే చిన్నారులకు పౌష్టికఆహారం అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దడంతోపాటు ఉచితంగా విద్యను అందించాలని సదుద్దేశంతో ప్రభుత్వం అంగనవాడి కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రభుత్వం అనుకున్న లక్ష్యం కొంతమేర నెరవేరినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయటంలో మాత్రం పూర్తిగా విఫలమైంది. ఇప్పటికి కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా చాలా గ్రామాలలో అద్దె భవనాలలోనే అంగనవాడి కేంద్రాల నిర్వహణను అధికారులు నిర్వహిస్తున్నారు. దీంతో కొన్నిచోట్ల అద్దె భవనాలకు కూడా దొరకకపోవడంతో, శిథిలావస్థకు చేరిన భవనాలలో కూడా నిర్వహిస్తున్నారు. దీంతో చిన్నారులు బిక్కు బిక్కుమంటూ కాలం వేలదీస్తున్నారు. వివరాల్లోకి వెళితే అనంతగిరి మండలం వాయల సింగారం గ్రామంలో బీసీ కాలనీలో ఉన్న అంగనవాడి కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ నిత్యం 20 మందికి పైగా చిన్నారులు వస్తున్నారు. స్లాబ్ కిటికీలు పెచ్చు లు ఊడి పడుతూ ఉండడంతో చిన్నారులతోపాటు వారి తల్లిదండ్రులు సైతం భయపడుతున్నారు. రాబోతున్నది వర్షాకాలం కావున ఈ భవనం ఇంకా ప్రమాదానికి నెలవగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే నూతన భవనం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతుల పంట రుణాలు మాఫీ చేసి..
## కొత్త రుణాలు ఇవ్వాలి..

- ఏఐకేఎస్ తొర్రూరు మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి.
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ కు వినతి.



**తొర్రూరు జూన్ 14 (నినాదం న్యూస్):** రైతుల పంటరుణాలు మాఫీచేసి కొత్త రుణాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంక్ ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాం డ్లతో కూడిన వినతి పత్రం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతు సంఘం మండల కార్యదర్శి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభమయినందున రైతులకు ఉన్న పాత రుణాలను మాఫీ చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రైతులందరికీ ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పంట పెట్టుబడి సహాయం కోసం మాఫీ చేసిన రైతులందరికీ కొత్త రుణాలు ఇవ్వాలని, రుణాలు ఇవ్వకపోవడం వల్ల సాగు చేయలేని ఇబ్బందుల్లో రైతులు ఉన్నందున కొత్త రుణాలు ఇవ్వాలంటే పాత రుణాలు మాఫీ అయితేనే ఇస్తామని బ్యాంక్ మేనేజర్లు అంటున్నందున పాత రుణాలు తక్షణమే మాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నకిలీ నాసిరకం విత్తనాలతో రైతులు మోసపోతున్నారని లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన కూడా సిడపురుగులు వాతావరణ పరిస్థితులు, గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని, పండిన పంటలు అమిత కనీసం పెట్టుబడులు కూడా పుడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇబ్బందులన్నీ తాళలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆపాలంటే ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకొని రైతులకు రుణమాఫీ చేయాలని, పంటలకు కొత్త రుణాలు ఇవ్వాలని, నకిలీ నాసిరకం విత్తనాలను అరికట్టి పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బొల్లం అశోక్, తాళ్ల వెంకటేశ్వర్లు, రాపోలు వీరన్న, ధరావత్ యాకన్న, వెంకన్న, నక్క ప్రశాంత్, గుంటుక బొందయ్య, రాములు, ఎల్లయ్య, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో గెజిటెడ్ హెడ్మాస్టర్లకు సన్మానం



**చింతపల్లి, జూన్14 (నినాదంన్యూస్):** ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీ జోన్-2 పదోన్నతులకుగాను మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో గజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలుగా రామావత్ లక్ష్మి, మండలంలోని జెడ్పిహెచ్ ఎస్ కురంపల్లిలో పద్మాచారి, కురుమేడ్‌లో అనంత్ రెడ్డి, గడియ గౌరారంలో అంజయ్య, వింజమూరులో నాగేశ్వరరావు, తీదేడ్ లో సురేందర్ లు పదవీ బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా పిఆర్‌టియు.మండల శాఖ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన ప్రధానోపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షులు ఓలి సుదీర్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్యామల కిరణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు కొండూరు ఆంజనేయులు, రాష్ట్ర, జిల్లా, మండల భాధ్యులు వాసుదేవ రెడ్డి, శేషు, లక్ష్మణ్, మోహన్ లాల్ కుమార్, అరుణ్ కుమార్, లాల్ సింగ్, రమేష్,శ్రీనివాస్ వెంకటయ్య, షరీఫ్,శ్రీధర్ రావు, మోతెలాల్, ఝాన్సీ రాణి, చంద్ర రేఖ , లక్ష్మీ దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆన్‌లైన్ అని చెప్పి
## అడ్డగోలుగా దోచుకుంటున్న ప్రభుత్వం

- నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- డీఎస్సీ ఆన్లైన్ దరఖాస్తు రూ.1,000 వసూలు
- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్



**కోదాడ,జూన్ 14(నినాదం న్యూస్):** ప్రభుత్వాలు మారిన నిరుద్యోగుల జీవితాలు మాత్రం మారటం లేదు అని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ...ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగులకు ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరితో మరింత ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఆన్లైన్ దరఖాస్తులకు పరిమితికి మించిన డబ్బులు వసూలు చేసింది. ఈ ప్రభుత్వంలోనైనా తమ బతుకులు మారుతాయి అనుకున్న, ఈ ప్రభుత్వం సైతం అదే ఓరవడిక అవలంబిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూన్ 12 వ తారీఖున అన్ని ప్రచారమాధ్యమాల సాక్షిగా టెట్ అర్హత సాధించని వారికి డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవడానికి ఉచితంగా ఇస్తానని,టెట్టు అర్హత సాధించని వారికి ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.కానీ దరఖాస్తు చేసుకుందామని ఆన్లైన్ సెంటర్ కు వెళ్తే ఈచ్ వన్ పేపర్ కు 1000 రూపాయలు ఆన్ లైన్ లో చూపెడుతుందని దీంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీఎస్పీఎస్సీ రాసి ఏడు సంవత్సరాలైనా ఇంతవరకు ఫైనల్ లిస్టు పెట్టడంలో గత ప్రభుత్వం,ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు.2017 లో టీఎస్పీఎస్సీ జారీచేసిన లాబ్ టెక్నీషియన్ 67/2017 ఉద్యోగాల కోసం పరీక్ష రాసి దాదాపు 7 సంవత్సరాల నుండి ఉద్యోగాల భర్తీ చేయడంలో గత ప్రభుత్వం విఫలం చెందిందనుకుంటే ఈ ప్రభుత్వం కూడా అదే పందాలు ముందుకు పోతుందన్నారు..ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ల్యాబ్ టెక్నీషియన్ల సెలక్షన్ లిస్ట్ పెట్టించి ఉద్యోగ నియామకాలు చేపట్టి వారికి న్యాయం చేయాలని అన్నారు.

## బాల్య దశలోనే పిల్లలను పాఠశాలలో చేర్పించాలి
### కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 14 (నినాదం న్యూస్):** బాల్య దశలోనే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినట్లయితే విద్యతో పాటు క్రమశిక్షణ కలిగి ఉంటారని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్ రేఖ అధ్యక్షతన జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మరుపల్ల రవి హాజరై పిల్లలకు పలక బలపం ఇచ్చి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. బీద విద్యార్థుల ప్రయోజన కొరకు ఎన్నో కోట్ల రూపాయలను ప్రభుత్వం వెచ్చించి ఉచితంగా పాఠ్యపుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనం సమకూర్చున్నందున ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని రాబోవు రోజుల్లో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరినారు. కార్యక్రమంలో ఏ ఏ పి సి (%ఖుజూఎ%) చైర్మన్ ఈ రాజేశ్వరి, కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ మాధవి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఆర్ రేఖ, టీచర్లు పి వీరాచారి, డి రఘు, జి వెంకటేశ్వర్లు, కే శ్రీనివాస్, కే చక్రపాణి, జె వీరేంద్ర ప్రసాద్, ఏ శారదా దేవి, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు తరాల రాజమని తదితరులు పాల్గొన్నారు.

# జూన్ నెలాఖరులోగా ప్లాంటేషన్ ఫిట్టింగ్ పనులు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 14 (నినాదం న్యూస్):** తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి సంబందించి జూన్ నెలాఖరులోగా ప్లాంటేషన్ కోసం పిట్టింగ్ (గుంతలు) తీసే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సీ లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ హరితహారంలో భాగంగా జూన్ నెలాఖరుకు ప్లాంటేషన్ కోసం పిట్టింగ్ (గుంతలు) పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జులై నెల చివరి నాటికి ప్లాంటేషన్ పూర్తికావాలని సూచించారు. కేంద్ర గ్రామీనాభివృద్ధి శాఖ నుంచి పరిశీలకులు రానున్న నేపథ్యంలో గుడ్ గవర్నన్స్ పారామీటర్స్ 7 రిజిస్టర్లు, జాబ్ కార్డు అప్డేషన్, వర్క్ సైట్ బోర్డ్స్ అన్ని సిద్ధం చేసి ఉంచుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎంపీడీఓలు, ఏపీఓలు భౌతికంగా తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో మండలానికి 150 చొప్పున ఫామ్ పాండ్స్ నిర్మించేందుకు అంచనాలు పూర్తి చేసి, అనుమతులు తీస్కొని వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. ఇక ఫిష్ పాండ్స్ కు సంబందించి మండలానికి 10 చొప్పున నిర్మించేందుకు అంచనాలు పూర్తి చేసి, అనుమతులు తీస్కొని వెంటనే పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి సగటు వేజ్ రేట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ఇంటింటి యాప్ సర్వే ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వేగంగా పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగేంద్ర, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి, ఎంపీడీఓలు, ఏపీఓ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోటగల్లి ప్రభుత్వ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్):** సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో భాగంగా కోట గల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈనెల14న శుక్రవారం ఒకటవ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులచే అక్షరాభ్యాస కార్యక్రమాన్నినిర్వహించారు. శ్రీరామ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో 20 మంది విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో శ్రీరామ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్, రామ్మోహన్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వాసుదేవరావు, కోట గల్లి పాఠశాల హెడ్ మాస్టర్ రామచంద్ర గైక్వాడ్ ,ఉపాధ్యాయులు దయానంద్,శివ లీల,సుజాత,అమరావతి, సరిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేర్ డిగ్రీ కళాశాల కోర్సులకు ఏఐసి టీఈ అనుమతి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్):** నిజామాబాద్ నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు బిబిఏ, బిసిఏ గ్రూపులకు ఏఐసిటిఈ అనుమతి ఇచ్చిందని కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తెలిపారు. గత 19 సంవత్సరాల నుండి నాణ్యమైన విద్యను ఇస్తున్న కేర్ డిగ్రీ కళాశాలకు లోని బిబిఏ, బిసిఏ కోర్సులకు ఏఐసిటిఈ అనుమతి ఇవ్వడం సంతోషకరమని తెలిపారు. విద్యార్థులు ఇప్పుడు నిజామాబాద్ నగరంలోనే ఉండి బిబిఏ, బిసిఏ, డేటా సైన్స్, ఫుడ్ టెక్నాలజీ, డేటా సైన్స్ లాంటి అత్యుత్తమైన కోర్సులను కేర్ డిగ్రీ కళాశాలనే అభ్యసించవచ్చని నరాల సుధాకర్ తెలిపారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, సందేశ్, కొయ్యాల శంకర్,సందీప్, విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లిని కలిసిన

# అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్):** నిజామా బాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం తెలంగాణ సచివాలయంలో కలిసి నియోజకవర్గంలో పలు సమస్యల పై వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ నిరూపయోగంగా ఉన్నాయని, నాగారంలో నిర్మించిన వాటికి 1.25 లక్షలు,కలెక్టరేట్ బైపాస్ లో నిర్మించిన వాటికీ 2 కోట్ల రూపాయలు మరమత్తులకు, సివిల్ ఏమినిటీస్ గాను మొత్తం 3.25 లక్షలు మంజూరు చేసి అర్హులైన పేదలకు కేటాయించాలని కోరారు. అలాగే జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభు త్వ హాస్పిటల్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, వైద్యుల కొరత కూడా ఉన్నందున ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని పలు విభాగలలో ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ,నిజామాబాదు నగర పాలక సంస్థ అభివృద్ధి కొరకు కూడా నిధులు కేటాయిం చాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న పలు అంశాల పైన మంత్రికి తెలుపడంతో సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ధన్ పాల్ తెలిపారు.

# దరఖాస్తులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 14 (నినాదం న్యూస్)** ధరణి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి ఫిర్యాదుల పై సమీక్ష నిర్వహించారు జిల్లాలో 4298 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని తహశీల్దార్లు తమలాగిన్‌లో ఉన్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. పరిశీలన పూర్తి అయిన వెంటనే ఆన్లైన్‌లో అప్లోడ్ చేసి ఫిజికల్ ఫారంలు ఆర్డీఓకు పంపించాలని సూచించారు. రోజుకు మండలం నుండి కనీసం 10 దరఖాస్తులు పరిష్కారం చేసి ఆర్డీఓ లాగిన్ కు పంపించాలన్నారు. ముఖ్య మంత్రి గ్రీవెన్స్‌లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్డీవో లాగిన్ నుండి రోజుకు 100 దరఖాస్తులు పరిష్కరించి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డీవో పద్మావతి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాదు జిల్లా రెడ్‌క్రాస్‌కి అవార్డుల పంట



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్) :** జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రాజ్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాదు జిల్లా శాఖకు వివిధ అంశాల మీద అవార్డుల రావడం జరిగింది.ఉత్తమ రక్తదాతగా పి పురుషోత్తం రెడ్డి , ఉత్తమ మోటివేటర్ గా జిల్లా రెడ్ క్రాస్ కోశాధికారి కరిపే రవీందర్ , స్వచ్ఛంద రక్త దాన శిబిరాలు నిర్వహించిన ప్రభుత్వ రంగ విభాగంలో పీ ఆర్ టి యి అధ్యక్షులు పి మోహన్ రెడ్డి అలాగే కళాశాల విభాగంలో నిశిత డిగ్రీ కళాశాల డైరెక్టర్ సి విజయ బాబు ( రాజు ) కి రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డులు పొందటం జరిగింది అలాగే తెలంగాణలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు నిజామాబాదు జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు కి ఉత్తమ బ్లడ్ బ్యాంకు అవార్డు పొందటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్ క్రాస్ అధ్యక్షులు అజయ్ మిశ్రా , హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చోంగ్తు ,గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్నాన్ నిజామాబాదు జిల్లా చైర్మన్ ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్ , ట్రెజరర్ కరిపి రవీందర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు

# కనీస వేతనాలు అమలు చేయాలి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్) :** వాటర్ సప్లయ్, గార్డెన్స్ స్ట్రీట్ లైట్స్, పారిశుధ్య ఔట్ సోర్సింగ్ జవాన్లకు కనీస వేతనం 19500 కనీస వేతనం ఇవ్వాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్, జిల్లా లేబర్ అధికారి యేహౌన్ లకు వినతిపత్రం అందజేశారు. అనంతరం దండి వెంకట్ మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న వాటర్ సప్లయ్, గార్డెన్స్ ,స్ట్రీట్ లైట్స్, పారిశుధ్య ఔట్ సోర్సింగ్ జవాన్లకు 2021 30% పీఆర్సీ ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఖమ్మం, వరంగల్, రామగుండం మొదలు మున్సిపల్ కార్పొరేషన్ లలో కనీస వేతనం రూ: 19500 అమలు చేస్తున్నాయని తెలిపారు. ఈవిషయాన్ని గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నుండి నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దృష్టికి తేవడం జరిగిందని, కానీ ఇంతవరకు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్పందించిన పరిస్థితి లేదన్నారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ: 19500 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని లేనియెడల సమ్మె నోటీసు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి.యాదయ్య, శ్రీశైలం, మురళి, హరీష్, బిఎల్ టియు జిల్లా నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్, కె. సతీష్ లు పాల్గొన్నారు.

## కాల్పోల్ అటవీ ప్రాంతంలో అటవీ

# అధికారులపై గిరిజనుల దాడి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లాలో అటవీశాఖ అధికారులపై గిరిజనులు దాడి చేశారు. ఈ సంఘటన శుక్రవారం ఉదయం మోపాల్ మండలం కాల్పోల్ అటవీ ప్రాంతంలో సాగు పనులు చేస్తున్నారని ట్రాక్టర్ తొ దుక్కి దున్నారని నిజామాబాద్ సౌత్ రేంజ్ అటవీ శాఖ అధికారులకు సమాచారం అందింది. విషయం తెలిసిన సౌత్ అటవీశాఖ రేంజ్ అధికారి రాధిక, అటవీశాఖ బీట్ అధికారులు బైరాపూర్ ప్రగత్, బద్రి,సెక్షన్ అధికారి సాయి కృష్ణలు కాల్పోల్ అటవీ ప్రాంతానికి వెళ్లారు. అక్కడ సాగు చేస్తున్న గిరిజనులను అడ్డుకొని, ట్రాక్టర్లను అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నించారు. దానితో గిరిజనులు వారిపై దాడికి దిగారు.ఈదాడిలో పలువురికి గాయాలయ్యాయి. ఒకరికి చేతు విరిగినట్టు ,అలాగే మహిళ అధికారినికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అధికారుల సమాచారంతో మోపాల్ పోలీసులు నిజామాబాద్ సౌత్ రూరల్ సిఐ సురేష్ కుమార్ ఘటన స్థలానికి చేరుకు న్నారు.అక్కడ గిరిజనులు ప్రభుత్వం పోడుభూములకు పట్టాలు ఇవ్వగా అక్కడే సాగు చేసుకుంటామని వాదనకు దిగారు.

# రూ.13 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ

## 13 వ డివిజన్ లో పర్యటించిన మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్):** స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన వెయ్యి కోట్ల నిధులతో నగరవ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ అభివృద్ధి లో భాగంగా శుక్రవారం నగర మేయర్ యాదగిరి సునీల్ రావు 13 వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ చొప్పరి జయశ్రీ వేణు తో కలిసి రాంచంద్రపూర్ కాలనీలో 13 లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,81 రోజుల సుదీర్ఘ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత నగరపాలక సంస్థ లో అభివృద్ధి పనుల పరంపర కొనసాగుతుందని అన్నారు. కోడ్ కారణంగా చాలా ప్రాంతాల్లో టెండర్లు పూర్తైన పనులకు అంతరాయం కలిగిందని ఇప్పుడు అభివృద్ధి పనులన్ని ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేసేందుకు మా పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. నగరంలో కొత్త కొత్త కాలనీలు శరవేగంగా పెరగడంతో ప్రజల నుండి వచ్చే డిమాండ్ల మేరకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు.

నగరపాలక సంస్థ పరిదిలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన వెయ్యి కోట్ల రూపాయల నిధులతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేసి నగర రూపు రేఖలు మార్చామన్నారు. 13 డివిజన్ రాంచంద్రపూర్ కాలనీ ప్రధాన రోడ్డును భగత్ సింగ్ చౌరస్తా నుండి సిరిసిల్ల బైపాస్ రోడ్డు వరకు స్మార్ట్ రోడ్డుగా మార్చామ న్నారు. కార్యక్రమంలో డీఈ ఓం ప్రకాష్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# నెరవేరబోతున్న పండితుల దశాబ్దాల కల

## పండితుల అగ్రేడేషన్ , ప్రమోషన్లకు తొలగిన అడ్డంకులు

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్):** రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పండితుల అప్గ్రేడేషన్ , ప్రమోషన్లకు సంబంధించి అడ్డంకులన్నీ తొలగిపోయాయని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్, తెలంగాణ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు జమీలుల్లా అన్నారు. దీనికి సంబంధించి ఎస్జిటి ఉపాధ్యాయులు సుప్రీంకోర్టుకు వెళ్లగా శుక్రవారం ఆ కేసును డిస్మిస్ చేసిందని ఆయన వివరించారు. ఎన్నో అవాంతరాలను ఆర్యుపిపిటి ఉపాధ్యాయ సంఘం ఎదుర్కొని పండితులు, పిఈడిల కలను నెరవేర్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తమ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్లా క్రియాశీలకంగా వ్యవహరించి ఈ సరళిలో కీలకపాత్ర పోషించారని ఆయన వివరించారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా నాటి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పండిత పిఈటి ఉద్యోగాలు అప్గ్రేడ్ అయిన వాటి ఫలాలు అందుకోవడం ఈనాటికి సాధ్యమైందని, గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు తమకు వ్యతిరేకంగా వచ్చిన ధర్మంగా చేస్తున్న పోరాటాన్ని ఆపలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ ఆ తీర్పును కొట్టివేస్తూ తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, దానిపై సుప్రీంకోర్టుకు వెళ్లిన ప్రతివాదులకు ఈ రోజు కేసును డిస్మిస్ చేయడంతో పండితులకు పిఈటిలకు ప్రమోషన్లు ఒకటి రెండు రోజుల్లో వస్తాయని ఆయన తెలిపారు. తమకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖ, అధికారులు సిబ్బంది అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. దీనివలన రాష్ట్రవ్యాప్తంగా పదివేలకు పైగా పండితులు పీఈటీలు లబ్ధి పొందనున్నారని సమయం వృధా అయిన చిట్టచివరికి హక్కులు సాధించినందుకు గర్వంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పండితులు పీఈటీలు చాలా ఓపికగా ఉద్యమంలో పాల్గొన్నారని, ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో కృషి చేశారని ఆయన వివరించారు.

# పుట్ట శైలజ ఎన్నిక చెల్లదు..

## సంచలన తీర్పు ఇచ్చిన కోర్టు



**మంథని,జూన్ 14 (నినాదం న్యూస్):** మంథని మాజీ.. మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ ఎన్నిక చెల్లదంటూ రంగారెడ్డి కోర్టు తీర్పు వెల్లడించిందని కాంగ్రెస్ నాయకురాలు అయేషా ఫాతిమా తెలిపారు. ఎన్నిక సమయంలో తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని, త్రివేణి గళం అనే పత్రిక ద్వారా వచ్చే ఆదాయాన్ని చూపకుండా కావాలనే ఎన్నికల నియమావళి ఉల్లంఘించి గెలిచారని తెలిపారు. ఈ విషయంపై తాను కోర్టులో కేసు వేశానన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం పుట్ట శైలజ ఎన్నిక చెల్లదంటూ తీర్పు వెలువడిందన్నారు. ఈ కేసు కు గెలిపించిన ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పారదర్శకంగా ఇపి ఆపరేటర్ ఎంపిక: జీ.ఎం, ఆర్.జీ-3



**రామగిరి జూన్ 14 నినాదం న్యూస్:** అంతర్గత ఇ.పి ఆపరేటర్ ట్రైనింగ్ ప్రాక్టికల్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అన్నారు. శుక్రవారం జి.ఎం కార్యాలయం నందు ఇ. పి ఆపరేటర్ ట్రైనింగ్ పోస్టుల భర్తీకి నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆర్జీ-2,ఆర్జీ-3 మరియు ఏ.పి.ఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగులు 332 మంది ఇ.పి ఆపరేటర్ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోగా, ఇటీవల వారికి హాల్ టికెట్ జారీ చేయడం జరిగినదని, అట్టి అభ్యర్థులకు రామగుండం-3 ఏరియా సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము నందు ఈనెల 18 నుండి 20 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు అత్యంత పారదర్శకంగాను, ఎటువంటి అవకతవకాలకు ఆస్కారం లేకుండా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు నిర్ణీత సమయంలో హాజరుకావాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పరీక్షలకు హాజరుకావాలని తెలియజేశారు. అలాగే రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ప్రాక్టికల్ పరీక్షలకు హాజంయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో టూ జీఎం జి.రఘుపతి, ఏరియా సేఫ్టీ అధికారి సి.హెచ్. వెంకట రమణ, ప్రాజెక్ట్ అధికారి కే.రాజేందర్, డిజీఎంఐఈడి కే. చంద్ర శేఖర్, సివిల్ డిజీఎం పద్మారాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మి నారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్లు ఆర్. శ్రీనివాస్, ఎం.నాగరాజు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్స్‌కు

# గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

## ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్




**సుల్తానాబాద్, జూన్ 14 (నినాదం న్యూస్) :** సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామ మోడల్ స్కూల్‌కి చెందిన ఎనిమిదివ తరగతి చదు వుతున్న సాక్షిత్,విజయచేతన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ అవార్డు స్కాలర్షిప్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పరీక్ష లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సంవత్సరానికి 12000 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు మొ త్తంగా 48000 రూపాయలు స్కాలర్షిప్ రూపంలో వస్తాయని తెలియచేశారు.ఈ సందర్భంగా గణితశాస్త్ర ఉపాధ్యాయుడైన గన్నేరువరం శ్రీనివాస్ ను,ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రి న్సిపాల్,ఉపాధ్యాయ అధ్యాపక బృందం అభినందించారు.

# మందుబాబులకు అడ్డగా కాలేజీ గ్రౌండ్



**సుల్తానాబాద్, జూన్ 14 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాల మైదానం మందు బాబులకు అడ్డగా మా రింది. చీకటి పడిందంటే చాలు మందుబాబులు గ్రూపులుగా ఏర్పడి మద్యం సేవిస్తున్నారు. జూ నియర్ కళాశాల మైదా నం సాంఘిక కార్య కళా పాలకు అడ్డ గా ఏర్పరచుకొని మద్యం సేవించి కాళీ సీసాలు విచ్చలవిడిగా మైదానంలో పారేస్తు న్నారు. ఈ మందు బాబుల ఆగడాలను అరిక ట్టాలని, మైదానం లో మద్యం సేవించకుండా వారి పై చర్యలు తీసుకోవాలని సుల్తానాబాద్ పోలీస్ శాఖను పట్టణ ప్రజలు కోరుచున్నారు.

# జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలకు

# 19 మంది 'ఆదర్శ' విద్యార్థులు ఎంపిక

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమురం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన 19 మంది విద్యార్థులు జాతీయ ప్రతిభా ఉపకారవేతనాలకు- (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్) ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు.గతేడాది డిసెంబర్ 10వ తేదీన 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఎంపిక పరీక్షలో కనబర్చిన ప్రతిభ ఆధారంగా యు.కృష్ణవేణి, పల్లెర్ల వైష్ణవి, గుజ్జ శ్రీశాంత్, అలీజా షైజీన్, సాంగ్డే మీనాక్షి, యం.రిషిత, బి.మధుప్రియ, కే.సాహిత్య, ఎన్.హరిచందన, మామిడి స్రవంతి,ఐ.అక్షర,ఎం.విష్ణు వర్దన్, పి.రాకేష్, శ్రీరామోజు హర్షిత, కొట్ల శిరీష, మారిశెట్టి రవిచంద్ర, మహ మ్మద్ తౌఫీక్, రేణి పల్లవి, కైఫ్ అలీలు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం నుండి 9వ తరగతి నుండి నుండి ఇంటర్ వరకు సంవత్సరానికి 12000 చొప్పున మొత్తం 48000ఉపకార వేతనం వస్తుందని పేర్కొన్నారు. మార్కుల పరంగా జిల్లాలో మొదటి 14 స్థానాలు మోడల్ స్కూల్ విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.

గత 5 సంవత్సరాలలో పాఠశాల నుండి 61మంది విద్యార్థులు ఈ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించడం ద్వారా ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ ఫలితాలు గురువారం సాయంత్రం విడుదల కాగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు మహేష్ , రాకేష్, ప్రవీణ్, రమేష్, సైఫుల్లా, సంపత్, వరలక్ష్మి, స్వరూప, శోభ, సుజాత, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొన్నప్పుడే విజయాలు

- **ఎప్పుడూ ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలన్న తపన ఉండాలి : కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్):** నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే క్రమంలో ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్థవతంగా ఎదుర్కొన్నప్పుడే అనుకున్న విజయాలతో పాటు పాఠాలను కూడా నేర్చుకోగలుగుతామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దస్గర్వాడి ఉన్నత పాఠశాలలో మ్యూజిక్, డ్రాయింగ్, టైలరింగ్ మొదలగు వాటి శిక్షణను పొందిన విద్యార్థులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, కలలకు ఎటువంటి అడ్డంకులు, ఆంక్షలు ఉండవని వాటిని సాధించుకోవాలనే తపన ప్రతిఒక్కరిలో ఉండాలన్నారు. ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ



విద్యాశాఖ అద్వర్యంలో42రోజులు దస్గర్వాడి పాఠశాలలో నిర్వహించిన శిక్షణ శిబిరం ద్వారా సంగీతం, చిత్రలేఖనం వంటి అదనపు బోధన తరగతులకు హాజరైన వారిని కలెక్టర్ అభినందించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కూడా సంగీతం వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వడాన్ని చూసి చాలా సంతోషంగా అనిపించిందన్నారు. జీవన ప్రయాణంలో ఎప్పుడూ ఏదో ఒక కొత్త విషయాన్ని గ్రహించాలని, మనం కనె కలలను కలలు గానే ఎన్ని అడ్డంకులు, బాధ్యతలు ఉన్న వాటిని అదిగమించి నిజం చేసుకునేలా కృషిచేయాలని అప్పుడే జీవితంలో నిలదొక్కుకోగల మని, లక్ష్యాలను సాధించే క్రమంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని, అప్పుడే సునయాసంగా లక్ష్యాన్ని చేరుకోవడంతోపాటు కొత్తపాఠాలను కూడా నేర్చుకోగలమన్నారు. అనంతరం విద్యార్థులు నేర్చుకున్న సంగీతాన్ని వినిపించడంతో పాటు వారు తయారుచేసిన పేపర్ పూలకుండీలు, డ్రాయింగ్స్ మొదలైనవి కలెక్టర్ కు బహుకరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, కోర్స్ డైరెక్టర్ గొట్టే ప్రమోద, కోర్స్ ఇంచార్జీ ఏనుగు ప్రబాకర్ రావు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కు గంగిశెట్టి రాజు శుభాకాంక్షలు



**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్‌ను ఢిల్లీలోని తననివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన హుజురాబాద్ బిజెపి పట్టణశాఖ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు. రాజు మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ లీడర్‌గా ఎదిగిన బండి సంజయ్ కుమార్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని ఆయన అన్నారు. బండి సంజయ్ గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతి బిజెపి కార్యకర్తకు నాయకులు ఈ సంద ర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని రాజు అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే వ్యక్తి బండి సంజయ్ అని అతని సేవలకు గుర్తించిన కేంద్ర అధిష్టానం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా నియమించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

## ప్రకృతి వైపరీత్యాలకు ముందుస్తు ప్రణాళిక తప్పనిసరి

**జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**

**జగిత్యాల, జూన్ 14(నినాదం న్యూస్):** ప్రకృతి వైపరీత్యాల సంభవానికి ముందే ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ పై వివిధ జిల్లా, మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరదలు, భారీ వర్షాల వలన ప్రమాదాలు, ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరగాలని అన్నారు.గత కాలంనకు సంబంధించిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వలన



ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ప్రణాళికలో సిద్ధం చేసుకోవాలని అన్నారు. వచ్చే వర్షాకాలంలో ఎట్లాంటి ప్రమాదాలు, నష్టాలు జరుగకుండా, గత 2022 సంవత్సరంలో జరిగిన వాటిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో గోదావరి నది పరివాహక ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ దిశగా అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాకాలంలో పారిశుధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం, రోగాలు ప్రబలకుండా మెడికల్‌క్యాంపులు నిర్వహించాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగు నీటి క్లోరినేషన్ నిర్వహించాలని తెలిపారు. చేరువులు, కుంటలు పొంగి పొరలే అవకాశం ఉన్నందున ప్రజల రావానాకు అంతరాయం కలుగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో జగిత్యాల, కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీఓలుపి.మధుసూదన్, ఎన్. ఆనంద్ కుమార్, ఎన్.శ్రీనివాస్, జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో టిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ సోషల్ వార్

**పది రోజులుగా రెండు పార్టీల మధ్య నడుస్తున్న రచ్చ... టిఆర్ఎస్ నేతలపై ఏసిపికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు.**

**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో గత పది రోజులుగా టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య సోషల్ మీడియా వేదికగా వార్ నడుస్తుంది. ఒకరిపై ఒకరు మీడియా సమావేశాలు నిర్వహిస్తూ హెచ్చరికలు జారీ చేసుకుంటూ నియోజకవర్గంలో రెండు పార్టీల కార్యకర్తలకు నాయకులకు మనశ్శాంతి లేకుండా సోషల్ మీడియా ద్వారా అనవసర పోస్టులుపెడుతూ నానా రాద్ధాంతము చేసుకుంటున్నారు. ముఖ్యంగా గత పదిరోజులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బీసీ బిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌పై హుజురాబాద్ టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి పొన్నం ప్రభాకర్ పై బూడిద అక్రమ రవాణా చేస్తున్నారంటూ చేసిన ఆరోపణలతో నియోజకవర్గంలో ఒక్కసారిగా రాజకీ య వేడి రాజుకుంది. దీనితో ఒకవైపు కాంగ్రెస్ నేతలు మరొ కవైపు టిఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు మీడియా సమావేశాలు ఏర్పాటు చేసుకుంటూ సోషల్ మీడియా వేదికగా కూడా ఆరోప ణలు ప్రత్యారోపణలు కూడా రెండు పార్టీల నాయకులు చేసుకో వడం జరిగింది. ఇలా ఉండగా శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ని కలిసి సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ నాయకులపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యల ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్‌బాబుపై కొంత మంది టిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా ద్వారా



అనవసరమైన ఆరోపణలు చేస్తూ వారిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏసీబీకి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీ నాయకులు పద్ధతి మార్చుకోకపోతే మేం కూడా రంగంలోకి దిగాల్సి వస్తుందని మా సహనాన్ని పరీక్షిస్తే నష్టపోయేది మీరే అనివారు అన్నారు. కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్ సొల్లు బాబు మేకల తిరుపతి కొలిపాక శంకర్ నేరేళ్ళ మహేందర్ గౌడ్ సందమల్ల బాబు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మిడిదొడ్డిరాజు యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ అసెంబ్లీఇం చార్జి చల్లూరి రాహుల్ మహిళా నాయకురాల్లు లంకదాసరి లావణ్య యేముల పుష్పలత ఆలేటి సుశీల పుల్ల రాధ యండి కరీమా లక్ష్మీ ఇంకా దుబాసి బాబు కుర్ర శ్రీనివాస్ గౌడ్ నర్సింగ్ సమ్మెట సంపత్ తాళ్ళపెల్లి రమేష్ బండారి సదానందం మోరె తిరుపతి గంటా కిరణ్ రెడ్డి గద్దం రాఘవేంద్ర కదారి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

**వెల్గటూర్,జూన్14(నినాదం న్యూస్):** కుమ్మరి పల్లి ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుకు తాత్కాలిక పద్ధతిన అవర్ బేస్డ్ అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆరు నుండి ఎనిమిదవ తరగతి వరకు సాంఘిక శాస్త్రం బోధించుటకు బిఈడి సాంఘిక శాస్త్రం మెతడాలజీ చేసిన వారు ఈ నెల 20వతేదీలోపు పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు.26న మధ్యాహ్నం 2 గంటలకు డెమో ద్వారా అర్హులను ఎంపిక చేస్తామని ప్రిన్సిపల్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీతతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## మంత్రి పొన్నంపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకొనేది లేదు

**మహమ్మద్ తాజోద్దీన్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్**



**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్):** హుజూరాబాద్ ఎంఎల్ఏ పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసత్యపు ఆరోపణలు చెయ్యడం తగదని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ ఖండించారు. మీడియాతో మాట్లాడుతూ ఫ్లాయాశ్ లారీలలో రోజుకీ 50లక్షలు ముదుతున్నాయి అని పచ్చి అభద్దలు ఆడుతున్నాడు. రోజు వెల్లె ఫ్లయష్ లారీలలో 50 లక్షల వ్యాపారం కూడా ఉండదు ఇది పూర్తిగా బదనాం చెయ్యాలనే ఉద్దేశంతో ఎంఎల్ఎ అబ్బధపు ప్రచారం చేయడం మంచిది కాదు ఖబర్దర్ కౌషిక్ మైనార్టీల ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరిస్తూనాను నీవు గతంలో ఎస్టీ మహిళ వద్ద ఎంఎల్ టికెట్ ఇపిస్త అని 3కొట్లు తీసుకున్నావ్ హుజురాబాద్ నియోజకవర్గంలో చాలా మంది దగ్గర కోర్టులో జాబ్స్ ఇప్పిస్తా అని లక్షల్లో డబ్బులు తీసుకున్నవు నువ్వ అవినీతి ఆరోపణలు చేసేది ఖబద్దార్ కౌషిక్ బుద్ధి మార్చుకో లేకపోతే జిల్లాలో తిరుగానీయ్యాం ఇంట్లో కెల్లీ కూడా తిరుగ కుండ చేస్తాం ఖబద్దార్ బిడ్డా అని తాజోద్దీన్ హెచ్చరించారు.

## ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ మండల అధ్యక్షులు



**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన బండి సంజయ్‌ను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పలు బీజేపీ మండలలా అధ్యక్షులు శుక్రవారం ఢిల్లీ లో కలిసారు. కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకే అందించి శాలువాలతో ఆయనకు సన్మానం చేసారు.అనంతరం మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. కరీంనగర్ కౌన్సిలర్‌గా రాజకీయ ప్రస్థానంప్రారభించి ప్రజల మద్దతుతో కరీంనగర్ ఎంపీగా గెలిచిన సంజయ్‌కు కేంద్ర మంత్రి స్థాయిని కల్పించిన బీజేపీకి ప్రజలు జేజేలు పలుకుతున్నారని వివిధ మండలాలకు సంబందించిన బీజేపీ అధ్యక్షులు పేర్కొన్నారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్,హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, సైదపూర్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి,మనకొండూర్ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఇల్లంధకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,చిగురుమామిడి మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, కమలాపూర్ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి,అక్కతి వాసు, ఎగ్గేటి హరీష్,శ్రవణ్, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

**జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్**



**జగిత్యాల,జూన్ 14(నినాదం న్యూస్):** రక్తదానం మరొకరికి ప్రాణదానం వంటిదని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా స్థానిక మోతేవాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ గత 20సంవత్సరాలుగా ప్రతిసంవత్సరం జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవంగా నిర్వహించడం జరుచున్నదని,వారిదానం కారణంగా, ప్రపంచవ్యాప్తంగా ఒందరో ప్రాణాల్ని కాపాడిన, రక్త దాతలకు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి ఈరోజు ఒక అద్భుతమైన సదవకాశం అని తెలిపారు. రక్త దానం ప్రాముఖ్యత, ఎవరెవరు రక్తదానం చేయవచ్చు, రక్తదానంలో అపోహలను నివృత్తి చేసి, భయాలను తొలగించి రక్తదా నాన్ని ప్రోత్సహిచడం నాణ్యమైన రక్త మార్పిడి సంబంధిత మెలకువలను నేర్పడం జరుగుచు న్నది, గతంలో కంటే చురుకుగా, స్వచ్ఛంధంగా యువత, ఎందరో కార్యకర్తలు రక్తదానానికి ముందుకురావడం చాలా ఆనందకరమైన విషయం అని తెలిపారు. దాతలు పత్యేకంగా ఒక వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేసి అత్యవసర సమయంలో అందుబాటులు వుండి, రక్త దానం ద్వారా, ప్రాణ దాతలుగా నిల్వడం జరుగుచున్నదని తెలిపారు. దాతలకు సన్మానం, సత్కారం వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వార వారినిని ప్రోత్సహించడం, సాటివారిని ప్రాణాపాయ స్థితినుండి కాపాడటం జీవితంలో ఒక మరువలేని అపూర్వమైన, అద్భుతమైన సన్నివేశమని తెలిపారు. అనంతరం విరూపాక్షి గార్డెన్ లో రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ వైద్యాధికారి ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సమియుద్దీన్, ప్రోగ్రాం ఆధికారులు, వైద్యాధికారులు, సహాయ మలేరియా అధికారి, సుపర్వైజర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత బంధు నిధుల మంజూరుపై ఎలాంటి సమాచారం లేదు

- **లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.**
- **ఉన్నత అధికారుల నుండి సమాచారం రాగానే తెలియజేస్తాము.**
- **రెండో విడత నిధుల కొరకు మధ్య వర్తులను సంప్రదించకండి.**
- **జమ్మికుంట ఎంపీడీవో భీమేష్.**



**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో అప్పటి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ హుజురాబాద్ కేంద్రంగా ప్రవేశపెట్టిన విషయం అందరికీ తెలిసిందే. ఆ సమయంలో దళిత బంధు నిధులు కొంతమందికి పూర్తిస్థాయిలో మంజూరు కాగా మరి కొంతమందికి రెండో విడత నిధులు మంజూరు కావలసి ఉందని ప్రస్తుతం రెండో విడత నిధుల మంజూరు పై అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని జమ్మికుంట ఎంపీడీవో భీమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మధ్యకాలంలో జమ్మికుంట లోని ఎంపీడీవో కార్యాలయానికి రెండో విడత నిధుల కొరకు చాలా మంది రావడం జరుగుతుందని అందులో కొంతమంది నిధులు మంజూరు అయ్యాయని ఎప్పుడు ఇస్తారు అని అడగడం జరుగుతుందని ఆయన అన్నారు. అయితే ఇప్పటివరకు ఉన్నత అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని రెండో విడత నిధులు ఎప్పుడు ఇస్తారో ఇప్పుడే చెప్పలేమని ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు రాలేదని ఆయన తెలియజేశారు. మండలంలోని దళిత బందు రెండో విడత రాని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే నేరుగా ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించి వివరంగా తెలుసుకోవాలి అని ఆయన సూచించారు. కొంతమంది రెండో విడత దళిత బంధు నిధులు మేము ఇప్పిస్తామంటూ పైరవీలు చేస్తూ లబ్ధిదారులను మోసం చేస్తున్నారని సమాచారం మా దృష్టికి వచ్చిందని ఎవరు కూడా మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని అధికారులు నిధులు మంజూరు చేసినప్పుడు మేమే మిమ్మల్ని సంప్రదించి మీ నిధులను మీకు అందిస్తామన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా వోడితల ప్రణవ్

**కాంగ్రెస్ నాయకుడి తండ్రి మృతికి సంతాపం తెలిపిన ప్రణవ్**



**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు హనుమాన్ ప్రసాద్ తండ్రి కుమారస్వామి శుక్రవారం మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ వొడితల ప్రణవ్. శుక్రవారం కుమారస్వామి మృతి చెందగా విషయం తెలుసుకున్న తను హుటాహుటిన అంబాల గ్రామానికి చేరుకొని కాంగ్రెస్ నాయకుడు హనుమాన్ ప్రసాద్ కు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి అతనికి ధైర్యాన్ని అందించారు. అనం తరం ప్రణవ్ మాట్లాడుతూ కుమారస్వామ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బండి సంజయ్‌కి కేంద్ర మంత్రి పదవి.. కార్యకర్తకు దక్కిన గౌరవం

**బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**



**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్):** బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఈరోజు న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్ లోని బండి సంజయ్ కుమార్‌ని కార్యాలయానికి వెళ్లిన ప్రవీణ్ కుమార్ ఆయనను శాలువాతో సత్కరించారు. క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఉన్నత పదవులు లభిస్తాయనడానికి బండి సంజయ్ కుమార్ నిదర్శనమన్నారు. ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేకపోయినప్పటికీ బండి సంజయ్ కుమార్ గారు సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి ఎనలేని సేవలందించారని గుర్తు చేసుకున్నారు. తమలాంటి కార్యకర్తలందరికీ బండి సంజయ్ కుమార్ స్ఫూర్తి అని పేర్కొన్నారు. బండి సంజయ్ కుమార్ కి పదవి దక్కడం సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవమన్నారు. బండి సంజయ్ స్ఫూర్తితో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి గ్రామగ్రామాన పార్టీని తిరుగులేని శక్తిగా రూపొందించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండాను ఎగరేయాలని కోరారు.

## మావోయిస్టు నక్సలైట్ దంపతుల లొంగుబాటు

**ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున వారి పేరున వున్నా రివార్డ్ అందజేసిన కమిషనర్**

**కరీంనగర్, జూన్ 14(నినాదం న్యూస్ ):** తెలంగాణ ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ పట్ల ఆకర్షితులై పార్టీ సిద్ధాంతా లతో విసిగిపోయిన మావోయిస్టుల నక్సలైట్ దంపతులు శుక్రవారం కరీంనగర్ పట్టణంలోని వరంగల్ పోలీస్ ఇంఛార్జి కమిషనర్, కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి ఎదుట లొంగిపో యారు. లొంగిపోయిన నక్సలైట్ ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున అందజేసిన సీపీ ఎదుట మావోయిస్టుల ఏరియా కమిటీ సభ్యులు తిక్క సుస్మిత, మడకం దూల లొంగిపోయారు. హనకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సుధాంపల్లి గ్రామానికి చెందిన సుష్మిత ఇంటర్మీడియట్ వరకు చదివి ఆమె తండ్రి తిక్క సుధాకర్ మావోయిస్టు సానుభూతిపరుడు కావడంతో 2016లో మావోయిస్టు గ్రూపులో చేరింది. ఛతీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ సమక్షంలో ఆమె మావోయిస్టుల గ్రూపులో చేరారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏసిపి పి తీర్మాల్, హాసనపర్తి ఇన్స్పెక్టర్ జె సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శికి తీవ్ర గాయాలు

- **కార్యదర్శిని పరామర్శించిన కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్**

**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ మండలం రాజపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో విలాసాగర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ మనోహర్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రతిరోజులాగా తన స్వగ్రామం మండలంలోని పెద్ద పాపయ్య పల్లి గ్రామం నుండి జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై మరో పంచాయతీ కార్యదర్శి మధుకర్ తో కలిసి వస్తుండగా రాజపల్లి గ్రామ శివారు వద్దకు రాగానే ఒక ఆటో ట్రాలీ మట్టి రోడ్డు నుండి ప్రధాన రహ దారి పైకి ఒకేసారి దూసుకొని వచ్చి వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొ ట్టడంతో వాహనంపై ఉన్న ఇద్దరు కార్యదర్శులు రోడ్డుపై పడి తీవ్ర గాయాల పాలయ్యారు. వెంటనే స్థానికులు అంబులెన్స్‌కు ఫోన్ చేసి హుజురాబాద్ ప్రభుత్వ హాస్పటల్‌కు



తరలించి ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం మెరుగైన చికిత్స కొరకు జమ్మికుం టలోని సప్తగిరి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తు తం సప్తగిరి హాస్పిటల్‌లో డాక్టర్ జి వంశీకృష్ణ వారికి వైద్య సేవ లు డాక్టర్ వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం కార్యదర్శి మనోహర్‌రెడ్డికి కంటే బొక్క విరిగిందని దానితోపాటు ముక్కు రంధ్రాల నుండి రక్తం కారుతూనే ఉందని 24 గంటల అబ్జర్వేషన్ తర్వాత పరిస్థితి తెలుస్తుందని ఆయన తెలిపారు.

**కార్యదర్శి పరామర్శించిన కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్.**

విలాసాగర్ పంచాయతీ కార్యదర్శి మనోహర్ రెడ్డికి రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయని తెలుసుకున్న కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ హుటాహుటిన సప్తగిరి హాస్పిటల్ కు వచ్చి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడిపి పంచాయతీ కార్యదర్శి గాయాల పాలు కావడానికి కారణమైన వాహన యజమాని పై కేసు నమోదు చేయిస్తామని అజాగ్రత్తగా వాహనం నడపడం వల్ల రెండు ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వారు త్వరగా కోలుకొని క్షేమంగా తిరిగి రావాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు ఆయన వెంట విలాసాగర్ మాజీ ఉపసర్పంచ్ సిరిసేటి అశోక్ కుమార్ ఉన్నారు.

## బండి సంజయ్‌కు జీడి మల్లేష్ శుభాకాంక్షలు



**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్‌ను ఢిల్లీలోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి కరీంనగర్ కార్పొరేషన్ లో కార్పొరేటర్ గా గెలిచి అనతి కాలంలోనే కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా రెండుసార్లు గెలిచి తన సత్తాను చాటిన గొప్ప నాయకుడు బండి సంజయ్ అని ఆయన అన్నారు. కేంద్ర అధిష్టానం ఆశీస్సులతో బిజెపి జిల్లా అధ్యక్షుడిగా తన సేవలను అందించి జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీ అభివృద్ధి కొరకు పని చేసిన బండి సంజయ్ సేవలను గుర్తించిన ప్రభుత్వం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో బండి సంజయ్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజలకే కాకుండా రాష్ట్ర దేశ స్థాయిలో తన సేవలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను మల్లేష్ తెలిపారు.

అవని



# ఆధునిక కవిత్వ మార్పులకు ఆద్యుడు శ్రీ శ్రీ

ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీరంగం శ్రీనివాస రావుగా లబ్ద ప్రతిష్టులైన శ్రీశ్రీ (ఏప్రిల్ 30, 1910 - జూన్ 15, 1983). విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వారిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులుగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షులుగా, సినిమా పాటల రచయితగా ఆయన సుప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది, నాస్తికులు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందారు. నేను సైతం ప్రపంచాగ్నికి సమిదనొక్కటి ఆహుతిచ్చానని గర్జించిన.. విప్లవ కవి.. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన మహాకవి.

## జూన్ 15 - మహాకవి శ్రీ శ్రీ వర్ధంతి

తెలుగు పాటకు కావ్య గౌరవం కల్పించిన మహాకవి. తెలుగు పాటకు తొలిసారి జాతీయ స్థాయిలో అవార్డు తెచ్చిన మహనీయుడు. శ్రీశ్రీ పుట్టిన దినం గురించి, ఫిబ్రవరి 1, 1910 న జన్మించానని ఆయన విశ్వసించినా, పరిశోధకులు కొందరు 1910 ఏప్రిల్ 15న జన్మించారని పేర్కొన్నా, విశాఖపట్నం పురపాలక సంఘం వారు ఖరారు చేసిన తేదీనే 1910 ఏప్రిల్ 30 అని విరసం వారు స్పష్టీకరించారు. శ్రీరంగం సూర్య నారాయణకు దత్తుడగుట వలన ఇతను ఇంటిపేరు శ్రీరంగంగా మారింది. ప్రాథమిక విద్యాభ్యాసం విశాఖపట్నంలో చేసారు. 1925లో ఎస్ ఎస్ ఎల్ సీ పుత్తీర్ణుడు అయినారు. అదే సంవత్సరం వెంకట రమణమ్మను పెళ్ళి చేసుకున్నారు. 1931 లో మద్రాసు విశ్వ విద్యాలయంలో బియ్యే (జంతుశాస్త్రము) పూర్తి చేసారు. 1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్‌స్ట్రేటరుగా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లో, మిలిటరీలో, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుండి 1940 వరకు ఆయన రాసిన మహా ప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను సంకలనం చేసి మహా ప్రస్థానం అనే పుస్తకంగా ప్రచురించారు. తెలుగు సాహిత్యపు దశనూ, దిశనూ మార్చిన పుస్తకం అది. 1947లో మద్రాసుకు తిరిగి వచ్చి అక్కడే స్థిరపడ్డారు. తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ మరిన్ని గొప్ప రచనలు చేసారు. ఎన్నో సినిమాలకు పాటలు, మాటలు రాసారు. 1949లో ఒక బాలికను దత్తత తీసుకున్నారు. 1956లో సరోజను రెండవ భార్యగా వివాహ మాడారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరపున శ్రీశ్రీ చురుగ్గా ప్రచారం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్లో ఒక ప్రచార సభలో, ఆయన ఆరోగ్యం దెబ్బతిని, కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో, శ్రీశ్రీ, వావిలాల గోపాలకృష్ణయ్యతో కలిసి, ఖమ్మంలో సమైక్య వాదాన్ని వినిపిస్తూ ప్రదర్శన నిర్వహించారు. శ్రీ శ్రీ ఎన్నో పురస్కారాలు పొందారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు తదితరాలు. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసారు. 1970లో ఆయన షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగానే అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. 18 వ ఏట 1928 లో "ప్రభవ" అనే కావ్య సంపుటిని ప్రచురించారు. 1950 లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగా ప్రచురితమైంది. మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, బాటసారి, భిక్షువర్షీయసి మొదలైన కవితల సంపుటి అది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఈ కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీని మహాకవి చేసింది. తరువాత మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలు రచించారు. 1952 లో ప్రారంభమైన ఆయన సినీ గేయ ప్రస్థానం 1982 వరకు నిరాటంకంగా కొనసాగింది. దాదాపు 50 చిత్రాల వరకు సినీ సాహిత్యాన్ని అందించారు. తెలుగు వారిని ఉర్రూతలూగించిన ఎన్నో గొప్ప సినిమా పాటలను అయన రచించారు. అల్లూరి సీతా రామరాజు సినిమాకు రాసిన "తెలుగు వీర లేవరా.." అనేది శ్రీశ్రీ రాసిన ఆణిముత్యాల్లో ఒకటి. రెండవ భార్య సరోజతో కలిసి సినిమాలకు మాటలు రాసారు. తెలుగులో ఆహుతి డబ్బింగ్ సినిమా మాటలు పాటలు రాశారు.బి.విఠలాచార్యతో పరిచయం కలిగిగాక, అయన కన్నడలో తీసిన కన్యాదానం అనే సినిమాను తెలుగులో కూడా నిర్మించదలచి శ్రీశ్రీని రచయితగా నియమించు కున్నారు. శ్రీ శ్రీ మైసూరులో వుండి ఒక్కరోజులో 12 పాటలు వ్రాశారు. ఇది ప్రపంచ చలనచిత్ర లోకంలో ఒక రికార్డు! మనసున మనసై (డాక్టర్ చక్రవర్తి) హాలో హాలో ఓ అమ్మాయి (ఇద్దరు మిత్రులు) నా హృదయంలో నిదురించే చెలి (ఆరాధన) తెలుగువీర లేవరా (అల్లూరి సీతారామరాజు) పాడవోయి భారతీయుడా (వెలుగు నీడలు) శ్రీ శ్రీ గీతాలలో కలికి తురాయిలు. ప్రాసకూ, శ్లేషకు శ్రీశ్రీ పెట్టింది పేరు. అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీశ్రీ మేటి. "వ్యక్తికి బహువచనం శక్తి" అనేది అతను సృజించిన మహత్తర వాక్యమే! తెలుగు సాహిత్యంలో సామాన్యుడి కష్టనష్టాల గురించీ, పేదసాదల జీవితాలని ప్రతిబింబించే కవిత్వాన్ని రాసిన మొదటి కవిగా ఆయన ఆంధ్రులందరికీ చిరస్మరణీయుడు. తెలుగు సాహిత్యంలో ఆయన చేపట్టని ప్రక్రియ లేదు. కదిలేదీ, కదిలించేదీ, పెనునిద్దర వదిలించేదీ, పరిపూర్ణపు బతుకిచ్చేదీ, కావాలోయి నవకవనానికి', అని ఎలుగెత్తి అభ్యుదయ కవిత్వపు నిజలక్షణాలన్నీ నిర్వచించాడు శ్రీ శ్రీ. కవిత్వాన్ని పాత పరిధులని దాటించి, కొత్త పరిధుల్లోకి దూకించాడు. గణబద్ధ ఛందస్సులకి స్వస్తి చెప్పి, అతి ప్రాచీనమయిన మాత్రాబద్ధ ఛందస్సులకి నూతన యవ్వనం ప్రసాదించాడు అనువదించినా, అనుసరించినా తనవైన శైలీ, గొంతూ ద్వారా శ్రీశ్రీ మహాకవిగా పరిణతి చెందాడు. అందుకు పాశ్చాత్య ఆధునిక రచయితల ప్రభావం ఎంతో దోహదం చేసింది. కమ్యూనిజం, సోషలిజం, సమానత్వం, సమసమాజ నిర్మాణం వంటివి శ్రీశ్రీ గారి ప్రధాన కవితా వస్తువులు. తెలుగే మన జాతీయ భాష కావాలనేది తన అభిమతం అన్నారు. ఇది భాషా దురభిమానంతో అంటున్న మాటకాదని, తెలుగు భారతదేశం అంతకీ జాతీయభాష కాగల అర్హత గలదని జె.బి.యస్.హాల్డేన్ అన్నారని, సంస్కృత పదాలను జీర్ణించుకున్న కారణంచేత, అటు ఉత్తరాదివారికీ, ద్రావిడ భాషా కుటుంబంలో ఒకటి కావడంవల్ల ఇటు దక్షిణాది వారికీ, తెలుగు నేర్చుకోవడం చాలా సులభమని హాల్డేన్ పండితుని వాదనతో శ్రీ శ్రీ ఏకీభవిస్తున్నా నన్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494

నినాదం మార్కెట్

## ఇండస్ టవర్స్'లో పూర్తి వాటా విక్రయంపై వొడాఫోన్ కసరత్తు..

vodafone indus TOWERS

ప్రముఖ టెలికం సంస్థ 'వొడాఫోన్' గ్రూపు కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇండియాలోని ఇండస్ టవర్స్‌లో తన 2.3 బిలియన్ డాలర్ల వాటాను విక్రయించాలని యోచిస్తున్నట్లు తెలిసింది. వచ్చేవారం స్టాక్ మార్కెట్ బ్లాక్ డీల్స్ ద్వారా ఇండస్ టవర్స్‌లో తన వాటా విక్రయానికి సిద్ధమైనట్లు తెలియవచ్చింది. భారీగా పెరిగిపోయిన రుణ భారాన్ని తగ్గించుకునే ప్రణాళికలను వొడాఫోన్ గ్రూప్ సిద్ధం చేసుకున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. మొబైల్ టవర్ ఆపరేటర్ 'ఇండస్ టవర్స్'లో వొడాఫోన్‌కు 21.5 శాతం వాటా ఉంది. తన వాటా విలువ 2.3 బిలియన్ డాలర్ల విలువ గల షేర్లన్నీ విక్రయిస్తామని బీఎస్ఈ స్టాక్ ఫైలింగ్ లో వొడాఫోన్ తెలిపింది. తన వాటా పూర్తిగా విక్రయించాలా.. తగ్గించుకోవాలా? అన్న విషయమై వొడాఫోన్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీనిపై వొడాఫోన్ ఇండియా గానీ, దాని మాతృసంస్థ 'వొడాఫోన్ గ్రూప్' గానీ స్పందించేందుకు ముందుకు రాలేదు. ఇండస్ టవర్స్ యాజమాన్యం స్పందించేందుకు నిరాకరించింది. ఇండియన్ స్టాక్ మార్కెట్లలో తన 'ఇండస్ టవర్స్' వాటాలను విక్రయించడానికి బ్యాంక్ ఆఫ్ అమెరికా, మోర్గాన్ స్టాన్‌లీ, బీఎన్పీ పారిబాస్‌లను వొడాఫోన్ గ్రూపు నిర్ణయించుకున్నట్లు సంస్థ వర్గాలు తెలిపాయి. ఈ విషయమై బ్యాంకు ఆఫ్ అమెరికా స్పందించేందుకు నిరాకరించాయి. మిగతా రెండు సంస్థలూ అందుబాటులోకి రాలేదు. తన రుణ భారాన్ని తగ్గించుకోవడానికి వొడాఫోన్.. 'ఇండస్ టవర్స్'లో తన 28 శాతం వాటాను విక్రయిస్తామని 2022లోనే ప్రకటించినా, తర్వాత కొద్ది వాటా మాత్రమే విక్రయించింది. ఇండస్ టవర్స్'లో తన వాటాల విక్రయానికి ఇతర టెలికం సంస్థలతో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదని వొడాఫోన్ గ్రూప్ వర్గాలు తెలిపాయి. 42.17 బిలియన్ డాలర్ల నికర రుణాల చెల్లింపునకు ఇండస్ టవర్స్'లో తన వాటాను విక్రయించాలని వొడాఫోన్ భావిస్తున్నది. ప్రపంచంలోకెల్లా అతి పెద్ద టెలికం టవర్ కంపెనీల్లో 'ఇండస్ టవర్స్' ఒకటి. ఇందులో భారత్‌లో రెండో అతిపెద్ద టెలికం కంపెనీ 'భారతీ ఎయిర్ టెల్' వాటాదారుగా ఉంది. టవర్ ఎక్విప్‌మెంట్ కోసం పవర్, స్పేస్, గ్రీన్ టెక్నాలజీతోపాటు ఇతర సర్వీసులు అందిస్తున్న ఇండస్ టవర్స్'కు 2.20 లక్షల టవర్లు ఉన్నాయి.

## 115 నెలల్లో డబ్బు రెట్టింపు.. పోస్టాఫీసులో 4 అద్భుతమైన పథకాలు




ప్రతి ఒక్కరూ తన వర్తమానం, భవిష్యత్తు రెండూ ఆర్థికంగా సురక్షితంగా ఉండాలని కోరుకుంటారు. అందుకే చాలా మంది డబ్బుపై మంచి వడ్డీని పొందే చోట డబ్బును పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు. డబ్బు కూడా సురక్షితంగా ఉంటుంది. అటువంటి వాటిలో పోస్ట్ ఆఫీస్ ఒకటి. ఇక్కడ మీరు పెట్టుబడిపై మంచి వడ్డీని పొందడమే కాకుండా డబ్బు కూడా ఇక్కడ పూర్తిగా సురక్షితం. పోస్టాఫీసు ప్రజలను ఆకర్షించే అనేక పథకాలు ఉన్నాయి. సేవింగ్ ఖాతా: ఈ ఖాతాను ఎవరైనా పెద్దలు ఒంటరిగా లేదా ఇద్దరు వ్యక్తులతో (జాయింట్, ఇద్దరు పెద్దలు మాత్రమే) తెరవవచ్చు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు మాత్రమే గార్డియన్‌లో ఖాతా తెరవాలి. సేవింగ్స్ ఖాతాపై ఏటా 4 శాతం వడ్డీ లభిస్తుంది. ఈ ఖాతాను తెరవడానికి, మొదటిసారి కనీసం రూ. 500 డిపాజిట్ చేయాలి. ఖాతా నుండి వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాల పాటు ఎటువంటి లావాదేవీ జరగకపోతే, ఖాతా సైలెంట్ మోడ్‌లోకి వెళుతుంది. దీన్ని మళ్లీ ఆపరేట్ చేయడానికి కేవైసీ ఇవ్వాలి. నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్ ఖాతా: ఇది పోస్టాఫీసు అటువంటి పథకం. దీనిలో ఒకటి నుండి ఐదు సంవత్సరాల పెట్టుబడిపై చాలా వడ్డీ ఇవ్వబడుతుంది. ఈ పథకంలో పెట్టుబడిపై ఒక సంవత్సరానికి 6.9 శాతం వడ్డీ ఇస్తారు. అయితే రెండు సంవత్సరాల పాటు డబ్బు పెట్టుబడిపై 7 శాతం వడ్డీ ఉంటుంది. ఐదేళ్లపాటు పెట్టుబడిపై వడ్డీ 7.5 శాతం. ఈ పథకంలో కనీస పెట్టుబడి పరిమితి రూ. 1000, ఈ పథకం నుండి 6 నెలల ముందు డబ్బును విత్‌డ్రా చేయలేరు. కిసాన్ వికాస్ పత్ర : కిసాన్ వికాస్ పత్ర అనేది పోస్ట్ ఆఫీస్ ప్రసిద్ధ పథకం. దీనిలో పెట్టుబడిపై డబ్బు నేరుగా రెట్టింపు అవుతుంది. ఈ ప్రయోజనాన్ని పొందడానికి పెట్టుబడిదారులు 9 సంవత్సరాల 7 నెలల పాటు డబ్బును పెట్టుబడి పెట్టాలి. దాని కంటే తక్కువ మిగిలిన పదవీకాలానికి మీరు 7.5 శాతం వార్షిక వడ్డీని పొందుతారు. ఈ పథకంలో కనీసం రూ.1000 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. నేషన్ సేవింగ్ సర్టిఫికేట్: మీరు ఈ స్కీమ్‌లో డబ్బు పెట్టుబడి పెడితే, మీకు ఏటా 7.7 శాతం వడ్డీ లభిస్తుంది. కానీ ఈ వడ్డీకి సంబంధించిన క్యాచ్ అందుతుంది. వడ్డీ రేటు మెచ్యూరిటీపై మాత్రమే అందుబాటులో ఉంటుంది. గరిష్ట డిపాజిట్‌పై పరిమితి లేనప్పటికీ ఇందులో కనీస పెట్టుబడి పరిమితి రూ. 1000.

## ఆల్ టైం గరిష్టానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు..!



భారత్ విదేశీ మారక ద్రవ్యం (ఫారెక్స్) నిల్వలు జీవిత కాల గరిష్టానికి చేరుకున్నాయి. ఈ నెల ఏడో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు 430 కోట్ల డాలర్లు వృద్ధి చెంది 655.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని శుక్రవారం ఆర్బీఐ ఓ ప్రకటనలో తెలిపింది. అంతకుముందు వారం 'మే 31'తో ముగిసిన వారానికి 4.8 బిలియన్ డాలర్లు పుంజుకుని 651.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏస్) రిజర్వు 3.77 బిలియన్ డాలర్లు వృద్ధి చెంది 576.3 బిలియన్ డాలర్లకు పెరిగాయి. బంగారం రిజర్వు నిల్వలు 481 మిలియన్ డాలర్లు పెరిగి 56.98 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ఎస్డీఆర్‌లు 43 మిలియన్ డాలర్లు పుంజుకుని 18.16 బిలియన్ డాలర్లకు చేరాయి. ఐఎంఎఫ్‌లో భారత్ ఫారెక్స్ రిజర్వు నిల్వలు 10 మిలియన్ డాలర్లు పెరిగి 4.33 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

# అమూల్ బాటలో మరో పాల కంపెనీ..




ద్రవ్యోల్బణం ప్రభావం ఇప్పుడు ఆహార పదార్థాలపై ఎక్కువగా కనిపిస్తోంది. పప్పులు, ఉప్పు అనే తేడా లేకుండా అన్ని రకాల వస్తువుల ధరలకు రెక్కలు వస్తున్నాయి. ఇప్పటికే అమూల్ కంపెనీ పాల ధరలు పెంచగా అదే బాటలో పరాగ్ మిల్క్ కూడా పయనిస్తోంది. తాజాగా పరాగ్ పాల ధరలను పెంచింది. దీంతో ఇక నుంచి ఒక లీటరు పరాగ్ పాలకు రూ.2 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ కంపెనీ కి చెందిన రెండు రకాల ప్యాక్‌ల ధరల్లో పెంపుదల చేసింది. దీంతో ఇక నుంచి మార్కెట్లలో పరాగ్ టోన్డ్ మిల్క్ రూ.54కి బదులు రూ.56లకు లభ్యం కానుంది. పరాగ్ గోల్డ్ ఒక లీటర్ ధర రూ.66 నుంచి రూ.68కి పెరిగింది.

లీటరుకు రెండు రూపాయలు పెంపు

పరాగ్ మార్కెట్‌లో లభ్యమయ్యే 1 లీటర్ పాల ప్యాక్‌ల ధరలను పెంచినట్లు పరాగ్ డెయిరీ జీఎం వికాస్ బలియన్ తెలిపారు. దీంతో పాటు అరలీటర్ ప్యాకెట్లపై కూడా ఒక రూపాయి పెంచారు. పరాగ్ గోల్డ్ హాఫ్ లీటర్ ధర రూ.33 నుంచి రూ.34కి పెరిగింది. అంతేకాదు హాఫ్ లీటర్ పరాగ్ స్టాండర్డ్ ధర ఇప్పుడు రూ.30కి బదులుగా రూ.31గా ఉంది. అలాగే అరలీటర్ టోన్డ్ మిల్క్ ధర రూ.27కి బదులుగా ఇక నుంచి రూ.28లకు కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

33 వేల లీటర్ల పాలు వినియోగం

జూన్ 2న అమూల్ సహా ఇతర పాల ఉత్పత్తి కంపెనీలు ధరలు పెంచినట్లు పరాగ్ డెయిరీ జనరల్ మేనేజర్ తెలిపారు. వేడి కారణంగా పాల ఉత్పత్తి కూడా తగ్గుతోంది. పరాగ్ కంపెనీ నుంచి ప్రతి రోజూ దాదాపు 33 వేల లీటర్ల పాలు సరఫరా అవుతోంది. రైతులు కూడా పాల పెంచడంతో.. తమ కంపెనీ కూడా పాల ధరను పెంచాల్సి వచ్చిందని వెల్లడించింది.

అమూల్ పాల ధరల్లో పెంపు

అమూల్ కొత్త ధరల ప్రకారం అమూల్ గోల్డ్ హాఫ్ లీటర్ ఇప్పుడు రూ.32 నుంచి రూ.33కి పెరిగింది. అమూల్ తాజా 500 ఎంఎల్ ప్యాకెట్ ధర రూ.26 నుంచి రూ.27కి పెరిగింది. అమూల్ శక్తి 500 ఎంఎల్ ప్యాకెట్ ధర రూ.29 నుంచి రూ.30కి పెరిగింది. అముల్ తాజా చిన్న ప్యాకెట్లు మినహా అన్ని అమూల్ పాల ధరలను లీటరుకు రూ.2 మేర పెంచారు. అమూల్ గోల్డ్ 500 %ఎంల్% ప్యాక్ ఇప్పుడు మార్కెట్ లో రూ. 33కి అందుబాటులో ఉంటుంది. అమూల్ శక్తి ప్యాక్ రూ.30కి, అమూల్ తాజా రూ.27కి అందుబాటులో ఉన్నాయి.

## ప్రారంభ నష్టాల నుంచి లాభాల్లోకి ఇండెక్స్‌లు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు శుక్రవారం ప్రారంభ నష్టాలను అధిగమించి లాభాలతో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 182 పాయింట్ల లబ్ధితో 76,993 పాయింట్లు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 67 పాయింట్లు పుంజుకుని 23,466 పాయింట్ల వద్ద స్థిర పడింది. ఎన్ఎస్ఈ-50 ఇండెక్స్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో 23,490.40 పాయింట్ల జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బీఎస్ఈలో మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్ భారీగా లబ్ధి పొందాయి. ఐటీ మినహా అన్ని రంగాల షేర్లు మెరుగు పడ్డాయి. ఆటో, టెలికం, రియాల్టీ, మెటల్, హెల్త్ కేర్ సూచీలు 0.5 నుంచి ఒక శాతం మధ్య పెరిగాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇంట్రాడే ట్రేడింగ్ లో 46,041.73 పాయింట్లు (ఒక శాతానికి పైగా), బీఎస్ఈ స్మాల్ క్యాప్ 51,259.06 పాయింట్లతో (ఒక శాతానికి పైగా) లాభాలతో ముగిశాయి. నిఫ్టీ ఆటో ఇండెక్స్ 1.3 శాతం, నిఫ్టీ రియాల్టీ 0.8 శాతం, నిఫ్టీ మెటల్ 0.7 శాతం లాభాలతో స్థిర పడ్డాయి. ఫారెక్స్ మార్కెట్ లో అమెరికా డాలర్ పై రూపాయి మారకం విలువ రూ.83.56 వద్ద ట్రేడవుతున్నది.

# కూలీల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 14 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రం బెల్లంపల్లి చౌరస్తాలో గురువారం గోడకూలిన దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు పరామర్శిం చారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మృతుల కుటుం బాలకు రావాల్సిన ఆర్థిక సహకారం అందేలాకృషిచేస్తానన్నారు. కార్మి కశాఖ నుంచి మృతుల కుటుంబా లకు రూ.2లక్షలనష్టపరి హారం మంజూరు చేయిస్తానని, ఘటనకు కారణ మైన భవన యజమానుల నుండి కూడా నష్టపరిహారం ఇప్పి స్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బాదితులకు ఎలాంటి అవసం మైన తనను సంప్రదించవచ్చని సూచిం చారు.అదేవిధంగా గోడ కూలిన ఘట నకు బాధ్యులైన భవన నిర్మాణ యజమా నులతో ఎమ్మెల్యే చర్చిం చారు.మృతుల కుటుంబాలకు నగ దు పరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే సూచించగా అందుకు భవననిర్మాణ యజమానులు సమ్మ తించారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## శ్రీరామోజు సాంబలక్ష్మికి శ్రీ మహానంది పురస్కారం

**అవార్డు గ్రహీత మంచిర్యాల వాసి**



**మంచిర్యాల్ టౌన్, జూన్ 14 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హమాలివాడకు చెందిన శ్రీరామోజు సాంబ లక్ష్మి మహానంది పురస్కార అవార్డును హైదరాబాదులోని రవీం ద్రభారతిలో బుధవారం అందజేశారు, మ్యారేజ్ బ్యూరోలో అత్య ధిక వివాహాలు జరిపించి ఎంతోంది నూతన జంటలను కలిపి నందుకు గానూ ఎంపిక చేశారు. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,శివతేజ ఆధ్వర్యంలో సాంబలక్ష్మికి అవార్డు అంద జేయడం జరిగింది. జిల్లాలోని పేద జంటలకు వివాహాలు జరిపించడంలో కృషిచేసిన సాంబలక్ష్మికి 2023-24 ఉత్తమ బ్యూరోగా ఎంపిక చేసి ఈ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఎంపీ ఆర్ కృష్ణయ్య బీసీ కమిషన్ చైర్మన్ వకుళభరణం కృష్ణమోహన్రావు బల్లి లక్ష్మణ్ గౌడ్, దైవాజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.


## సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని వినతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 14 (నినాదం న్యూస్)** మంచిర్యాల పట్టణంలో గల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమయపాలన పాటించని అధికారులు, సిబ్బం దిపై చర్యలు తీసుకొని,అలాంటి వారిని విధులలో నుండి తొల గించాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ అంజయ్య కు శుక్రవారం వినతిపత్రం అంద జేశారు.ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతు మంచి ర్యాల పట్టణంలోని జిల్లా బాలుర పాతశాల ఆవరణలోని మం డల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల11న మంగళ వారం నుండి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమయపాలన గాడి తప్పిందని,ఉదయం 10.30గంటలు అయి నప్పటికీ కార్యాలయం తెరుచుకోక వచ్చిన వారికి తాళమే దర్శనమిస్తుందని,విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న సమ యంలో వివిధ అవసరాల నిమిత్తం కార్యా లయానికి వచ్చే వారు మండల విద్యాధికారి కార్యాలయా నికి తాళం వేసి ఉండడాన్ని చూసి నిరాశతో వెనుదిరిగి వెళ్తున్నారని తెలిపారు.అయినప్పటికి సంబంధిత అధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు కార్యాల యానికి వస్తున్నారని ఆరోపించారు.సమయపాలన పాటించాల్సిన అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించకపోగా కార్యాల యానికి వారి ఇష్టం వచ్చినట్లు వస్తున్నారని, ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు,సిబ్బందిపై చర్యలు తీసుకొని విధు లలో నుండి తొలగించాలని జిల్లా విద్యాశాఖాధికారిని డిమాండ్ చేశారు.చర్యలు తీసుకోనియెడల దశలవారీగా ఆందోళన కార్య క్రమాలు చేపడతామని హెచ్చరించారు.వినతి పత్రం అందజేసిన వారిలో టివియువి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్, జెవిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ,టివిఎస్ జిల్లా అధ్యక్షులు రేగుంట క్రాంతి కుమార్,విజెఎస్ జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్,ఎన్ఎస్సి జిల్లా అధ్యక్షులు పురెడ్ల నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా హయ్యేస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు

**మంథని, జూన్ 14( నినాదం న్యూస్):** ప్రపంచ రక్త దాతల దినోత్స వం సందర్భంగా శు క్రవారం హైదారాబాద్లోని రాజ్భవన్లో గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జరిగే అవార్డుల ప్రదానోత్స వంలో భాగంగా పెద్దపల్లి జిల్లా నుండి మంథని బోయిన్ పేట్కు చెందిన పోతరవేని క్రాంతి కుమార్కు 48 సార్లు రక్తదానం 6సార్లు ప్లేట్ లెట్స్ దానం చేసినం దుకు హయ్యేస్ట్ బ్లడ్ డోనర్ అవార్డు ను అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ తనకు అవార్డు పొందడానికి ప్రోత్సహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ వైస్ చైర్మన్ తూమ్ రవీందర్ పటేల్ ఎం.సి మెంబర్ మేడగొని వెంకటేష్కు ధన్యవాదాలు తెలియజేశారు.



# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**సిర్పూర్, జూన్ 14(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం 100 మంది లబ్ధిదారులకు సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్బాబు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఐదు సంవత్సరాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ ఫైల్లు తన వద్ద పెండింగ్ లో ఉండవని, వెను వెంటనే సంతకాలు చేసి ఎమ్మార్వోలకు పంపుతామని, తనకు ఆ పార్టీ ఈపార్టీ అనేతేడా లేకుండా ప్రతిఒక్కరికీ పని చేసి పెడతా నన్నారు. అలాగే మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా తీసుకువస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విశ్వనాథ్, ఎంపీటీసీ సభ్యుడు మోతిరాం, ఇన్చార్జి తహసిల్దార్ రవీందర్ నాయక్, ఎంపీడీవో నసురుల్లా ఖాన్, ఖాన్ భాజపా నాయకులు రాజేందర్ గౌడ్, ధోని శ్రీశైలం, భీమన్న, వాను పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

## స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్14( నినాదం):** అగ్ని ప్రమాదాలు నివారించేందుకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు.పెద్దపల్లి పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో శుక్రవారం వైద్య సిబ్బందికి అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి యజమానులకు హాస్పటల్లో కొరతగా ఉన్న అగ్నిమాపక సాధనాలను సాధనాలను సమకూర్చుకోవాలనివలసిం దిగా ఆదేశించారు. ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ సేఫ్టీ సిస్టమ్, ఎమర్జెన్సీ డోర్ కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రులలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను రక్షించే విధానం వైద్య సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస్, పి.నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదాలు పూర్తిగా నివారించడమే లక్ష్యం

**సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శన్**

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్14( నినాదం):** పెద్దపల్లి సర్కిల్ పరిధిలో జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టామని పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇళ్లలో నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం, రైతులు స్విచ్ బోర్డు మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటిం చక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతు న్నాయని అన్నారు. ఆపరేషన్, మెయింటెనెన్స్ ఉద్యోగులు భద్రత పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తూ వారికి భద్రత పరికరాలు అందజేస్తున్నా మని అన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి, క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉద్యోగులందరూ తగిన జాగ్రత్తలు పాటిం చాలని, సెక్షన్ ఇంఛార్జి ప్రతిరోజూ 15 నిమిషాలు పనికి ముం దు భద్రతా చర్యల గురించి సిబ్బందితో చర్చించాలని అన్నారు.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం





**కాగజ్నగర్,జూన్ 14 (నినాదం న్యూస్):** కొమరంభీం జిల్లా కాగజ్నగర్ పట్టణం లోని జీవన్ ధాన్ ఛారిటబుల్ ట్రస్ట్ అద్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్కె రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు .రక్తదానం చేసిన వారికి ఈసందర్భంగా ఘనంగా సన్మానించారు.సంవత్సర బీమా పాలసీ చేశారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు ఈర్ల సునీల్ కుమార్, వి సాయి(దగడ్ సాయి), పుల్ల శ్రీకాంత్, ఎంపీపీ సత్యం, ల్యాబ్ టెక్నీషియన్ రఘు, శివ పాల్గొన్నారు.

**31వ సారి రక్తదానం చేసిన యువకుడు**


కాగజ్నగర్ పట్టణంలోని జీవన్ ధారా బ్లడ్ క్యాంపులో శుక్రబారం రక్తదాతల దినోత్సవం సందర్భంగా రకదతదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కాగజ్నగర్ మండలం భట్టుపల్లి గ్రామా నికి చెందిన రాధాకృష్ణ 31వసారి రక్త దానం చేసి అందరికీ ఆదర్శంగా నిలి చారు. శిబిరంలో పాల్గొని జీవనధార బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేసారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలని, తాను ఇప్పటి వరకు 31 సార్లు రక్తదానం చేశానని రాధాకృష్ణ తెలిపారు.


# ప్రత్యేక శిబిరాల్లో 32 మంది రక్తదానం

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 14( నినాదం):** ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో మూడు చోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు డీఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ తెలి పారు. ఈ సందర్భంగా 32 మంది రక్తదానం చేశారని తెలి పారు. ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం సింగరేణి ఆసుపత్రిలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ఒకరు రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని, ఇది ప్రాణ దానంతో సమానమన్నారు.అందుకే యువకులు, విద్యార్థులు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ప్రోగ్రామ్ అధికారి (ఎన్.టి.ఇ.పి.), డాక్టర్ కె. వి. సుధాకర్ రెడ్డి, రెడ్ క్రాస్ సోసైటి తరుపున వీరగోని శ్రీనివాస్, డి.వి.వి.ఎస్.మూర్తి , జనరల్ ఆసుపత్రి- రామగుండం నందు ఐ.ఆర్.ఎస్. ప్రతినిధి వల్లు అంజన్ కుమార్, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి సంపత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



**కాగజ్ నగర్ జూన్ 14 (నినాదం న్యూస్ ):** కొమురంభీం జిల్లా కాగజ్నగర్ సిర్పూర్ పేపర్ మిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వయం ఉపాధి ఉచిత కంప్యూటర్స్ కుట్టు శిక్షణను సద్వినియో గం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎస్పిఎం ప్రతినిధులు కోరారు.శుక్రవారంసిర్పూర్ పేపర్మిల్లు స్పర్శ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్టిఫికెట్ ప్రదానోత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాజెక్టు రూరల్ డైరెక్టర్ సురేందర్ మౌర్య వైస్ ప్రెసిడెంట్ AK మిశ్రా జనరల్ మ్యానేజర్ MS గిరి పాల్గొన్నారు సురేందర్ మౌర్య మాట్లా డుతూ సిర్పూర్ పేపర్మిల్లు యజమా నులుకు ముందుగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

250మందికి కుట్టు మిషను, కంప్యూటర్ నైపుణ్యం శిక్షణ ఇవ్వడం చాలాసంతో షంగా ఉంది. శిక్షణ పొందిన స్త్రీలకు శ్రీనిథ నుండి 3 లక్షల ఋణసదుపాయం ఇవ్వగలం ప్రభుత్వ హాస్టల్ , పాఠశాల లకు చెందిన స్కూలు పిల్లల యూనిఫాం శిక్షణ పొం దిన స్త్రీలకు ఇవ్వడానికి నావంతు కృషి చేస్తానన్నాడు. మిశ్రా, గిరి మాట్లాడుతూ ఇంతా మంది రావడం చాలా సంతోషంగా ఉందిశిక్షణ రానున్నరోజుల్లో వివిధ రంగాల్లో మరింత విస్తరింప చేయాలని ఉంది అని అన్నారు శిక్షణ పొందిన అందరికీ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పేపర్ మిల్లు ప్రతినిధులు గిరీష్ రాయ్. ఠాగూర్, రమేష్రావు, నాగరాజు, రాణి బివాల్ తుమ్మ రమేష్, నాగేశ్వర రావు శశి కాంత్ బోర్డడే మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విలీనం అపాయింట్మెంట్ డే ను ప్రకటించాలి



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని ఆర్టీసీ ప్రాంగణంలో శుక్రవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసీ) ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా ఆసిఫాబాద్ డిపోలో డిపో అధ్యక్షుడు అశోక్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, ఆర్టీసీ డిపో కార్యదర్శి దివాకర్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, అపాయింట్మెం ట్ డేను ప్రకటించాలని యూనియన్లను పునరుద్ధించాలని, పెండింగ్లో ఉన్న డిఏ,పిఆర్సిని అమలు చేయాలని,2013 బాండ్ల డబ్బులు ఇవ్వాలని, సీ.సీఎస్ డబ్బులు ఇవ్వాలని, రిటైర్మెంట్ అయిన వారికి బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలని హైర్ బస్ డ్రైవర్లను కనీస వేతనం ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## డిగ్రీ కళాశాలలో ఉచిత బ్యుటీషియన్ సర్టిఫికేట్ కోర్సు




**కాగజ్నగర్, జూన్ 14 (నినాదం న్యూస్):** కొమరంభీం జిల్లా కాగజ్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్య క్రమంలో భాగంగా ఉచిత బ్యూటీషియన్ శిక్షణను శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మీనరసింహం మాట్లాడుతూ నైపుణ్య శిక్షణ కింద ఇచ్చే ఈ ఉచిత బ్యూటీషియన్ శిక్షణా కోర్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగప డుతుందని, ఈ శిక్షణ వల్ల విద్యార్థులకు ఎంతో లాభం చేకూరుతుందని పేర్కొన్నారు.45 రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణలో పలు అంశాలు బోధించనున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త బి శారద మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశా లలోని విద్యార్థులకు నిర్వహిస్తున్న ఉచిత బ్యూటీషియన్ శిక్షణను విద్యార్థులు వినియోగించుకో వాలని కోరారు. నేటి సమాజంలో ఇలాంటి నైపుణ్య శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఆత్మవిశ్వాసం తోపాటు భవిష్యత్తులో వారి కాళ్ల పైన వారు నిలబడే దిశగా ఈ కోర్సు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ రాణి, శిక్షణ నిపుణురాలు రవళి, కళాశాల అధ్యాపకురాలు ఈ శారద, ఆర్ కృష్ణవేణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళలకు బక్రీద్ తోఫాల పంపిణీ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 14 (నినాదం న్యూస్):** మంచి ర్యాల నియోజకవర్గం ప్రజలకు తన తండ్రి కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్టు ద్వారా గత10సంవత్సరా లుగా సేవా కార్యక్రమాలు కొన సాగుతున్నా యని,ఇచ్చిన మాటకు అనుగు ణంగా సేవలు అందిస్తానని మంచి ర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు అన్నారు.శుక్రవారం తన నివాసం వద్ద పలువురు ముస్లీం మహిళలకు బక్రీద్ తోఫాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లా డుతు అసెంబ్లీ ఎన్నికల కోడ్ వలన రంజాన్ తోఫాలు ఇవ్వలేకపోయానని తెలిపారు.ఎన్నికల్లో గెలిచిన తర్వాత సేవా కార్యక్రమాలు నిలిచిపోతాయనే అనవసరమైన అపోహలకు తావు లేదని అన్నారు. ట్రస్టు ద్వారా పదేళ్లు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానన్న హామీ ఖచ్చితంగా అమలు చేస్తానని భరోసా ఇచ్చారు.ఎన్నికల్లో ఓడిపోయినా తాగునీరు,చలివేంద్రాలు,తాగునీరు సరఫరా, బతుకమ్మ పండు గకు మహిళలకు చీరలు,రంజాన్,బక్రీదు పర్వదినాలకు తోఫాలు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు.అదేవిధంగా కరోన సమయంలో మాత్రమే సేవలలో అంతరాయం ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో తనని గెలిపిస్తే తాగునీరు సరఫరాలో అసౌకర్యం లేకుండా చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని తెలిపారు.సంక్రాంతి నుండి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందిస్తున్నా నని,మరికొన్ని వాడల్లో సాంకేతిక సమస్యలు ఉన్నందున నీటి సరఫరాలో కొంత అసౌకర్యం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గడ్డం వినోద్కు మంత్రి పదవి ఇవ్వాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 14 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ రాము నాయక్ శుక్రవారం రిజిస్టర్ పోస్టు ద్వారా వినతి పత్రం పంపించారు.2004 సంవత్సరంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి క్యాబినెట్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికమంత్రిగా గడ్డం వినోద్ రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు.దివంగత మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి బాటలో నడుస్తు ప్రజాసేవకే అంక తమై వినోద్ మాజీ మంత్రిగా,బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేస్తు కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గంలో బలోపేతం చేసి పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికల్లో ఘననియమైన మెజార్టీ తీసు కువచ్చి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని తెలిపారు.ఆయన అకుంటిత దీక్షతో కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి అభివృద్ధికి కృషి చేస్తు,ప్రజలకు చేస్తున్న సేవలను పరిగణలోకి తీసు కొని,రాష్ట్ర ప్రజలకు కూడా సేవ చేసేందుకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. వినతి పత్రం పంపిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ అప్సర్,కొక్కెర చంద్రశేఖర్,నీలి కృష్ణ,కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు ఎలిగేటి శ్రీనివాస్,మంగమూర్తి, సముద్రాల మురళి,నెల్లి రమేష్,శంకర్ సింగ్,యూనిస్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన శ్రీను బాబు




**మంథని టౌన్, జూన్ 14 (నినాదం న్యూస్):** మంథని మునిసిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల మైదానం లో మంథని ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు.వారు మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఒత్తిడిని తగ్గించే అవకా శం ఉందని, అందరూ సాధ్యమైనంత వరకు ఏ క్రీడలో అయిన రోజులో కొంత సమయం కేటాయిస్తే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని తెలిపారు. యువకులు క్రీడా రంగంలో కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే అవకాశం ఉం దని అలాగే యువతి యువకులు చెడు అలవా ట్లకు దూరంగా ఉండి క్రీడా రంగంలో ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం క్రీడాకారులకు టిషర్ట్స్ లను అందజేశారు. కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోట్టికర్ కిషన్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పెంటరి రాజు, పెరుగు రవితేజ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రావి నారాయణ రెడ్డి నగర్‌లో మిగిలిపోయిన రోడ్లు పూర్తి చేయాలి

### ఎస్ ఈ చిన్నారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, జూన్ 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ రావి నరాయణరెడ్డి నగర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంతంలో మిగిలిపోయిన రోడ్లను పూర్తిచేయాలని జోనల్ కార్యాలయంలో బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఎస్ ఈ చిన్నారెడ్డిని కలిసి వివరాలు తెలిపి వినతి పత్రం అందజేశారు. వర్షాకాలం ప్రారంభమైన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎస్ఈకి వివరించారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ పాల్గొన్నారు.

## సర్వేనెంబర్ 368లో గల
# ఆ స్థలం ప్రభుత్వానిదే

- ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురికాకుండా కాపాడిన కౌన్సిలర్
- తహసిల్దార్ నివేదికతో బయటపడ్డ భూ భాగోతం
- భూ కబ్జా దారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు
- ప్రభుత్వ స్థలాన్ని కాపాడడం నా బాధ్యత కౌన్సిలర్ బొంగోని వీరన్న



**జమ్మికుంట, జూన్ 14 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామంలో గల సర్వేనెంబర్ 368 లో సుమారు 33 గుంటల ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారుల నుండి కాపాడిన ఒకటవ వార్డు కౌన్సిలర్ బొంగోని వీరన్న. వివరాల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామంలో సర్వేనెంబర్ 368లో గల 33 గుంటల శిఖం కుంట భూమిని ధర్మారం గ్రామా నికి చెందిన గొడుగు సారయ్య అనే వ్యక్తి ఆ స్థలం నాదే అంటూ దానిని టిప్పర్ల తో మొరం పోసి చదును చేయగా ఆ స్థలం ప్రభుత్వానికి చెందినది అంటూ ఒకటవ వార్డు కౌన్సిలర్ బొంగోని వీరన్న గత నెల 28వ తేదీన జమ్మికుంట తహసిల్దార్ కు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గత నెల 25వ తేదీన గొడుగు సారయ్య ఆ భూమిలో చదును చేస్తున్న విషయం తెలుసుకున్న కౌన్సిలర్ వీరన్న స్థానిక తహసిల్దార్‌కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన తహసిల్దార్ స్థలం చోటుకి అధికారులను పంపించి సర్వే చేయించగా ఆ స్థలం ప్రభుత్వ స్థలంగా తేలడంతో ఆమె ఆ స్థలంపై కలెక్టర్ కు నివేదిక పంపించినట్లు వీరన్న తెలిపారు. సర్వే నెంబర్ 368లో 1965 సంవత్సరంలో ఆ స్థలం నుండి జమ్మికుంట వావిలాల ప్రధాన రహదారి నిర్మించడంతో కుంట రెండు భాగాలుగా విడిపోయిందని దానితో ఆ భూమి ప్రస్తుతం అత్యధిక డిమాండ్ ఉండడంతో కొంతమంది ఆ స్థలం మాదే అంటూ దానికి మేము భూమి పన్ను కడుతున్నామని మా ఆధ్వ ర్యంలో భూమి ఉందని ఈ భూమి మాకే సొంత మని దీని లోకి ఎవరు వచ్చినా సహించేది లేదు అంటూ ఆక్రమణ దారు డు ఎవరు వచ్చినా సమా ధానం అదే చెప్పడంతో చివరకు అధికారులకు ఫిర్యాదు చేయగా అధికారుల విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదే అని తేలడం జరిగిందని ఆయన తెలిపారు. తహ సిల్దార్ ఆ స్థలం వద్దకు సర్వేయర్ పంచాయతీరాజ్ శాఖ ఏఈ స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ అందరూ కలిసి మోకా మీద సర్వే చేసి ఆ స్థలం ప్రభుత్వ స్థలమే అని తహసిల్దార్ కు నివేదిక ఇచ్చినట్లు ఆయన తెలిపారు. నివేదిక ప్రకారం ఆ స్థలం ఇకపై ప్రభుత్వ స్థలం అని తాహసిల్దార్ కలెక్టర్‌కు నివేదిక పంపిందని ఇకపై ఈ భూమిపై ఎవరికి హక్కు లేదని వీరన్న తెలిపారు. ఈ స్థలాన్ని ఆక్రమించి కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు వీరన్న తెలిపారు.

**నిజం మాట్లాడితే నాపై నిందలా....** ఈ స్థలం ప్రభుత్వానిదే అని మొదటి నుండి చెబుతున్న నాపై కావాలని కొంత మంది బురద చల్లే ప్రయత్నం చేశారని డబ్బులకు ఆశపడి తాను ఆరోపణలు చేస్తున్నానని నన్ను బదనాం చేసే ప్రయత్నం చేసినప్పటికీ చివరికి న్యాయమే గెలిచిందని ఆయన అన్నారు. ఇకపై నాపై ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరంగా వారిపై కేసులు నమోదు చేస్తానని ఆయన అన్నారు.



# మణుగూరులో దారుణం

### మైనర్ బాలికపై యువకుడు అత్యాచారం - నిందితుడు పై ఫోక్స్ చట్టం కేసు నమోదు రిమాండ్‌కి తరలింపు డీఎస్పీ రవీంద్రారెడ్డి

**మణుగూరు జూన్ 14(నినాదం న్యూస్) :** మణుగూరులో దారుణం జరిగిపోయింది శుక్రవారం ఉదయం వాగు మల్లారం గ్రామంలో ఇంటి ముందు ఆడుకుంటున్న 9 ఏళ్ల మైనర్ బాలిక ను నోరు మూసి ఎత్తుకెళ్లి డాబా పైన అత్యాచారం చేసిన సంఘటన శుక్రవారం మణుగూరులో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి అందించిన వివరాలు ప్రకారం పినపాక మండలం జానంపేట గ్రామంలో ఉన్న వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్ బేసిస్ పై పనిచేస్తున్న గాడిద శ్రీనివాస్ అనే వ్యక్తి మణుగూరులో వాగుమల్లారంలో నివాసం ఉంటూ నిత్యం వెళ్లి వస్తు డ్యూటీ చేస్తూ ఉండేవాడని తెలిపారు. ఈరోజు ఉదయం ఆయన ఇంటి ఎదురుగా ఉన్న తొమ్మిది సంవత్సరాలు మైనర్ బాలిక పై కన్నేశాడు ఆటలాడుకుంటున్న మైనర్ బాలికను నోరు మూసి బలవంతంగా డాబా పైకి తీసుకువెళ్లి అత్యాచారం చేసి ఆ తర్వాత వదిలేయడం జరిగిందని డిఎస్పి రవీంద్రారెడ్డి తెలిపారు. అత్యాచారానికి గురైన ఆ మైనర్ బాలిక ఏడ్చుకుంటూ తన ఇంటికి వెళ్లే తన అన్నతో విషయం చెప్పగా ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పటంతో తల్లిదండ్రులు స్పందించారు. వెంటనే అతనిని పట్టుకునే ప్రయత్నం చేయగా బైక్ మీద పరారయి వెళుతుండగా పోలీసులే అరెస్టు పోలీస్ స్టేషన్ తీసుకురావడం జరిగిందని తెలిపారు.



తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు డిఎస్పి రవీంద్రారెడ్డి తెలిపారు.

# బోగస్ ఆస్థిపత్రాలతో బురిడీ

### 32 మంది నుంచి రూ 2.80 కోట్లు కొల్లగొట్టిన రవీంధ్రనాథ్ సింగు - మహిళల సొత్తుతో ఉడాయించిన కేటుగాడు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 14(నినాదం న్యూస్):** బోగస్ ఆస్తిపత్రాలు కుదవబెట్టి రూ కోట్ల 18 లక్షలు భారీ మొత్తం కొల్లగొట్టి మహిళల బతుకుల్ని రోడ్డుపాలు చేసి పరారైన మోసగాడు క్షత్రియ రవీంధ్రనాథ్ సింగునువెదికి తమకు న్యాయంచేయించాలని బాధితమహిళలు శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గోడు వినిపించారు. స్థానిక శాంతినగర్, మిషన్ హాస్పటల్ రోడ్, పోలీస్ లైన్ పరిసర ప్రాంతాలకు చెందిన 32 మంది పేద, మధ్యతరగతి మహిళలనుంచి డబ్బు కాజేసిన మోసగాడి గురించి మహిళలు వివరించారు.. అసహాయ వృద్ధురాళ్ళు, ఒంటరి, అమాయక మహిళలలే లక్ష్యంగా అమ్మా, అక్కా, చెల్లి అని సంబోదిస్తూ వడ్డీ ఆశచూపి భారీమొత్తంలో డబ్బుకాజేసే కేటుగాడిగురించి ప్రజలకు తెలియజేయటం తోపాటు తమలా ఇతరమహిళలు మోసగాడి ఎరకు చిక్కకుండా జాగ్రత్త పరచాలన్న ఉదేశ్యంతో మీడియా ముందుకు వచ్చామన్నారు. కనకపుడి లక్ష్మి, ఆళ్ళనాగేంద్రమ్మ, ఎగ్గనంపద్మ, కొనకండ్ల ఉషారాణి, కొనకండ్ల పద్మ, తదితర పలువురు మహిళలు తమను మోసపోయిన కన్నీటి గాధలను ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరించారు..కనకపుడి లక్ష్మి అనే వృద్ధురాలు మాట్లాడుతూ రవీంధ్రనాథ్ సింగు తన డబ్బు తీసుకొని ఉడాయించటం వల్ల దిక్కులేని స్థితికి గురయ్యానని విలపించింది. రవీంధ్రనాథ్ సింగు మధ్యవర్తిగా ఉండి తనకు రెండుగదుల ఇల్లుకొనిస్తానని నమ్మించి రూ14 లక్షల రూపాయలు తీసుకోవటం తోపాటు వడ్డీ చెల్లిస్తానని తననుంచి మరో పాతిక లక్షలు కాజేశాడని చెప్పింది.ఇల్లు రిజిస్ట్రేషన్ చేయిస్తు న్నాను అని నమ్మిస్తే రూ. 5.80 లక్షలను తన బ్యాంకుఖాతా ద్వారా రవీంధ్రనాథ్ సింగుఖాతాకు చెల్లించానని మిగతాడబ్బును నగదు రూపంలో అతని చేతికి ఇచ్చానని వాపోయింది.నాలుగో తరగతి చిరుద్యోగినిగా రిటైర్డ్ అయ్యానని తన రిటర్మెంట్ డబ్బుపై కన్నేసిన రవీంధ్రనాథ్ సింగు పథకం ప్రకారం కాజేశాడని వాపోయింది. అతను కుదవబెట్టిన ఆస్తి పత్రాలను తనిఖీ చేయిస్తే అవి ఎందుకూ పనికిరాని బోగస్ పత్రాలుగా తేలాయన్నారు.. మిగతా మహిళలు మాట్లాడుతూ తాము రవీంధ్రనాథ్ సింగు మాయమాటల మోసానికి తాము ఎలా బలయ్యింది క్షుణ్ణంగా వివరించారు..తమను మోసం చేసి భారీమొత్తంతో పత్తాలేకుండ పోయిన కేటుగాడు క్షత్రియ రవీంధ్రనాథ్ సింగ్ ను పట్టుకొని తమకు న్యాయం చేయించాలని బాధిత మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. తమను మోసగించిన విషయమై పోలీసులకు పిర్యాదు చేశామని తమకు జరిగిన అన్యాయం పట్ల పోలీసులు సానుకూలంగా స్పందించి కేసునమోదు చేసినా కేటుగాడిని వెదికి తాము మొసపోయినడబ్బు ఇప్పించటంలో తీవ్రజాప్యం జరుగుతోందన్నారు. మోసం చేసిన వ్యక్తి ని కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కొత్తదనం లేని కథ..కథనంలో బోర్

### కాపీ సినిమాలో హరోం హర మూవీ

సుబ్రహ్మణ్యం (సుధీర్ బాబు) ఒక పోలీటెక్నిక్ కాలేజ్ లో ల్యాబ్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఉంటాడు. కుప్పం పూర్లో తమ్మిరెడ్డి (లక్కీ లక్ష్మణ్), అతని సోదరుడు (రవి కాలే), ఇంకా శరత్ (అర్జున్ గౌడ) తమ బలగంతో ప్రజల భూములు కాజేసి, తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వుంటారు. అడ్డువచ్చిన వాళ్ళని నరుకుతూ తమకి ఎదురులేదు అనే విధంగా వుంటారు. ఒకరోజు తమ్మిరెడ్డి మనుషులు ఒక యువకుడిని వెంటాడుతూ చంపడానికి ప్రయత్నం చేస్తూ ఉంటే సుబ్రహ్మణ్యం అడ్డుపడతాడు, తన వుద్యోగం పోగొట్టుకుంటాడు. అదే కాలేజ్ లో పని చేస్తున్న టీచర్ (మాళవిక శర్మ) తో ప్రేమలో ఉంటాడు సుబ్రహ్మణ్యం. తన తండ్రి చేసిన అప్పులు తీర్చటం కోసం డబ్బులు గడించాలని, సస్పెండ్ అయిన పోలీసు కానిస్టేబుల్ పళని (సునీల్) తో చేతులు కలిపి ఖాళీగా వున్న ఒక సినిమా థియేటర్ లో గన్స్ తయారు చేసి అవి దొంగచాటుగా అమ్మడం మొదలుపెడతాడు. తన తండ్రిని తమ్మిరెడ్డి మనుషులు కట్టి తీసుకువచ్చి చంపటానికి ప్రయత్నం చేస్తుంటే, సుబ్రహ్మణ్యం వాళ్ళని అడ్డుకుంటాడు, తండ్రిని కాపాడుకుంటాడు. సుబ్రహ్మణ్యం పేరు కుప్పంలో మారుమోగుతోంది, ప్రజలు అతన్ని దేవుడిగా చూస్తూ వుంటారు. రెడ్డి మనుషులు ఎందుకు తన తండ్రిని చంపాలని అనుకుంటారు? దొంగతనంగా గన్స్ ఎక్కడ నుండి తయారవుతున్నాయో తెలుసుకోవడానికి వచ్చిన స్పెషల్ పోలీసు ఆఫీసరు (అక్షర గౌడ) ఏమి కనుక్కుంది రెడ్డి సోదరులకు, సుధీర్ బాబు కి మధ్య యుద్ధం ఎలా, ఎప్పుడు మొదలయిందనేదే 'హరోం హర' సినిమా స్టోరీ. దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో వచ్చిన ఈ 'హరోం హర' అల్లు అర్జున్ నటించిన 'పుష్ప' సినిమాకి దగ్గరగా ఉంటుంది. అందులో గంధంచెక్కల దొంగతనంగా అమ్ముతూ, డబ్బులు గడిస్తూ పుష్ప పెద్దవాడైతే, ఇందులో గన్స్ తయారుచేస్తూ వాటిని దొంగతనంగా అమ్ముతూ పెద్దవాడవుతాడు సుబ్రహ్మణ్యం. ఆ సినిమా కూడా చిత్తూరు, తిరుపతి నేపథ్యం అయితే, ఈ సినిమా చిత్తూరు జిల్లాలో కుప్పం నేపథ్యంలో వచ్చిన సినిమా. దానికితోడు గన్స్ తయారు చేస్తూ, దొంగతనంగా అమ్ముతూ, అడ్డువచ్చిన విలన్స్ చంపుకుంటూ పోయే సుబ్రమణ్యాన్ని దేవుడుగా చిత్రీకరిస్తాడు దర్శకుడు. అలాగే సుబ్రహ్మణ్యం తను కాబోయే భార్యకి గన్స్ అమ్మి డబ్బు గడిస్తున్నాను అంటే అది ఆమె సమర్ధించటమే కాకుండా, అది చాల మంచిది అన్నట్టుగా చెప్పించాడు దర్శకుడు. 'కేజీఎఫ్' సినిమా కూడా దర్శకుడిపై బాగా ప్రభావం చూపించినట్టుంది, అందుకని ఆ సినిమా ఛాయలు కూడా ఈ 'హరోం హర' లో కనిపిస్తాయి. 'హరోం హర' సినిమా మొదలవడం ఆసక్తికరంగానే సాగుతుంది, కానీ తరువాత కొన్ని సాగదీత సన్నివేశాలతో నింపేసాడు దర్శకుడు. విలన్ మనుషులతో సుధీర్ బాబు తలపడే సన్నివేశం నుండి కథ కొంచెం వేగం పుంజుకుంటుంది. అయితే దర్శకుడు మొదటి సగం వరకు



సినిమాని బాగానే చూపించగలిగాడు. కానీ రెండో సగంలో కథ ఏమి చెయ్యాలో తెలియక, ఎక్కువగా పోరాట సన్నివేశాలపై దృష్టి మరల్చాడు. అలాగే కొన్ని సన్నివేశాలు సాగదీసాడు కూడా. చేతిలో పదిరూపాయలు కూడా లేని కథానాయకుడు ఒక్కసారిగా ధనవంతుడు అవటం అనేది ఎన్ని సినిమాల్లో చూడలేదు మనం ఇప్పటి వరకు. అందుకని దర్శకుడు ఇందులో కొత్త పాయింట్ ఏమీ చెప్పలేదు, అదే కథలని తిప్పి తిప్పి తీసాడు, కొంచెం కుప్పం యాస పెట్టాడు అంతే. దర్శకుడు కేవలం సుధీర్ బాబుని ఒక మాస్ అవతార్‌లో చూపించాలని ఈ కథని రాసినట్టుగా కనపడుతోంది. ఈ సినిమాలో హింస మరీ ఎక్కువయింది, తలలు నరకటం, మొండాలు చూపించడం తగ్గిస్తే బాగుండేది. ఇప్పుడు చాలా సినిమాల్లో అదొక ఫ్యాషన్ అయిపోయింది.

నినాదం
# సినిమా

## హాట్ కేకుల్లా కల్కి మూవీ టిక్కెట్స్

### ప్రీ సేల్స్‌లో 'ఆర్ఆర్ఆర్' రికార్డులు బ్రేక్

నాగ్ అశ్విన్-ప్రభాస్‌ల కాంబోలో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ' జూన్ 27న విడుదల కానుంది. దీని కోసం సినీ ప్రియులంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. 'కల్కి' రిలీజ్‌కు ముందే రికార్డులను బ్రేక్ చేస్తోంది. తాజాగా ఓవర్సీస్‌లో దీని ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయగా టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. ప్రీ సేల్స్ విషయంలో 'ఆర్ఆర్ఆర్' రికార్డులను బ్రేక్ చేసింది. అమెరికాలో ఇప్పటికే మిలియన్ డాలర్ల ప్రీ సేల్ బిజినెస్ జరిగింది. ప్రీ బుకింగ్స్‌లో అత్యంత వేగంగా మిలియన్ డాలర్ల మార్కును అందుకున్న ఇండియన్ సినిమాగా రికార్డు సృష్టించింది. ఇదే తరహాలో బుకింగ్స్ కొనసాగితే విడుదలకు ముందే రెండు మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియాలో ఇప్పటి వరకు 9 లొకేషన్లలో ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయగా అక్కడ కూడా టికెట్స్ భారీగా అమ్ముడవుతు న్నాయి. విదేశాల్లో ఎక్కువ ఐమ్యాక్స్‌ల్లో విడుదల కానున్న చిత్రంగా కల్కి మరో రికార్డును సొంతం చేసుకుంది. జూన్ 26న ఈ చిత్రం అక్కడ రిలీజ్ కానుంది. ఏకంగా 90 కంటే ఎక్కువ ఐమ్యాక్స్‌ల్లో దీన్ని ప్రదర్శించనున్నారు. ఇప్పటి వరకు ఏ భారతీయ చిత్రం ఇన్ని ఐమ్యాక్స్ థియేటర్లలో విడుదల కాలేదు. రిలీజ్‌కు ఇంకా సమయం ఉండడంతో ఈ సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఒక్క పాటే ఉంటుందని ఇటీవల కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా మరో పాటను జోడిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.






### మళ్లీ షూటింగ్‌లకు రెడీ అవుతున్న బాలయ్య

ఎన్నికల హడావుడి ముగియడంతో మళ్లీ సినిమాలపై దృష్టి సారించేందుకు నందమూరి బాలకృష్ణ సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇప్పటికే కొంత భాగం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ నెలాఖరు నుంచి పునఃప్రారంభం కానుందని సమాచారం. హైదరాబాద్‌లో సిద్ధం చేసిన ప్రత్యేక సెట్‌లో ఈ కొత్త షెడ్యూల్ మొదలు కానుందని తెలిసింది. దీనిలో భాగంగా బాలయ్యపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనిపించనున్నారు. ఇందులో ఆయనకు జోడీగా శ్రద్ధా శ్రీనాథ్ నటిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఊర్వశీ రౌతేలా, చాందినీ చౌదరి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి తమన్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తీక్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

### చిరు విశ్వంభరలో బాలీవుడ్ స్టార్ కునాల్ కపూర్




అగ్ర కథానాయకుడు చిరంజీవి ప్రధాన పాత్రలో వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'విశ్వంభర' తాజాగా మరో కొత్త సమాచారంతో అభిమానుల్లో జోష్ పెంచింది. ఇందులో ఓ బాలీవుడ్ నటుడు పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు తెలిపింది. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ 'విశ్వంభర' టీమ్‌లో జాయిన్ అయినట్లు తెలుపుతూ దర్శకుడు పోస్ట్ పెట్టారు. ఇందులో కునాల్ విలన్‌గా కనిపించనున్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ హీరోపై పోస్ట్ పెట్టిన నిర్మాణ సంస్థ.. ఆయన ఏ పాత్రలో కనిపించనున్నారనే విషయాన్ని మాత్రం గోప్యంగా ఉంచింది. ఇందులో కునాల్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని.. ఆయన విలన్ అని తెలిసే ట్విస్ట్ సినిమాకే హైలైట్ అని టాక్. ఇప్పటికే ఈ బీటౌన్ హీరోపై కొన్ని కీలకమైన సన్నివేశాలను కూడా చిత్రీకరించినట్లు సమాచారం. ప్రస్తుతం 'విశ్వంభర' షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ షెడ్యూల్‌లో కునాల్ కూడా పాల్గొంటున్నారు. జులై చివరి నాటికి చిత్రీకరణ పూర్తి చేయాలనే లక్ష్యంతో శరవేగంగా షూట్ చేస్తున్నారు. ఈ సినిమాలో విజువల్ ఎఫెక్ట్స్‌కు ప్రాధాన్యం ఉన్న నేపథ్యంలో పోస్ట్ ప్రొడక్షన్‌పై చిత్ర బృందం ప్రత్యేక దృష్టి పెట్టనుంది. రూ.200 కోట్లతో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా 'విశ్వంభర' రూపొందుతోంది. భారీ స్థాయిలో యాక్షన్ సీక్వెన్స్‌లు ఉండనున్నాయి. ఇక ఈ చిత్రంలో ఐదుగురు హీరోయిన్లు ఉండను న్నట్లు ఎప్పటి నుంచో టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌లో స్టార్ హీరోయిన్స్ త్రిష, ఆషికా అధికారికంగా జాయిన్ అయ్యా రు. సురభి, ఇషా చావ్లా, మీనాక్షి చౌదరి పేర్లను త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741